ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam


27-8-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 209 పేజీలు: 12 వెల: 6.50

ముంచేస్తున్న 'గాలి' 2లో
2030 నాటికి 76 నగరాల్లో భారీగా పెరగనున్న వాయు కాలుష్యం

భారత్‌లోని ఇద్దరు దౌత్యవేత్తలపై బంగ్లా వేటు 9లో

## 100 రోజుల ప్రణాళికతో
# పరిశ్రమలు కొత్తపుంతలు

### ఎంఎస్‌ఎంఇల అనుమతులకోసం కొత్త సింగిల్ విండో విధానం
### కొత్తగా మూలపేట, కుప్పం, చిలమత్తూరు, దొనకొండలో ఇండస్ట్రియల్ క్లస్టర్లు
### మరో 100 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు: సిఎం చంద్రబాబు



**విజయవాడ.ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి దిశలో వేగవంతంగా ముందుకు నడిపించడానికి శాయ శక్తుల కృషి చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. వంద రోజుల ప్రణాళి కను సిద్ధం చేసుకుని పారిశ్రామిక రంగంలో కొత్త పాలసీలు (విధానాలు) అమలులోకి తీసుకునే దిశలో ప్రభుత్వం అడుగులు పడుతున్నాయని చంద్రబాబు వెల్లడించారు.పారిశ్రామిక రంగాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో పలు అంశాలు ప్రస్తావించారు. రాష్ట్రంలో నూతన పారిశ్రామిక పాలసీని రూపొందించే దిశలో దేశంలో పేరొందిన పారిశ్రామిక వేత్తలు,ఆయా రంగాల నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్సును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు చైర్మన్‌గా,కో-చైర్మన్ టాటా గ్రూప్ చైర్మన్ ఈ టాస్క్‌పోర్సు పని చేస్తోంది. నూతన ఇండస్ట్రీయల్,ఎంఎస్‌ఎంఇ, ఫుడ్ ప్రాసెసింగ్,ఎలక్ట్రానిక్.ఐటీ అండ్ క్లౌడ్, టెక్స్‌టైల్, టూరిజం పాలసీలు తీసుకురానున్నారు.మెడ్‌టెక్ జోన్ సాధించిన విజయం స్ఫూర్తితో రాష్ట్రంలో మరో వంద పారిశ్రామిక పార్కులు తీసుకురావడానికి ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి.

రాష్ట్రంలో కొత్తగా కుప్పం, మూలపేట, చిలమత్తూరు, దొనకొండలలో కొత్త ఇండస్ట్రీ క్లస్టర్స్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసారు. నూతనంగ ఏర్పాటుచేసే ఈ క్లస్టర్లులో ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, హార్డ్‌వేర్ సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.ఇప్పటికే ఏర్పాటు చేసిన నక్కపల్లి, కొపర్తి, ఓర్వకల్లు, కృష్ణపట్టణంలో ఇండస్ట్రీయల్ పార్కులు తమ ప్రభుత్వ అభివృద్ధి చేయనున్నట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. పరిశ్రమలు, సేవలు, పర్యాటక రంగాల అభివృద్ధి ద్వారా ఉపాధి. మెరుగు కానున్న ప్రజల జీవన ప్రమాణాలు. క్వాలిటీ ప్రొడక్టవిటీ ద్వారా గ్రోత్. పారిశ్రామిక ప్రగతి సాధించిన రాష్ట్రాల్లో నిరంతర వృద్ధి. పారిశ్రామిక ప్రగతిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో యువతకు ఉపాధి కల్పించి వారి జీవన ప్రమాణాలను పెంచాలన్నదే లక్ష్యం. గత ఐదేళ్ల పాలనలో పారిశ్రామిక ప్రగతి సంగతి దేవుడెరుగు, ఉన్న పరిశ్రమలను రాష్ట్రంనుంచి తరిమివేయడంతో పెట్టుబడి

>>2

## 1 నుంచి రాష్ట్రంలో
# రెవెన్యూ సదస్సులు
### - మంత్రి ప్రసాద్ రెడ్డి



**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని మంత్రి మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. రెవెన్యూ శాఖలో ఆన్‌లైన్ ట్యాంపరింగ్, రికార్డుల తారుమారుపై గ్రామస్థాయిలో బాధితుల నుంచి అధికారులు ఫిర్యాదులు తీసుకొని పరిష్కరిస్తారని చెప్పారు. గడిచిన ఐదేళ్లలో రెవెన్యూ పరంగా ప్రజలు అనేక సమస్యల్ని ఎదుర్కొన్నారని అన్నారు. ఈ సభల్లో గ్రామస్థాయి అధికారుల నుంచి కలెక్టర్ వరకు పాల్గొంటారని చెప్పారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి అక్కడికి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రతి సమస్యను స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్లు తెలిపారు. రెవెన్యూ శాఖలో చోటు చేసుకున్న ప్రతి అక్రమాన్ని వెలుగు లోకి తీస్తామన్నారు.అక్రమార్కుల భరతం పడతామన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయంలో భారీగా భూకబ్జాలు జరిగాయన్నారు. గత ప్రభుత్వ దోపిడి, దుర్మార్గపు చర్యలకారణంగా భూ సంబంధ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు, తనకు రోజుకు వేలకొద్ది అర్జీలు వస్తున్నాయని చెప్పారు. వైఎస్సార్సీ నేతలు తమ భూములను ఆక్రమించారంటూ రాష్ట్ర నలుమూలల నుండి ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చాయన్నారు. 22 ఏ సెక్షన్ను వైఎస్సార్సీ నేతలు దుర్వినియోగం చేసి పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. రీ సర్వే పేరుతో తమ వారికి లాభం చేకూర్చేలా వైఎస్సార్సీ నేతలు భూ రికార్డులను తారుమారు చేశారని ప్రతి రోజూ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వీటన్నింటికీ పరిష్కారం చూపేందుకు ప్రతి గ్రామంలోనూ రెవిన్యూ సదస్సులు జరపాలన్న సిఎం చంద్రబాబు ఆదేశాలమేరకు పెద్ద రెవిన్యూ గ్రామాల్లో రోజంతా చిన్న రెవిన్యూ గ్రామాల్లో సగం

>>2

## గనుల శాఖ మాజీ ఎండి
## వెంకట రెడ్డిపై
# విచారణ



### దర్యాప్తు ముమ్మరం చేసిన ఎసిబి
### గనుల తవ్వకాలు, విక్రయాలలో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వ హయంలో పలు అవినీతి, అక్రమాలకు, ఆర్థిక అరాచకత్వానికి సహకరించారనే ఫిర్యాదులు ఎదుర్కొంటున్న గనులశాఖ పూర్వ ఎండి విజి వెంకటరెడ్డిపై ఎసిబి విచారణకు ముమ్మరం చేసింది.ఇందుకు అవినీతి నిరోధక చట్టపరిధిలో అనుమతి లభించింది. దీంతో ఎసిబి ఆయన అక్రమాలపై విచారణ చేపట్టేందుకు అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ కింద అనుమతి తీసుకుని చర్యలు చేపట్టింది.గత ప్రభుత్వ హయాంలో ఇసుక తవ్వకాలు, విక్రయాలు, టెండర్లు, ఒప్పందాలు ఇలా అన్ని దశల్లోనూ వెంకటరెడ్డి అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నాయి.

నాటి ప్రభుత్వ పెద్దల ఆదేశాలకు అనుగుణంగా ప్రైవేటు సంస్థలకు అనుచిత లబ్ధి చేకూర్చి ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం కలిగించారన్న ఫిర్యాదులున్నాయి. ఇసుకకాంట్రాక్ట్ సంస్థలైన జెసికెసి, ప్రతిమ ఇన్‌ఫ్రా సంస్థల ఉల్లంఘనల్లో వెంకటరెడ్డి ప్రమేయంతో పాటు, సుప్రీంకోర్టు, హైకోర్టు ఎన్జీటీల్లో తప్పుడు సమాచారంతో కూడిన అఫిడవిట్ల సమర్పణ తదితర అంశాలపై ఎసిబి ప్రాథమిక విచారణ కొనసాగిస్తోంది. ఇప్పటికే పలు కీలక ఆధారాలను సేకరించింది.

వెంకటరెడ్డి గత రెండు నెలలుగా పరారీలోనే ఉన్నారు. సస్పెన్షన్ నోటీసులు అందజేయడానికి గనుల అధికారులు వెళ్లినా సరే ఆయన నివసించే చిరునామాల్లో ఎక్కడా అందుబాటులో లేరు. ఈ నేపథ్యంలో ఆయన కదలికలపై కూడా ఎసిబి గురిపెట్టింది. ఈనేపథ్యంలో ఈ నెల1న ఆయన్ను సస్పెండ్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆ అక్రమాలపై ఎసిబి విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఏ ప్రభుత్వ ఉద్యోగిపైనైనా విచారణ జరపాలంటే సంబంధిత దర్యాప్తు సంస్థ అవినీతి నిరోధక చట్టం లోని సెక్షన్ 17 ఏ ప్రకారం ముందస్తు అనుమతి తీసుకోవాలి. ఈ మేరకు ఎసిబి అధికారులు ఈ సెక్షన్ కింద ప్రభుత్వ ప్రధాన

>>2

# సభ్యత్వంలో బిజెపి రికార్డు



సోమవారం రాజమహేంద్రవరంలో బిజెపి సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి పురందేశ్వరి

### దేశంలో 18 కోట్ల మంది సభ్యులున్న ఏకైక పార్టీ
### 2014లోనే ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరణ
### రాజమహేంద్రవరంలో సభ్యత్వ నమోదు ప్రారంభించిన పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 26, ప్రభాతవార్త:** యావత్ భారతదేశంలో 18 కోట్ల సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ బిజెపి అని, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపి దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం బిజెపి కార్యాలయంలో ఎంపి పురందేశ్వరి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి పురందేశ్వరి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ప్రతీ మూడు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వ నమోదు జరగడం సర్వసాధారణమని, ఆరు సంవత్సరాల కొకసారి సంపూర్ణంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. 2014లో నిర్వహించిన సభ్యత్వ నమోదులో ఆన్‌లైన్‌ల్లో సభ్యత మొదటి సారిగా ప్రవేశపెట్టామని తెలిపారు. ప్రజల వద్దకు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు బిజెపి దేశానికి చేసిన సేవలను పలు అంశాలు సభ్యత్వ నమోదు సమయంలో అప్పట్లో వివరించడం జరిగిందని తెలిపారు. చైనాకు సంబంధించిన కమ్యూనిష్టు పార్టీ ప్రపంచంలోనే తొమ్మిది కోట్ల మంది సభ్యుల తోటి అతిపెద్ద పార్టీగా ఉంటే 2014లో భారతీయ జనతా పార్టీ 11 కోట్ల మంది కొత్త సభ్యులు నమోదు చేసి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని పురందేశ్వరి వివరించారు.

ఏలాంటి అవినీతి మరక లేకుండా ప్రజాహితంగా పనిచేశామని యావత్ భారతదేశంలో ఈ రోజుకి సభ్యుల సంఖ్య 18 కోట్ల మంది ఉన్నారని, 1980లో ఇద్దరి పార్లమెంట్ సభ్యులతో మొదలైన ప్రస్థానం, 240 మంది పార్లమెంట్ సభ్యులను గెలిపించుకోవడం జరిగిందన్నారు. ఇండియా ప్రతిపక్ష కూటమి దుష్ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని భారతీయ జనతా పార్టీ అధికారంలోకి తీసుకొస్తే సంపూర్ణంగా రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని దుష్ప్రచారం చేశారని చర్చిల్ని, మసీదుల్ని కూల్చేస్తారని రిజర్వేషన్లు తీసివేస్తారని కావాలని దుష్ప్రచారం చేశారని అందువల్లనే సీట్లు తగ్గాయని పురందేశ్వరి తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాజ్యాంగం మార్చే ప్రశక్తే లేదని రాజ్యాంగానికి కట్టుబడి పనిచేసే పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. ఏనాడు మసీదులు, చర్చిలు కూల్చాలని గాని, రిజర్వేషను ఎత్తివేయాలని గాని బిజెపి ఎప్పుడు ఆలోచించలేదన్నారు.

జమ్ము కాశ్మీర్లో ఇండి అలైన్స్‌లో భాగంగా కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి ఉమ్మడి మేనిఫెస్టో తీసుకొచ్చారని మమ్మల్ని అధికారంలోకి తీసుకొస్తే 370 ఆర్టికల్ని మళ్లీ తీసుకొస్తామని చెప్పారన్నారు. దేశాన్ని విభజించాలనే ఆలోచన ధోరణి వాళ్లదని పురందేశ్వరి విమర్శించారు. సిఎఎ, ట్రిపుల్ తలాక్ రద్దు, వక్ బోర్డు అమెండ్మెంట్స్ అనేక నిర్ణయాలను బిజెపి తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో సోము వీర్రాజు, అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే నెల మరో 75
# అన్న క్యాంటీన్లు
### పరిశ్రమలతోనే ఆర్థిక పరిస్థితి మెరుగు: మంత్రి నారాయణ

**తిరుమల,ఆగస్టు 26, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కార్మిక, కర్షక, నిరుపేదలకు మూడుపూటలా కడుపునిండా అన్నంపెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లు ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర పురపాలకమంత్రి పి.నారాయణ తెలిపారు.

రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ,టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండునెలల్లో 100 అన్న క్యాంటీన్లు తెరచి పేదలకు అన్నం పెడుతుండటం ఆనందంగా ఉందన్నారు. సెప్టెంబర్ 13నాటికి మరో 75అన్నక్యాంటీన్లు ప్రారంభమవుతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పరిశ్రమలు తీసుకు వచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని, రాష్ట్రానికి పరిశ్రమలుతోనే ఆర్థికంగా అభివృద్ధి, యువతకు ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. సెప్టెంబర్‌నాటికి టిడిఆర్ బాండ్ల అక్రమాలు తేలుస్తామన్నారు.

>>2

## సినర్జీస్ ఘటనలో
## మరో ఇద్దరు
# మృతి
### వారి కుటుంబాలకు కోటి పరిహారం

**విశాఖపట్నం ఆగస్టు 26, ప్రభాతవార్త:** సినర్జీస్ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో ఇద్దరు సోమవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శనివారం చికిత్స పొందుతూ జార్ఖంగ్‌కుకు చెందిన రొయ్య అంగిరియా (22) మృతి చందగా మరో ఇద్దరు సోమవారం మృతి చెందారు. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం పరవాడ ఫార్మాసిటీలో సెనర్జీస్‌లో యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్‌లో ప్రమాదం జరిగింది ఈ సంఘటనలో నలుగురు కార్మికులు రోయా అంగిరియా, కె.సూర్యనారాయణ, పి.లాల్‌సింగ్, కె.వైభవ్ తీవ్ర గాయాల పాలైయ్యారు. దీంతో వారిని చికిత్స కోసం వీరిని ఇండస్ ఆసుపత్రిలో చేర్పించారు.

**మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం**

సినర్జీస్ కంపెనీ బాధితులకు పరిహారం ఇస్తున్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురి కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇస్తున్నట్లు చెప్పారు. అచ్యుతాపురం సెజ్, పరవాడసినర్జీస్ కెంపెనీ ఈ రెండు ప్రమాదాల్లోనూ బాధితులను ఆదుకున్నది కూటమి ప్రభుత్వ మేనన్నారు. కార్మికుల కుటుంబాలను అడ్డం పెట్టు కొని వైఎస్సార్సీ నేతలు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ప్రమాదం జరిగిన కొన్ని గంటల్లోనే సిఎం చంద్రబాబువచ్చి బాధితులకు భరోసా కల్పించారని గుర్తుచేసారు.

# ఘాట్‌లో ఘోర ప్రమాదం



ప్రదాదంలో నుజ్జునుజ్జయిన కారు

### కారును ఢీకొన్న లారీ
### ఐదుగురు అక్కడికక్కడే మృతి
### కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై గువ్వల చెరువు వద్ద దుర్ఘటన

**రామాపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త:** కర్నూలు - చిత్తూరు జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వలచెరువు ఘాట్‌రోడ్డులోని నాలుగో మలుపు వద్ద కారు లారీని ఢీకొని వెంకటమ్మ, నాగలక్ష్మి, నాగయ్యతో పాటు లారీ డ్రైవరు కార్ డ్రైవరు మృతి చెందినట్లు రామాపురం ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వైఎస్ఆర్ జిల్లా చక్రాయపేట మండలం కొండివారిపల్లె కుప్పం గ్రామానికి చెందిన చిన్న వెంకటమ్మ భర్త సత్యనారాయణ ఇటీవల చనిపోగా వెంకటమ్మ తన వరుసకు కోడలు ఐన నాగలక్ష్మి తమ్ముడు నాగయ్యతో కలిసి కారు బాడుగకు తీసుకుని కారులో వేంపల్లె, కడప నుండి చక్రాయపేటకు వెళుతుండగా గువ్వలచెరువు ఘాట్‌రోడ్డు వద్దకు రాగానే రాయచోటివైపు నుంచి కడప వైపు వెళ్తున్న అమరరాజా బ్యాటరీకి చెందిన లారీ ఢీకొని డ్రైవర్‌తో సహా ఐదుగురు మర

>>2

# 25 మంది మావోయిస్టుల లొంగుబాటు



**బీజాపూర్, ఆగస్టు 26:** ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్‌జిల్లాలోపెద్ద సంఖ్యలోనక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో ఐదుగురిపై మొత్తంగా 28 లక్షల రూపాయల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు)కు చెందిన వీరంతా గంగ్లూర్, భైరామ్‌గఢ్ ఏరియా కమిటీల్లో క్రియాశీలకంగా పనిచేసేవారని వీరిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నట్లు బిజాపూర్ ఎస్పీ జితేంద్రకుమార్‌యాదవ్ తెలిపారు.

శంబటిమద్కం(23), జ్యోతి పునెం(27) మహేశ్ తేలంపై ఒక్కొక్కరి తలపై రూ.8 లక్షలచొప్పున రివార్డు ఉందన్నారు. శంబటి అనే మహిళ 2012నుంచి ఉద్యమంలోచురుగ్గా ఉండేవారని 2020లో సుక్మా జిల్లాలో 2021లో బిజాపూర్‌లో భద్రతా సిబ్బందిపై జరిగిన భారీ దాడుల ఘటనల్లో ఆమెపాత్ర ఉందని తెలిపారు. విష్ణుకర్తమ్ అలియాస్‌మోను, జైదేవ్

>>2



## రహదారి భద్రతకు
# ప్రత్యేక చర్యలు
### ప్రమాదాల నివారణపై దృష్టిపెట్టిన ప్రభుత్వం

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రహదారి ప్రమాదాల నివారణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టింది. రాష్ట్రంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటుందని సిఎం చంద్రబాబునాయడు తెలిపారు. గత కొన్నేళ్లుగా తరచూ ఒకే ప్రాంతంలో పలు ఘోర ప్రమాదాలు జరిగాయి. అలాంటి 47 ప్రధాన బ్లాక్ స్పాట్లను గుర్తించిన అధికారులు వీటి నివారణకు తక్షణమే 2.87 కోట్ల నిధులు ఇవ్వాలని అడిగినా వైఎస్సార్సీ ప్రభుత్వం ఇవ్వలేదు. కనీసం రోడ్లపై వేసే రంగులకూ నిధులు విదల్చని దుస్థితి. నిధులు అధికారాలు లేక, రోడ్ సేఫ్టీ కౌన్సిళ్లు నిర్వీర్యమయ్యాయి. ప్రమాదం జరగని, ప్రాణాలు పోనీ రోజంటూలేదు. గత ఐదేళ్లలో వైఎస్సార్సీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో గంటకు ఇద్దరు రోజుకు 58 మంది, నెలకు 1700 ఏడాదికి సగటున 20వేలకు పైగానే ప్రమాదాల కారణంగా రోడ్డున పడ్డారు. రహదారులు రోజూ నెత్తురోడుతున్నా అడ్డుకట్ట వేయడంలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. నివారణపై కనీస శ్రద్ధ చేపలేదు. వాహనదారులకు భద్రత భరోసా కల్పించే విధిని విస్మరించారు. ప్రభుత్వం నుంచి నిధులు రాక పనులు పూర్తికాక రోడ్లు ప్రమాదాలకు నిలయాలయ్యాయి. దీంతో ఇప్పటికీ రోడ్లపై రక్తపాతం కొనసాగుతూనే ఉంది. కూటమి ప్రభుత్వం రహదారి ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టింది.

సిఎం చంద్రబాబు రోడ్ సేఫ్టీ కౌన్సిళ్ల బలోపేతానికి నిర్ణయించారు. తరచూ ప్రమాదాలు జరిపే ప్రదేశాలను గుర్తించి భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తనిఖీలు, జరిమానాలు ద్వారా వచ్చే సొమ్ములో 30 శాతాన్ని రోడ్ సేఫ్టీ కౌన్సిల్‌కు నిధిగా కేటాయించాలన్నా నిబంధనలు ఉన్నా జగన్ సర్కార్ పట్టించుకోలేదన్నారు. అందుకే ఏటా కనీసం 100కోట్ల రూపాయలు రోడ్‌సేఫ్టీ కౌన్సిల్‌కు జమ చేయాలని తొలి విడతగా 40 కోట్లనిధులు విడుదల చేస్తున్నట్లు సిఎం తెలిపారు. దీంతో రోడ్ సేఫ్టీ కౌన్సిల్ ద్వారా త్వరలోనే బ్లాక్ స్పాట్ల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. రోడ్లపై అతి వేగంగా వస్తోన్న వాహనా

>>2

27-8pg2exHMNWJQE.qxd:27-8pg2exHMNWJQE.qxd 01/01/01 9:34 AM Page 1





సోమవారం సింగపూర్‌లో అధ్యక్షుడు షణ్ముగరత్నంతో భేటీ అయిన కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ఎస్. జైశంకర్, పీయూష్ గోయల్ తదితరులు

# పరిశ్రమలు కొత్తపుంతలు

>> దారులు ఎపి వైపు కన్నెత్తి చూడాలన్నా భయపడే స్థితికి చేరారు. సేవారంగంలో పెట్టుబడులు రాబట్టడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రాయశక్తుల కృషి చేస్తుంది. సేవారంగం విస్తరిస్తే యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పన, పర్యాటక రంగంపై దృష్టి పెట్టి స్థానిక యువతకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం అడుగులు. మన రాష్ట్రంలో తయారైన వస్తు ఉత్పత్తిలో నాణ్యతకు పెద్దపీట, ఎంఎస్ఎంఇలతో స్థానిక యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పన జరుగుతుంది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తే చిన్న, మధ్య తరగతి పరిశ్రమల స్థాపన జరుగుతుంది. ఆయా పరిశ్రమలకు అవసారలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం వలన వారు అవకాశాలను అందిపుచ్చుకుంటారు. దీంతో రెండు వైపులా లాభం ఉండటంతో ప్రభుత్వాలు ఎంఎస్ఎంఇల స్థాపనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. అయితే ఎంఎస్ఎంఇలకు అనుమతులు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం సింగిల్ విండో పాలసీని అనుసరించడంపై పారిశ్రామికవేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పారిశ్రామిక వాడల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తే మెరుగైన ఫలితాలు అందిపుచ్చుకోవచ్చు పారిశ్రామిక వాడల్లో అంతర్గత రోడ్లు, అంతరాయం లేని విద్యుత్ సరఫరాలతో పాటు పారిశ్రామిక వాడలకు హైవేలకు అనుసంధానం, అలాగే నీటి సౌకర్యం గ్యాస్ సరఫరా, మెరైన్ అవుట్ ఫాల్ వంటి ఏర్పాటు చేయడం వలన అద్భుత ఫలితాలు సాధించగలమన్నారు.



సోమవారం నాగ్‌పూర్‌లో సౌరశక్తితో పనిచేసే ట్రై సైకిళ్లను పంపిణీ చేసిన కేంద్ర మంత్రి గడ్కరీ

# ముంచేస్తున్న 'గాలి'

## 2030 నాటికి 76 నగరాల్లో భారీగా పెరగనున్న వాయు కాలుష్యం

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** దేశంలోని 76 నగరాల్లో వాయు కాలుష్యంపై సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ (సిఎస్‌టిఇపి) కాలక అధ్యయనం నిర్వహించింది. ఇందులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ నిర్దేశించిన లక్ష్యాల్లో కొన్ని నగరాలు మాత్రమే రాబోయే కాలంలో టార్గెట్‌ను అందుకునే అవకాశం ఉందని అధ్యయనం పేర్కొంది. 2019లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేని 131 నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపరచడమే దీని లక్ష్యం. 2030 నాటికి కేవలం ఎనిమిది నగరాలు మాత్రమే ఉద్గారాలను 40 శాతం తగ్గించగలవని రెండున్నరేళ్లపాటు నిర్వహించిన అధ్యయంలో తేలింది. అంతేకాదు 2019తో పోలిస్తే 2030 నాటికి ఆయా నగరాల్లో ఉద్గారాలు 11 నుంచి 45 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా నగరాల్లో గాలి నాణ్యత పిఎం 10, పిఎం 2.5, ఎస్ఒ 2, ఎస్ఒ ఎక్స్ అనే నాలుగు నిర్దిష్ట కాలుష్య కారకాలను దృష్టిలో పెట్టుకొని అధ్యయనం నిర్వహించింది. 2019ని ఆధార సంవత్సరంగా తీసుకొని 2030 నాటికి కాలుష్య కారకాలు ఎంతవరకు పెరుగుతాయి? లేదా తగ్గుతాయో తెలుసుకునేందుకు అధ్యయనం ప్రయత్నించింది. అధ్యయనం ఫలితాల్లో 70 శాతం కంటే ఎక్కువ నగరాల్లో రవాణా,



దేశీయ ఇంధన వినియోగ సర్వేలకు వ్యతిరేకంగా ధ్రువీకరించబడ్డాయి. ఆయా నగరాల్లో వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు సరైన ప్రణాళిక రూపొందించకపోతే 2030 నాటికి అత్యంత హానికరమైన వాయు కాలుష్య కారకమైన పిఎం 2.5 పరిమాణం పెరుగుతుందని అధ్యయం పేర్కొంది.

వాయు కాలుష్యం తగ్గించేందుకు పరిశ్రమలు, రవాణా, నిర్మాణం, వ్యర్థాలను బహిరంగంగా కాల్చివేతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని.. తద్వారా నేషనల్ క్లీన్ ప్రోగ్రామ్ లక్ష్యాలను సాధించవచ్చని అధ్యయం స్పష్టం చేసింది. బెంగళూరులో సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ నిర్వహించనున్న ఇండియన్ క్లీన్ ఎయిర్ సమ్మిట్ 6వ ఎడిషన్‌లో అధ్యయనం ఫలితాలకు సంబంధించిన విజువలైజేషన్ పోర్టల్‌ను ప్రారంభించనున్నారు.

# సార్! మీ పెళ్లెప్పుడు?

## 30 యేళ్లుగా ఇదే ఒత్తిడి: కాశ్మీరీ యువతల ప్రశ్నకు రాహుల్ జవాబు

**శ్రీనగర్, ఆగస్టు 26:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీముందు మరోసారి పెళ్లిప్రస్తావన వచ్చింది. వివాహం ఎప్పుడు చేసుకుంటా రనికాశ్మీరీ యువతులు అడిగినప్రశ్నకు జవాబిస్తూ ఇరవై 30 ఏళ్లుగా ఈ ఒత్తిడిని అధిగమించానని చెప్పారు. ఇటీవల జమ్ముకాశ్మీర్‌లోపర్యటించిన రాహుల్ శ్రీనగర్‌కు చెందిన పలువురు విద్యార్థినులతో ముచ్చటించారు. ఈ సందర్భంలో పెళ్లి చేసుకోవడంపై కుటుంబసభ్యులనుంచి ఒత్తిడి వస్తోందా అని రాహుల్ వారిని ప్రశ్నించారు. అదే సమయంలో మీపెళ్లిఎప్పుడు అంటూ రాహుల్‌నే ఎదురుప్రశ్నవేసారు. దానికి నవ్వుతూ బదులిచ్చిన ఆయన 20-30 ఏళ్లనుంచి ఈ ఒత్తిడినిఅధిగమించా అంటూ సమాధానం ఇచ్చారు. వివాహం గురించి తదుపరిప్రణాళికలు ఏంటని రాహుల్‌నుప్రశ్నించగా ప్రస్తుతానికి అటువంటిదేమీ లేదని అన్నారు. అయినావాటిని తోసిపుచ్చలేమనిచెప్పారు. దాంతో వివాహానికి మమల్ని ఆహ్వానించండి అంటూ అక్కడున్న విద్యార్థినులుకోరగా తప్పకుండా పిలుస్తానంటూ రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఇందుకు



సంబంధించినవిడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్టుచేసారు. ఈ ఏడాదిజరిగిన లోక్‌సభ ఎన్నికల సమయంలో కూడా రాహుల్ వివాహం గురించి ప్రస్తావన వచ్చింది. సోదరి ప్రియాంక గాంధీతోకలిసి రాయ్‌బరేలిలో ఎన్నికలప్రచారంలో పాల్గొన్న ఆయనకు పార్టీ అభిమానుల నుంచి ఇదే ప్రశ్న ఎదురయింది. పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు అన్న ప్రశ్నకు ఇక తొందరగా చేసుకోవాలి అని బదులిచ్చారు.

# విద్యుత్ సిబ్బంది బదిలీలకు మార్గదర్శకాలు

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ సంస్థల్లో బదిలీల కసరత్తును అధికారులు ప్రారంభించారు. ప్రజలతో నేరుగా సంబంధాలున్న విభాగాల్లోర పనిచేసే సిబ్బంది ఒకే చోట ఐదేళ్లు అంతకుమించి పనిచేస్తున్న వారిని బదిలీ చేయాలని ప్రభుత్తం ఉత్తర్వుల్లో పేర్కొంది. బదిలీల మార్గదర్శకాల ప్రకారం సిబ్బంది జాబితానువిద్యుత్ సంస్థలు సిద్దంచేస్తున్నాయి. ప్రజలతో నేరుగా సంబంధాలుండే దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ కేంద్ర విద్యుత్ పంపిణీ సంస్థ, తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ ఐదేళ్లు అంతకుమించి ఒకే చోట పనిచేస్తున్న సిబ్బందిని బదిలీ చేయాలని నిర్ణయించాయి. ఏ సంస్థ పరిధిలో ఎంత మంది బదిలీ పరిధిలోకి వస్తారన్న జాబితాను అధికారులు సిద్ధం చేస్తున్నారు.

మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో తమకు అనుకూలమైన పోస్టింగుల కోసం ఇప్పటికే ఎవరిస్థాయిలో వారు ప్రయ త్నాలు మొదలుపెట్టారు ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో లను నేరుగాప్రజలతో సంబంధాలు లేని విభాగా లుగా సంస్థలు పరిగణించాయి. ఈ రెండు సంస్థల్లో కేవలం అభ్యర్థనల మేరకే బదిలీలు చేయాలని అదికారులు నిర్ణయించారు. ఈ మేరకు అంతర్గత ఉత్తర్వులిచ్చారు.

# వెంకట రెడ్డిపై విచారణ

>> కార్యదర్శి నుంచి అనుమతి పొందారు. ప్రాథమిక విచారణ కొనసాగిస్తున్నారు. ఈ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలుచేపట్టనున్నారు. విజి వెంకటరెడ్డి ఈనెల 31న పదవీ విరమణ చేయాల్సి ఉంది. ప్రస్తుతం ఆయన సస్పెన్షన్‌లో ఉన్నందున పదవీ విరమణ చేయడం సాధ్యం కాదు. గనుల లీజులకేటాయింపు, ఇసుక టెండర్ల ఖరారు. ఒప్పందాల్లో వెంకటరెడ్డి పలు నిబంధనలు ఉల్లం ఘించి అక్రమాలకు పాల్పడినట్లు ఎసిబి గుర్తించింది. వాటికి సంబంధించిన దస్త్రాలను పరిశీలిస్తోంది. ఇసుక గుత్తేదారు సంస్థ జెపి పవర్ వెంచర్స్ ప్రభుత్వానికి రూ.800 కోట్లు బకాయి ఉన్నప్పటికీ సంస్థకు ఎన్‌వోసీ ఎలా జారీ చేశారు. ఎవరి ఆదేశాలమేరకు చేశారనే వివరాలు సేకరిస్తోంది.

# రెవెన్యూ సదస్సులు

>> రోజు సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. భూ ఆక్రమణలు, 22 ఏ భూముల అక్రమాలతో పాటు అన్ని రెవిన్యూ సంబంధిత సమస్యలపై అర్జీలు స్వీకరిస్తామని తెలిపారు. ప్రతి గ్రామానికి తాహశీల్దార్‌తో పాటు ఏడుగురు అధికారులు వచ్చి ప్రజల నుండి అర్జీల స్వీకరిస్తారని చెప్పారు. ప్రతి అర్జీని ఆన్‌లైన్ చేసి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి సమస్యపైన విచారణ జరిపి ఏం చర్యలు తీసుకున్నామో ఫిర్యాదుదారులకు తెలియ జేస్తామని చెప్పారు. చంద్రబాబు నేతృత్వంలో ఈ అన్యాయానికి అడ్డకట్టవేస్తుంద న్నారు. భూముల హక్కుదారులకు వర్తింపచేస్తామన్నారు. రూ.700 కోట్లు పెట్టి మాజీ సిఎం జగన్ భూ సర్వే రాళ్లపై పేర్లు వేయించుకున్నాడన్నారు. రాష్ట్రంలో త్వరలో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తామన్నారు.

వారికి ఏ వాగ్దానాలైతే చేసామో వాటిని పరిష్కరిస్తామన్నారు. ఇకపై జిల్లా, నియోజకవర్గాల స్థాయిలో ప్రజాదర్బర్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇక్కడ తీసుకుని ప్రతి అర్జీకి పరిష్కారం ఉంటుందన్నారు.

# ప్రత్యేక చర్యలు

>> లను గుర్తించేందుకు స్పీడ్ గన్లు, బ్రీత్ ఎనలైజర్లు, డ్యాష్ బోర్డు కెమెరాలు, ట్యాబ్స్ కొనుగోలు కోసం 10.69 కోట్లు ఇవ్వాలని ప్రతిపాదనలు పంపగా గత ప్రభుత్వం మూలన పడేసింది. వీటికి కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించింది. రహదారులపై వేగంగా వస్తోన్న వాహనాలను గుర్తించి వారికి జరిమానాలు విధించడం సహా తగిన చర్యలు తీసుకునేందుకు నిధులు అవసరం. వాటిని ఇవ్వాలని కోరినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. సీఎం చంద్రబాబు వీటన్నింటికీ తక్షణం నిధులు కేటాయింపులు జరిపి కొనుగోలు చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు.

# ఘోర ప్రమాదం

>> ణించారు. లారీ లోయలో పడి లారీ డ్రైవర్ కూడా మరణించారు.

ఐదు మంది అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటనా స్థలాన్ని కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు లక్కిరెడ్డిపల్లె సిఐ కొండా రెడ్డి, రామాపురం ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి, సిబ్బంది, సికెదిన్నె ఎస్ఐ సిఐ మృతులను కారులో నుండి బయటకు లాగారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు.

# లొంగుబాటు

>> పొడియంలపైనా రివార్డు ఉందన్నారు. మావోయిస్టుభావజాలంపట్ల నిరాశ ఉద్యమనేతల దౌర్జన్యాలను ఎత్తిచూపుతూ వారు లొంగిపోయినట్లు ఎస్పీ తెలిపారు. తమ ఎదుట లొంగిపోయిన వారికి రూ.25 వేలు చొప్పున సాయంతోపాటు ప్రభుత్వ పాలసీ ప్రకారం పునరావాసాన్ని కల్పిస్తామని ఎస్పీ వెల్లడించారు. బిజాపూర్ జిల్లాలో ఈ ఏడాదిలో ఇప్పటివరకూ 170 మంది సరెండర్‌కాగా 346 మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారని ఎస్పీ తెలిపారు.

# అన్న క్యాంటీన్లు

>> దీనిపై కమిటీ వేశామన్నారు. కమిటీ నివేదిక వచ్చాక తదుపరి చర్యలుంటాయన్నారు. పురపాలకశాఖలోని సమస్యలను ఆరునెలల్లోపు పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. సోమవారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు.

# రష్యా దాడులను తిప్పికొట్టేందుకు సహకరించాలి

## యూరోపియన్ దేశాలకు జెలెన్‌స్కీ విజ్ఞప్తి

**కీవ్, ఆగస్టు 26:** రష్యా చేస్తున్న వైమానిక దాడులను తిప్పికొట్టేందుకు యూరోపియన్ దేశాలు సహకరించాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ విజ్ఞప్తిచేసారు. వందకుపైగా క్షిపణులు, మరో వందకుపైగా డ్రోన్లసాయంతో రష్యా ఏకకాలం దాడులను ప్రారంభించిందని, వీటివల్ల యూరోపియన్ దేశాలకు సమీపంలో ఉన్న ప్రాంతాల్లోనే విపరీత నష్టం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లోని మా కీలక ప్రాంతాలతోపాటు మ ఏవియేషన్ రంగం, యూరోపియన్ పొరుగు దేశాలు సమిష్టిగా కృషిచేస్తున్నామని, ఎఫ్ 16 యుద్ధవిమానాలు మాకు వైమానిక రంగంలో రక్షణగా నిలుస్తున్నాయని అన్నారు. ఇదే సమైక్యత కొనసాగితే మధ్యప్రాచ్యంలో యూరోప్‌కు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రతిచోటా కూడా జీవితాలకు, ప్రాణాలకు సమాన విలువలే ఉంటాయని ఆయన అన్నారు. ఇరాన్ క్షిపణులను కూల్చివేసేందుకు ఏవిధంగా అమెరికా ఇజ్రాయిల్‌కు సాయపడుతున్నదో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఇతర భాగస్వామ్య దేశాలు మాకు సాయం అందించే సామర్థ్యంతో ఉన్నాయని, ఈ ఉగ్రవాదం నిలిపివేసేందుకు వాటికి అపారమైన అవకాశాలున్నట్లుజెలెన్‌స్కీ పేర్కొన్నారు.

# కేఫ్ ఓనర్‌పై కాల్పులు జరిపిన నిందితులు

## ఐదుగురు అరెస్టు

**న్యూఢిల్లీ,ఆగస్టు 26:** వాయవ్య ఢిల్లీలోని సత్యానికేతన్ ప్రాంతంలో ఒక కేఫ్ బయట జరిగిన వాగ్వాదంలో కాల్పులు జరిగాయి. ఇందుకు సంబంధించి ముగ్గురు నిందితులను పోలీసులు సోమవారం అరెస్టుచేసారు. గ్లాస్ టేబుల్‌పై కూర్చునే అంశంపై కేఫ్ యజమానితో వాగ్వాదానికి దిగిన వ్యక్తులు చివరకు కాల్పులు జరిపారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వెళ్లిన పోలీసులు అహ్మద్, ఔరంగజేబ్ అలియాస్ మంగల్ అలియాస్ మోను అనే వ్యక్తులను అరెస్టు చేసారు. మరో ముగ్గురిని అతుల్, జావేద్, ఆదిల్‌గా గుర్తించి వారినికూడా అదుపులోకి తీసుకున్నారు. నిందితులు ఈశాన్య ఢిల్లీలోని జహంగిర్‌పురికి చెందినవారని, అహ్మద్ పుట్టినరోజును జరుపుకునేందుకు ఈ కేఫ్‌కు వచ్చినట్లు తేలింది. జావేద్ ముందు కేఫ్ ఓనర్‌పై కాల్పులు ప్రారంభించాడు. ఆతనిపై పాత నేర చరిత్రకూడా ఉందని, ఆదిల్ అయితే నిరుద్యోగి అని తేలింది. అహ్మద్ ఒక పన్నీర్ వెండార్ అని ఆతడు మహీంద్రా థార్ వాహనాన్ని ఈ పార్టీకోసం మిత్రులకోసం తెచ్చినట్లు తేలింది. ఆతని మేనమామపేరిట ఈ వాహనం రిజిస్టరు అయి ఉంది. డిసిపి రోహిత్‌మీనా మాట్లాడుతూ నిందితుడి ఎస్‌యువిలో అక్రమ ఆయుధాలు ఉన్నాయని, అందువల్లనే వీటన్నింటినీ జప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రాత్రి తొమ్మిది గంటలకు సౌత్ క్యాంపస్ పోలీస్ స్టేషన్‌కు కాల్‌వచ్చిందని వెంటనే అప్రమత్తం అయినట్లు తెలిపారు. కేఫ్ సిబ్బంది మాట్లాడుతూ కొందరు వ్యక్తులు రాత్రి 8.30 గంటలకు కేఫ్‌లో తినేందుకు వచ్చారని, ఒక గ్లాస్ టేబుల్‌పై ఒకరు కూర్చున్నారని, కేఫ్ యజమాని అభ్యంతరంచెప్పాడని అక్కడినుంచి ఘర్షణ మొదలయిందని డిసిపి తెలిపారు. ఆ తర్వాత మరికొందరుఅక్కడికి వచ్చి ఘర్షణ పెద్దదిచేసారని, వచ్చినవారిలో ఒకరు గాలిలోకి కాల్పులుజరిపినట్లు కేఫ్ సిబ్బంది తెలిపారు. వాగ్వాదాం చిలికిచిలికి పెద్దది అయిందని, అదే కాల్పులకు దారితీసిందన్నారు. మంగళ్, అతుల్ ఇద్దరూ కూడా వారాంతపు మార్కెట్లలో చెప్పులు అమ్ముతుంటారని డిసిపి తెలిపారు. పోలీసులు సిసిటివి ఫుటేజ్‌ను స్వాధీనంచేసుకుని ఆధారాలను రాబడుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-08-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
నవమి రా. 1.34,
రోహిణి మ. 3.37,
వర్జ్యం ఉ. 7.43-9.18,
2) రా. 9.16-10.53
దు.ఉ. 8.32-9.22,
2) రా. 11.35-12.25
రాహుకాలం - మ. 3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుతాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**వృషభం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**మిథునం:** ప్రత్యర్థులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**కర్కాటకం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. వాహనాలు కొంటారు.

**సింహం:** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. మీలోని ప్రతిభ వెలుగులోకి వస్తుంది.

**కన్య:** ఉద్యోగులకు అదనపు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. స్వల్పధనలాభం.

**తుల:** ఇంటా బయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**వృశ్చికం:** రాజకీయ, సాంస్కృతిక రంగాలలోని వారికి ప్రోత్సాహం లభిస్తుంది. వాహనయోగం.

**ధనుస్సు:** రుణబాధలు తొలగి ఊరట చెందుతారు. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** బంధువులను కలుసుకొని ఉల్లాసంగా గడుపుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. కాంట్రాక్టులు దక్కించుకుంటారు.

**మీనం:** వృత్తి వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 360366
2nd Prize Rs.7000/- 97876
3rd Prize Rs.3500/-
05596 10088 11595 15792 26977
52598 63699 69466 70637 94357
4th Prize Rs.200/-
1125 4060 5422 5776 6287
6578 6628 7494 8143 9760
5th Prize Rs.100/-
2170 3337 3544 3918 4934
5275 6460 9245 9700 9920
6th Prize Rs.50/-
0008 1427 3943 5472 7495 9015
0090 1757 3980 5489 7501 9186
0110 1758 4045 5655 7537 9242
0191 1888 4143 5809 7670 9297
0395 1925 4204 5932 8064 9337
0625 2067 4303 5996 8226 9392
0867 2330 4360 6020 8330 9405
0880 2366 4444 6077 8352 9499
0995 2395 4660 6463 8427 9559
0997 2412 4671 6544 8456 9562
1023 2509 4682 6573 8469 9637
1145 2521 4715 6577 8471 9655
1197 2677 4837 6722 8548 9839
1233 3028 4891 6725 8757 9921
1246 3293 4971 7015 8780 9974
1393 3507 5145 7153 8826
1425 3540 5211 7279 8974

SINGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 603540
2nd Prize Rs.7000/- 93106
3rd Prize Rs.3500/-
10284 12770 28053 32294 62227
63209 77570 80974 83843 95158
4th Prize Rs.200/-
0503 0633 2844 2953 3081
5039 8801 9633 9873 9994
5th Prize Rs.100/-
0037 1155 2031 3589 5376
5901 6065 6097 6223 9995
6th Prize Rs.50/-
0155 1825 3146 4709 5840 7786
0231 1967 3473 4976 5843 7912
0232 2123 3618 5003 6262 8111
0240 2155 3629 5028 6324 8388
0371 2187 3652 5042 6341 8410
0439 2219 3659 5102 6354 8659
0587 2239 3678 5106 6392 8749
0693 2273 3915 5120 6636 9049
0890 2357 4128 5121 6645 9081
0917 2420 4264 5249 6929 9362
0938 2481 4332 5327 7105 9432
0978 2524 4410 5391 7267 9580
1352 2644 4413 5431 7355 9825
1408 2658 4514 5498 7389 9896
1474 2714 4538 5575 7411 9917
1662 2904 4612 5696 7417
1705 2921 4682 5823 7729

KUIL SERIES Dr No:9
1st Prize Rs.100000/- 214329
2nd Prize Rs.7000/- 08313
3rd Prize Rs.3500/-
04528 09995 17187 43714 50235
65582 70976 85520 90876 93732
4th Prize Rs.200/-
1111 1204 1370 2383 3017
3304 6456 7421 7822 8924
5th Prize Rs.100/-
0519 0927 3146 3436 4607
5053 7047 8289 9293 9827
6th Prize Rs.50/-
0104 1373 2863 5013 7281 8789
0204 1466 2954 5034 7335 8868
0238 1612 3083 5569 7338 8889
0288 1753 3215 5753 7343 8927
0383 1813 3341 5796 7430 8961
0567 1927 3412 5865 7614 9177
0651 1983 3522 5885 7633 9186
0826 2022 3624 5915 7722 9201
0847 2142 3673 5998 7786 9283
0974 2149 3759 6110 7828 9372
0985 2218 3901 6454 7880 9686
1005 2244 4180 6508 7952 9716
1030 2326 4252 6814 8224 9810
1049 2402 4415 6902 8320 9855
1055 2683 4618 6948 8439 9912
1175 2756 4639 7046 8605
1356 2812 4648 7162 8769

ROSA SERIES Dr No:9
1st Prize Rs.100000/- 972718
2nd Prize Rs.7000/- 93370
3rd Prize Rs.3500/-
07108 20632 35222 41675 53768
82440 89392 89888 90104 99926
4th Prize Rs.200/-
0859 1120 2178 2536 3019
3440 4196 4622 5483 7549
5th Prize Rs.100/-
1747 1801 2558 3042 4043
6762 7063 7686 9235 9864
6th Prize Rs.50/-
0283 1734 2469 4348 7157 8769
0345 1755 2987 4377 7314 8797
0351 1769 3063 4447 7375 8886
0475 1852 3092 4478 7415 8902
0572 1868 3171 4638 7523 8918
0659 1955 3283 5076 7540 8951
0747 1972 3345 5081 7627 9285
0759 2094 3375 5228 7663 9320
0787 2097 3388 5398 7694 9425
0928 2168 3592 5652 7795 9511
1091 2183 3605 5680 7918 9526
1169 2256 3611 6193 7977 9753
1245 2337 3889 6385 8041 9940
1299 2370 3967 6576 8130 9950
1352 2396 4140 6601 8216 9993
1490 2403 4199 6614 8453
1547 2460 4247 6671 8462

DEAR SERIES Dr No:9
1st Prize Rs.100000/- 613234
2nd Prize Rs.7000/- 70095
3rd Prize Rs.3500/-
00708 01498 18163 30900 33297
62590 83351 85312 93306 99296
4th Prize Rs.200/-
1062 2640 3222 3734 4689
6053 6334 7095 8425 8626
5th Prize Rs.100/-
1967 1978 2131 4031 4381
5702 7309 7966 8252 8522
6th Prize Rs.50/-
0064 1614 3194 5044 7579 8636
0155 1768 3242 5076 7637 8642
0230 1966 3271 5190 7767 8655
0276 1983 3305 5567 7791 8928
0324 2134 3366 5800 7835 9039
0464 2257 3379 5808 7867 9042
0473 2578 3402 5845 7892 9050
0742 2582 3604 6012 7902 9153
0745 2603 3702 6137 7958 9160
0798 2607 3747 6233 8092 9202
1220 2619 3774 6280 8200 9519
1291 2691 3855 6546 8206 9552
1360 2751 3997 6836 8302 9587
1456 2942 4065 6849 8373 9758
1519 2962 4233 7122 8501 9801
1528 3017 4313 7406 8608
1538 3050 4652 7430 8625

THANGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 863621
2nd Prize Rs.7000/- 91879
3rd Prize Rs.3500/-
33287 33809 44353 49768 66909
83254 86591 90165 96687 99778
4th Prize Rs.200/-
1314 2731 3150 3492 3610
3823 4800 6050 9666 9890
5th Prize Rs.100/-
1676 3976 4502 4507 5661
5735 6124 9019 9530 9894
6th Prize Rs.50/-
0000 1304 2827 4600 6732 8154
0285 1354 3022 5150 6978 8192
0289 1456 3056 5178 6994 8208
0398 1477 3075 5243 7003 8306
0434 1512 3123 5349 7252 8394
0672 1819 3155 5351 7253 8807
0711 1864 3203 5368 7270 9097
0712 1998 3208 5439 7281 9159
0778 2015 3246 5966 7419 9418
0835 2021 3360 5986 7455 9755
0885 2119 3497 6018 7569 9779
0942 2140 3505 6221 7591 9831
0954 2163 3779 6280 7718 9834
0963 2268 3885 6335 7743 9898
1044 2474 4063 6354 7783 9941
1053 2554 4398 6709 7898
1265 2626 4463 6730 7954

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 488944
2nd Prize Rs.7000/- 15251
3rd Prize Rs.3500/-
02071 26172 30475 31176 49155
49387 61592 70318 95401 96202
4th Prize Rs.200/-
0306 4570 4969 7267 7412
8417 8518 8620 9049 9768
5th Prize Rs.100/-
0257 0297 3453 4499 5197
5558 5906 6397 7794 9619
6th Prize Rs.50/-
0084 1935 3897 5106 6319 8008
0088 1961 3974 5163 6323 8544
0108 2133 4003 5277 6342 8584
0124 2211 4049 5466 6428 8604
0336 2270 4101 5478 6442 8720
0671 2316 4326 5509 6667 8779
0956 2480 4440 5510 6781 8928
1170 2718 4644 5597 6831 9024
1294 2731 4730 5648 6841 9059
1316 2829 4808 5810 6942 9071
1323 2876 4822 5890 7427 9221
1368 2884 4902 6043 7502 9416
1464 2953 4910 6056 7503 9446
1588 3369 4931 6079 7553 9837
1681 3409 4945 6093 7738 9959
1830 3659 5021 6214 7787
1877 3746 5033 6250 7882

NALLANERAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 732239
2nd Prize Rs.7000/- 86937
3rd Prize Rs.3500/-
01579 11202 23862 37649 40407
50064 76635 76921 93253 94752
4th Prize Rs.200/-
1447 2351 2949 3584 4292
4642 4799 8580 9003 9943
5th Prize Rs.100/-
1963 2198 2839 3299 4145
6142 7332 8612 8972 9036
6th Prize Rs.50/-
0017 1823 3043 4906 6744 8311
0207 1859 3263 5168 7044 8359
0551 1962 3286 5320 7054 8419
0575 2010 3347 5447 7060 8516
0718 2055 3524 5542 7098 8632
0898 2249 3590 5546 7109 8641
0916 2275 3736 5592 7205 8833
0930 2371 3853 5668 7207 9069
0931 2600 4020 5888 7213 9105
0950 2621 4068 5973 7301 9241
1052 2623 4190 6052 7387 9304
1067 2701 4224 6096 7570 9394
1099 2770 4391 6213 7611 9701
1401 2857 4552 6365 7737 9816
1561 2875 4825 6369 7739 9969
1609 2924 4865 6427 8049
1651 2989 4872 6459 8156

KUMARAN SERIES Dr No:9
1st Prize Rs.100000/- 653186
2nd Prize Rs.7000/- 98605
3rd Prize Rs.3500/-
03642 06455 20140 41088 41614
43986 44091 46146 63556 95695
4th Prize Rs.200/-
0469 0715 2385 3279 3869
4191 5890 6756 7184 8340
5th Prize Rs.100/-
0210 0452 3365 4459 5651
6647 7284 8171 9234 9574
6th Prize Rs.50/-
0032 2313 3302 4533 6602 8275
0104 2333 3318 4623 6645 8299
0137 2409 3355 4707 6712 8331
0158 2437 3415 4716 6902 8430
0367 2449 3493 4748 7173 8573
0627 2455 3511 4761 7212 8646
0718 2468 3782 4913 7325 8841
0835 2473 3842 4949 7370 8887
1193 2830 3885 4958 7562 8928
1287 2905 3937 5151 7577 8940
1322 2968 3946 5242 7727 9129
1482 2975 3958 5263 7891 9351
1530 3001 3969 5310 7970 9621
1859 3029 4015 5612 8071 9634
1995 3102 4107 5627 8105 9933
2075 3219 4151 5766 8192
2239 3288 4176 6359 8203

VISHNU SERIES Dr No:9
1st Prize Rs.100000/- 956748
2nd Prize Rs.7000/- 79935
3rd Prize Rs.3500/-
18435 23927 25608 32664 35542
36025 42507 56073 85181 91189
4th Prize Rs.200/-
2905 3479 4286 5826 6297
7337 7512 8188 8546 9511
5th Prize Rs.100/-
3029 3484 5368 5405 6174
6632 6705 6793 7476 9214
6th Prize Rs.50/-
0112 1965 3442 5011 6785 8164
0268 2128 3521 5100 7195 8179
0310 2440 3704 5149 7257 8238
0352 2459 3868 5243 7294 8248
0529 2488 3925 5296 7295 8337
0537 2504 3935 5307 7323 8359
0664 2522 3946 5316 7467 8403
0682 2596 3953 5481 7626 8551
0816 2604 4114 5793 7763 8883
0839 2618 4139 5933 7777 9183
0896 2695 4266 6059 7789 9286
1046 2876 4304 6085 7818 9440
1104 3019 4349 6247 7926 9752
1196 3031 4424 6261 7951 9811
1412 3089 4555 6292 7998 9957
1436 3235 4587 6640 8025
1565 3242 4862 6726 8149

SWARNALAXMI SERIES Dr No:9
1st Prize Rs.100000/- 913870
2nd Prize Rs.7000/- 24571
3rd Prize Rs.3500/-
13449 13510 35770 46434 46681
57181 68825 79751 81410 92498
4th Prize Rs.200/-
0365 1241 1657 2415 3097
3490 4123 4768 6733 8095
5th Prize Rs.100/-
0141 0995 2913 3582 4197
4268 4773 6742 7167 8793
6th Prize Rs.50/-
0022 1549 3677 5379 7345 9016
0065 1604 3939 5439 7356 9101
0203 1671 3953 5472 7635 9131
0257 1796 4076 5601 7647 9162
0331 1895 4446 5680 7712 9382
0334 1927 4465 5740 7816 9512
0463 1937 4548 5802 7993 9534
0557 2100 4572 6050 8008 9549
0650 2145 4669 6081 8013 9685
0660 2257 4686 6082 8025 9736
0710 2283 4813 6470 8123 9741
0715 2337 4840 6683 8176 9776
0758 2597 4921 6806 8346 9798
1123 2625 5074 6901 8422 9948
1225 2987 5145 6950 8644 9997
1309 3078 5165 7002 8695
1472 3380 5189 7264 8943

LION SERIES Dr No:9
1st Prize Rs.100000/- 745681
2nd Prize Rs.7000/- 78361
3rd Prize Rs.3500/-
12620 12965 23141 23787 34996
56237 56906 67623 89487 91322
4th Prize Rs.200/-
0001 3210 4383 4711 4904
5336 5663 6502 8441 9900
5th Prize Rs.100/-
1527 1730 2764 2834 3627
4487 4975 6648 9216 9645
6th Prize Rs.50/-
0257 1727 3570 5645 6762 8911
0367 1755 3653 5667 6900 8915
0444 1772 3841 5706 7096 9074
0463 2038 3991 5722 7212 9112
0477 2223 4136 5783 7356 9140
0482 2287 4196 5793 7487 9196
0522 2332 4252 6039 7781 9199
0612 2414 4265 6140 7799 9206
0629 2434 4650 6264 7806 9207
0960 2635 4804 6327 7846 9374
1211 2810 4808 6390 8108 9490
1331 2930 5029 6397 8139 9593
1409 3201 5066 6448 8258 9871
1511 3299 5221 6482 8759 9901
1539 3386 5465 6525 8785 9964
1578 3400 5499 6532 8836
1666 3493 5592 6726 8859

27-8Pg3exHMNWJQE.qxd:27-8Pg3exHMNWJQE.qxd 01/01/01 8:44 AM Page 1






## కన్నులపండువగా శ్రీకృష్ణుని గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త** శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి సమీపంలోని 'శ్రీకృష్ణుని ఆలయంలో' సంఘానికి చెందిన చెంచురత్నం యాదవ్ పర్యవేక్షణలో సంబరాలను ఘనంగానిర్వహించారు. శ్రీకృష్ణునికి వేదమంత్రోఛ్ఛరణలతో పుష్పయాగాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. పట్టణానికి సమీపంలోని అఖిల భారతయాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీకృష్ణాలయంలో సోమవారం అష్టమి పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణునికి అత్యంత ప్రీతమైన పుష్పాలతో ప్రత్యేక ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉభయదాతలుగా సి.చెంచు రత్నం కుటుంబ సభ్యులు వ్యవహరించారు. అర్చకులు ఆధ్వర్యంలో మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రోఛ్ఛరణలతో వివిధ రకాల పుష్పాలను స్వామి అర్చనకు వినియోగించారు. చివరగా తులసీదళంతో స్వామివారిని అర్జించి పుష్పయగాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. తదనంతరం స్వామివారికి దూప,దీప నైవేద్యాలను శాస్త్రోక్తంగా సమర్పించారు. పట్టణ నలుమూలల నుండి భక్తజనాలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి పుష్పయాగంలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తజనానికి ఆలయం తరపున తీర్థప్రసాదాలను అందించారు. ఉదయం శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహానికి పూల మాల విశేషాలంకరణ చేపట్టి ఆలయం నుంచి పురవీధుల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. గ్రామోత్సవం ముందు కోలాటాలు,మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వివిధ రకాలైన డ్రమ్స్‌తో గ్రామోత్సవం సాగింది.

ఈ పుష్పయాగ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం నాయకులు సి.చెంచురత్నంయాదవ్, డాక్టర్. చంద్రశేఖర్, కామేష్‌యాదవ్, మునిరాజ యాదవ్, రామకృష్ణయాదవ్ పలువురు యాదవ సంఘ సభ్యులు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.



## కృష్ణాష్టమి శుభాకాంక్షలు

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా ప్రజలకు కృష్ణాష్టమి శుభాకాంక్షలును సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ శ్రీ కృష్ణభగవానుడు మీ కుటుంబాన్ని ఆనందంతో ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో ఆశీర్వదించాలని మనసారా కోరుకుంటున్నాను. గీతాసారంతో జీవితసారం చెప్పిన శ్రీ కృష్ణ పరమాత్ముడిని స్మరించుకోవడం అంటే మన కర్తవ్యాన్ని మనం గుర్తుచేసుకుని ముందుకు సాగడమే. ఏ విషయంలో అయినా మనకు స్ఫూర్తినిచ్చే శ్రీ కృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో మనం విజయం సాధించవచ్చు. కృష్ణాష్టమి సందర్భంగా ఆ నీలమేఘశ్యాముని కృపా కటాక్షం రాష్ట్రంపై సదా ఉండాలని కోరుకుంటున్నాను.

## 12వ పిఆర్‌సిని వెంటనే నియమించాలి

విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి 12 వ వేతన సవరణ కమిషన్ ను వెంటనే నియమించాలని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు కోరారు. ఆ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన చేస్తూ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగులందరికీ వెంటనే మధ్యంతర భృతి చెల్లించాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులకు పాత శ్లాబుల ప్రకారం పింఛను చెల్లించాలని ఒప్పంద ఉద్యోగులందరినీ క్రమబుద్ధీకరించాలన డిమాండ్ చేశారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.దామోదరరావు మాట్లాడుతూ ఉద్యోగ విరమణానంతర సదుపాయాలను వెంటనే చెల్లించాలని పొరుగు సేవల ఉద్యోగులకు సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. తదుపరి ఏపీ జేఏసీ అమరావతిలో ఖాళీ అయిన స్థానాల్లో రాష్ట్ర కోశాధికారిగా కె.సంగీతరావు, కో-ఛైర్మన్‌గా జె.శ్రీనివాసరావు, రాష్ట్ర వైస్ ఛైర్మన్‌గా ప్రసాదరావు, రాష్ట్ర కార్యదర్శిగా ఆంజనేయ కుమార్‌ను నియమించారు.

## ఇస్రో మిడిల్ లెవల్ మేనేజర్లకు శిక్షణ

### - షార్‌లో వారంరోజుల పాటు కార్యక్రమం




షార్‌లో ఇంజినీర్లతో సమావేశమైన శాస్త్రవేత్తలు

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 26 ప్రభాతవార్త** మానవ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా వారంరోజుల పాటు సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో స్ట్రక్చర్డ్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. సోమవారం శ్రీహరికోటలోని బ్రహ్మప్రకాష్ హాల్లో ఈ శిక్షణా తరగతులు మొదలయ్యాయి. ఇస్రోలో వివిధ రకాల ప్రాజెక్టులు రూపొందుతున్నాయని, వాటిని ఏ విధంగా జరపాలన్న అంశం మీద ఈ తరగతులు నిర్వహిస్తున్నట్లు షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్ పేర్కొన్నారు. వివిధ ఇస్రో కేంద్రాల నుంచి 40 మంది మిడిల్ లెవల్ మేనేజర్లకు ఇక్కడ శిక్షణ ఇస్తున్నారు. షార్ డైరెక్టర్ రాజరాజన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, ముఖ్య అతిథిగా యుఆర్ రావు శాటిలైట్ సెంటర్ డైరెక్టర్ ఎం.శంకరన్ పాల్గొన్నారు. ఇస్రో సీనియర్ శాస్త్రవేత్తలు, ఇండస్ట్రీ నిపుణులు,

అకడమిక్ నిపుణులు, వివిధ ప్రాజెక్టుల మేనేజ్‌మెంట్ ఇంజినీర్లకు శిక్షణ ఇస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంపిసి డిప్యూటీ డైరెక్టర్ జి. రమేష్‌బాబు, అసోసియేట్ డైరెక్టర్ ఎ.సయ్యద్ హమీద్, ఎంఎస్‌ఎ గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరుస సెలవులతో కొండ కిటకిట

### - వెంకన్న సర్వదర్శనానికి 24గంటలు

**తిరుమల,ఆగస్ట్ 26 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం,వరుససెలవులుతో తిరుమలకు భక్తులు పోటెత్తారు. సోమవారం కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు సెలవులు రావడంతో గత శనివారం నుండి ఏడుకొండలు భక్తజనసంద్రంగా మారాయి. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమందికిపైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో సోమవారం కూడా కొండ కిటకిటలాడుతోంది. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపలకు చేరాయి. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో 10గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్దంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

## పారిశ్రామివేత్తలుగా ఎదిగేందుకు 'ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం'

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఉన్నా వివిధ వర్గాలకు చెందిన యువతకు బాసటగా నిలవాలని ఏపీ ప్రభుత్వం కార్యచరణ సిద్దం చేస్తుంది. "ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం" అనే కొత్త కార్యక్రమాన్ని తీసుకువచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. బీసీ ఆర్థికంగా వెనుకబడిన తరగతులు, కాపు యువతను ఔత్సాహిక పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పరిశ్రమల సిలబస్‌కు అనుగుణంగా 4 లేదా 6 వారాలు శిక్షణ అందించనున్నారు. ఒక్కో అభ్యర్థిపై అయ్యే ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల నుంచి భరించనున్నారు. ఏటా 2000 ల మందిని ఔత్సాహిక పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దేలా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందులో 1000 మంది బీసీలు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులను చెందిన 500 మంది, కాపు సామాజిక వర్గం నుంచి 500 మంది ఉండనూన్నరు. ఈ నేపథ్యంలోనే ఆయా వర్గాల నుంచి ఒక్కో బ్యాచ్‌కు 30 మంది చొప్పున ఎంపిక చేసి శిక్షణ ఇవ్వనున్నారు. ఈడీపీ కార్యక్రమం ఏడాది పొడవునా కొనసాగేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. శిక్షణకు ఎంపిక చేసేందుకు ప్రత్యేక విధానం, ప్రశ్నావళిని అనుసరించనున్నారు.

## సునామీలా శివభక్తులు:వందల సంఖ్యలో అభిషేకాలు

### రాహుకేతుదోష నివారణ పూజలకు గంటల కొద్దీ నిరీక్షణ



**శ్రీకాళహస్తి,ఆగస్టు 26 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం ఇసుకేస్తే రాలనంత రద్దీచోటు చేసుకుంది.సోమవారం శ్రీకాళహస్తీశ్వరునికి అభిషేకాలు జరుపుటకుభక్తులు తండోపతండాలుగా వస్తారు.అయితే సోమవారం గోకులాష్టమి,కృత్తిక కావటంతో తమిళనాడుకు చెందిన భక్తులు సునామిలా కదలి వచ్చారు. ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు 30వేల మంది దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. దక్షిణ కైలాసంలో వెలసిన కృష్ణుని ఆలయాలు భక్తులతో కిట కిటలాడాయి. మహిమాన్వితమైన రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. ఓ వైపు సామాన్య భక్తులు శివయ్య దర్శనం, రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొనుటకు తహతహ లాడగా విఐపిలు లెక్కలేనంత మంది వచ్చారు.అయితే ఆలయ ప్రోటోకాల్‌మేరకు ఎవ్వరికి ఇబ్బంది లేకుండా డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి పిఆర్ఓ రవి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం నాయుడు,సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు.వచ్చిన విఐపిలకు ఛైర్మెన్ అంజూరు శ్రీనివాసులు భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనాలకు ఏర్పాట్లు చేసారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం మూడు రోజుల నుంచి భక్తులతో కిట కిట లాడింది. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి సునామిలా వచ్చిన భక్తులతో పట్టణం కిట కిట లాడింది.సోమవారం ఉదయం స్వామి అమ్మవార్ల అభిషేకాలకు వందలాది మంది హాజరయ్యారు. సాధారణంగా ఇక్కడి ఆలయంలో అభిషేకాలకు పది మందిని మాత్రమే అనుమతించాలి. భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా వచ్చిన భక్తులను సంతృప్తి పరచుటకు పాలకులు అధికారులు చొరవ చూపుతున్నారు.ఈ నేపథ్యంలో వచ్చిన భక్తులకు స్వామి అమ్మవార్ల అభిషేక దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు 4 వేలు దాటాయంటే ఇక రద్దీ అర్థమౌతుంది.సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే స్వామి అమ్మవార్ల పూజలకు విశేష సంఖ్యలో హాజరయ్యారు.ఇక అభిషేకాల పరిస్థితి పరిశీలిస్తే 190 జరిగాయి,మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 39 రాహుకేతుదోష నివారణ పూజలు 4438 ప్రత్యేక దర్శన టిక్కెట్లు ద్వారా 4448 మంది ప్రవేశించారు.ప్రదోష నంది సేవలో 26 మంది పాల్గొన్నారు.ఆలయంలో కొత్తగా ప్రవేశ పెట్టిన నిత్యకళ్యాణానికి భక్తుల నుంచి స్పందన వచ్చింది, సోమవారం 12 కళ్యాణోత్సవాలు జరిగాయి.పాతికవేల మంది దర్శనం చేసుకున్నట్లు రికార్డు అయ్యింది.

**శివయ్య సేవలో విఐపిలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సోమవారం పలువురు అతిథులు వచ్చారు.

ఈ నేపథ్యంలో తెలంగాణ దేవాదాయశాఖ కమషనర్ హనుమంత రావు కుటుంబసభ్యులతో తదితరులు హాజరై పూజలు జరిపించుకున్నారు. అభిషేకాల్లో పాల్గొన్నారు.

## యుపిఎస్ పథకంతో పెన్షనర్లకు సామాజిక భద్రత - రైల్వేలో విజయోత్సవాలు




కేంద్రం యుపిఎస్ పెన్షన్ పథకాన్ని ప్రవేశ పెట్టిన నేపథ్యంలో సంబరాలు జరుపుకుంటున్న రైల్వే కార్మికులు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 26 ప్రభాతవార్త:**కేంద్ర ప్రభుత్వ సర్వీసులో ఏకీకృత పెన్షన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం పట్ల రైల్వే వర్గాల్లో ఆనందోత్సాహాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం స్థానిక రైల్వే సి అండ్ డబూల్యు డిపో , డీజిల్ షెడ్ తదితర కార్యాలయాల్లో రైల్వే కార్మికులు కేకులు కట్ చేసి విజయోత్సవ సభలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో అఖిల భారత రిటైర్డ్ రైల్వే మెన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ డివిజనల్ కార్యదర్శి మస్తాన్‌వలి, సిసిఎస్ డైరెక్టర్ సుధాకర్ తదితరులు కేకులు కట్ చేసి విజయోత్సవ సభలను ఘనంగా జరుపుకున్నారను. ఈ కార్యక్రమాల్లో వక్తలు మాట్లాడుతూ.. ఉద్యోగుల నుంచి పాత పెన్షన్ పథకం పునరుద్దరణ కోసం డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం యుపిఎస్ పై ప్రవేశ పెడుతున్నట్లు కీలక ప్రకటన చేసిందన్నారు. జాతీయ పెన్షన్ స్కీమ్‌కి బదులుగా కొత్తగా ఏకీకృత పెన్షన్ స్కీమ్ ప్రారంభించాలని నిర్ణయించిం దన్నారు. ఎన్‌పిఎస్ పథకాన్ని మెరుగు పరచాలని దేశ వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలంగా అనేక పోరాటాలు, ఉద్యమాలు చాలా రోజులుగా డిమాండ్ చేస్తున్నారన్నారు. ఇందులో సంస్కరణల కోసం ఏప్రిల్ 2023లో ప్రధాని నరేంద్రమోదీ డాక్టర్ సోమనాథన్ నేతృత్వంలో ఓ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. ఈ కమిటీ వందకుపైగా ప్రభుత్వ ఉద్యోగుల సంస్థలతో సంప్రదింపులు జరిపిందని, దాదాపు అన్ని రాష్ట్రాలతోనూ చర్చలు జరిపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంస్థలకు సైతం ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఈ అంశాన్ని ప్రధాని సీరియస్‌గా తీసుకొని కమిటీ సిఫార్సుల మేరకు ఏకీకృత పింఛన్ స్కీమ్‌కు ప్రభుత్వం ఆమోదిం చిందన్నారు. 25 ఏళ్ల పని చేసే ఉద్యోగికి పూర్తి పెన్షన్ వస్తుందని ప్రభుత్వం పేర్కొంది. యూపిఎస్ స్కీమ్ ద్వారా దేశ వ్యాప్తంగా 23 లక్షల మంది కేంద్ర ఉద్యోగులు లబ్ది పొంద నుండగా 1 ఏప్రిల్ 2025 నుంచి అమలులోకి రాబోతున్నదన్నారు. పదేళ్ల సర్వీస్ చేసిన వారికి రూ.10వేల పెన్షన్ వస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగులు సర్వీసులో ఉండగా మరణిస్తే వారి భార్యకు 60 శాతం పెన్షన్ ఇస్తారని పేర్కొన్నారు. సర్వీసులో 25 సంవత్సరాలు పూర్తయిన వారికి పూర్తి పెన్షన్ స్కీమ్‌ని కేంద్రం తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్ బాబు, గౌస్, నజీర్, మోహన్, నాగశేఖర్, బాషా, సుధాకర్, రమణ, కార్మికులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పలువురు ఐఎఎస్‌ల బదిలీలు, పోస్టింగ్స్

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పలువురు ఐఎఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్యులు జారీ చేసింది. ఇటీవలే ట్రైనింగ్ పూర్తి చేసుకున్న కొత్త ఐఎఎస్‌లను పోస్టింగ్స్ ఇచ్చింది. మార్కాపురం సబ్ కలెక్టర్‌గా వెంకట్ త్రివినాగ్ , పాలకొండ సబ్ కలెక్టర్‌గా యశ్వంత్‌కుమార్ రెడ్డి, నర్సీపట్నం సబ్ కలెక్టర్‌గా కల్పశ్రీ, పెనుకొండ సబ్ కలెక్టర్‌గా మౌర్య భరద్వాజ్, తిరుపత సబ్ కలెక్టర్‌గా రాఘవేంద్ర మీనా, పాడేరు సబ్ కలెక్టర్‌గా శౌర్యమన్ పటేల్, కందుకూరు సబ్ కలెక్టర్‌గా తిరుమణిశ్రీ పూజ, తెనాలి సబ్ కలెక్టర్‌గా సంజన సింహ నియామకమయ్యారు.

## క్రీడాకారులతో 'నా ఫిట్నెస్ నా ఆరోగ్యం కోసం' ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ స్పోర్ట్స్ దినోత్సవం జరుగుతుంది.ఈ సందర్భంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రీడాకారులతో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి డీఎస్డీవో ఎస్ఏ అజీజ్, డిస్టిక్ స్పోర్ట్ అథారిటీ డిస్ట్రిక్ట్ కోచ్ లు సాముహికంగా ప్రతిన చేసారు. చురుకైన, ఆరోగ్యకరమైన జీవన శైలిని పెంపొందించడానికి నా ఫిట్నెస్, ఆరగ్యోం కోసం ప్రతిరోజూ 30 నిమిషాలు కేటాయిస్తాను. తన కుటుంబ సభ్యులు , ఇరుగుపొరుగు వారిని ఫిట్‌గా ఆరోగ్యంగా ఉండేలా ప్రోత్సహిస్తాను అని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఎన్టీఆర్ జిల్లా కోచ్‌లు పి.రవికుమార్ ,ఫుట్ బాల్ కోచ్ జగదీష్ కబడ్డీ కోచ్ ఇసాక్ ,బాక్సింగ్ కోచ్ స్వామి, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ సంతోష్, బాస్కెట్ బాల్ కోచ్ భాస్కర్, వాలీబాల్ కోచ్ రామాంజనేయులు, యోగా కోచ్ ముంతాజ్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## గోవిందుని సన్నిధిలో నేడు గోకులాష్టమి ఆస్థానం - ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,ఆగస్ట్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ద్వాపర యుగపురుషుడు శ్రీకృష్ణభగవానుడ్ని కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిగా స్మరించుకుని తిరుమలలో గోవిందుని ఆలయంలోని బంగారువాకిలిలో నేటి రాత్రికి గోకులాష్టమి ఆస్థానం ఆగమోక్తంగా నిర్వహించనున్నారు. నేటి రాత్రి 8గంటల నుండి 10గంటల వరకు ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవిభూదేవి సమేత అమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామికి ఏకాంత తిరుమంజనం, ద్వాదశారాధన జరిపిస్తారు. అనంతర ప్రబంధ శాత్తుమొర,గోకులాష్టమి ఆస్థానం చేపడతారు. టిటిడి ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో గోగర్భమ్‌డ్యామవద్ద ఉన్న కాళీయమర్ధన శ్రీకృష్ణుడికి గోకులాష్టమి వేడుకలు నిర్వహిస్తారు. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు అభిషేకం, నైవేద్యం సమర్పిస్తారు. ఇక్కడ అన్నదానం, ఉట్లోత్సవం జరుగుతుంది. బంగారు సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణ స్వామిని వేంచేపుచేసి నివేదనలు సమర్పిస్తారు. నేడు ఆలయంలో జరిగే ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను రద్దుచేసింది. తిరుమలలో గోకులాష్టమి వేడుకలకు గోవిందుని ఆలయాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. వివిధ రకాల పుష్పాలతో, పండ్లతో అలంకరించారు. కాగా రేపు మధ్యాహ్నం నుండి శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి, శ్రీకృష్ణస్వామి వేర్వేరు తిరుచ్చిపై తిరుమాఢవీధుల్లో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో బుధవారం సాయంత్రం ఉట్లను కొడుతూ స్వామికి ఆనందం కలిగిస్తారు.

## అన్నప్రసాదానికి విరాళమిస్తే దాతపేరున వడ్డింపు - ఒకరోజు వ్యయం రూ.38లక్షలు



**తిరుమల,ఆగస్ట్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా గోవిందా...వేంకటరమణా గోవిందా....అంటూ కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు ముందుకు రావాలని తిరుమల తిరుపతి దేవస్థానం పిలుపునిచ్చింది. ఈ పథకం క్రింద దాత ఒకరోజుకు 38లక్షలు రూపాయలు విరాళాలిస్తే దాత స్వయంగా వచ్చి వడ్డించే అవకాశమేగాక దాత పేరు ప్రదర్శన చేస్తామని తెలిపారు.తిరుమలకొండపై భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయపాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఇందుకుగాను ఒకరోజు విరాళ పథకం ప్రారంభించి, ఉదయం అల్పాహారం కోసం 8లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 15లక్షలు, రాత్రి భోజనం కోసం 15లక్షలు రూపాయలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు.విరాళం అందించే దాత పేరు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. దాతలు కోరిక మేరకు ఒకరోజు ఇక్కడ అన్నప్రసాదాలు వడ్డించే అవకాశం ఉంది.

**- తిరుమలలో అన్నప్రసాదాలు ప్రాంతాలు:** దేశవిదేశాల నుండి ఏడుకొండలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు తిరుమలలో రుచిగా, శుచిగా పలు ప్రాంతాల్లో అన్నప్రసాదాల కౌంటర్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నారు. మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1,2,లోని కంపార్టుమెంట్లు, వృద్ధులు,దివ్యాంగులు వేచి వుండే కాంప్లెక్స్, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కంపార్టుమెంట్లు, ప్రదాన కల్యాణకట్టలో టీ,కాఫీ, పాలు అందిస్తున్నారు.

చక్కెర పొంగలి, చట్నీ,అన్నం, కూర, సాంబారు, రసం, మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. అన్న ప్రసాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5 టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5 టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.

## అందరికీ మంచి జరగాలని ప్రార్ధించాం - తిరుమలలో ప్రముఖులు





**తిరుమల,ఆగస్ట్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు ప్రముఖులు తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో మహారాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకటరమణ, ఎంఎల్ఏ బగ్గురమణమూర్తి, శివసేన నేత మిలింద్ నర్వేకర్ కుటుంబంతో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనంచేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్తులరద్దీకి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు

### - ట్రాఫిక్ సమస్యలేకుండా పార్కింగ్ :టిటిడి సివిఎస్ఒ శ్రీధర్

**తిరుమల,ఆగస్ట్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామికి అక్టోబర్ 4వతేదీ నుండి జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లుచేయాలని టిటిడి సివిఎస్ఒ ఎస్. శ్రీధర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల భద్రతపై దృష్టి సారించాలన్నారు. అశేషసంఖ్యలో భక్తులు విచ్చేయనున్నందున గత తప్పిదాలు, అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సోమవారం సివిఎస్ శ్రీధర్ , విఎస్ఒలు నెట్టంతులసీవెంకటరావ్‌కుమార్, అల్లంసురేంద్ర, నందకిశోర్, ఏవిఎస్ఒలు సాయిగిరిధర్, మనోహర్, ఇంజనీరింగ్ అధికారులు సుబ్రమణ్యం, సుదాకర్‌తో కలసి సోమవారం ఉదయం ఆలయం ముందుభాగం, ఆలయ పరిసరాలు, మాఢవీధుల్లోని గ్యాలరీలు, ప్రవేశనిష్క్రమణ ద్వారాలు పరిశీలించారు. బ్రహ్మోత్సవాల్లో ట్రాఫిక్ సమస్య లేకుండా వాహనాల పార్కింగ్, పార్కింగ్‌కు అనువైన ప్రాంతాలను గమనించాలని సూచనలు చేశారు.

అక్టోబర్ 4నుండి 12వతేదీ వరకు జరిగే సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో భక్తుల భద్రత, పార్కింగ్ అంశాలు, మాఢవీధుల్లోని గ్యాలరీల్లో సౌకర్యాలపై ప్రధానంగా విజిలెన్స్ దృష్టి సారించింది. భక్తులకుసాఫీగా వాహనసేవల వీక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు.

నిరంతరం నిన్ను ఎవరో
కనిపెట్టి చూస్తున్నారన్న స్పృహతో
నీవు ప్రవర్తించు.

-ఎమర్సన్

# సూత్రధారులే మూలం!

ఎన్ని చట్టాలు చేసినా, ఎంతమంది అధికారులను నియమించినా, మరెన్నిసార్లు హెచ్చరించినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎర్ర చందనం దుంగల స్మగ్లింగ్‌ను నియంత్రించలేకపోతున్నారు. అరుదైన, ప్రపంచంలో ఎక్కడా దొరకని ఎర్ర చందం వృక్షసంపదను కాపాడేందుకు పాలక పెద్దలు తీసుకుంటున్న చర్యలు ఏమాత్రం ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. అవసరమైన అన్ని హంగులు కల్పించారు. ప్రాణాలకు తెగించి ఆ సిబ్బంది రాత్రింబవళ్లు ఆ వృక్షసంపదను కాపాడేందుకు కృషి చేస్తున్నారు. పదుల సంఖ్యలో స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది చేతిలో మరణించినా ఏమాత్రం వెలువడడం లేదు. కొన్ని సందర్భాల్లో సిబ్బందిపై దాడులకు చివరకు చంపడానికి కూడా స్మగ్లర్లు వెనుకాడడం లేదు. ఇందుకు వారు తుపాకులువంటి మారణాయుధాలను కూడా వాడుతున్న విషయం వారివద్ద నుండి స్వాధీనం చేసుకుంటున్న తుపాకులే సజీవ సాక్ష్యం. ఈ యేడాది ఫిబ్రవరిలో ఎర్రచందనం తరలిస్తున్న ఒక కారును కానిస్టేబుల్ ఆపే ప్రయత్నం చేయడంతో తొక్కించుకుంటూ స్మగ్లర్లు వెళ్లిపోయారు. తీవ్రంగా గాయపడ్డ కానిస్టేబుల్‌ను ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగానే మరణించాడు. అయితే సహచర ఉద్యోగులు ఢీకొట్టి పారిపోతున్న వాహనాన్ని వెంబడించి కొంతదూరం వెళ్లిన తర్వాత పట్టుకోగలిగారు. అందులో ఇద్దరు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. ఇలాంటి సంఘటనలు తరుచుగా జరుగుతున్నాయి. నిందితులను తమిళనాడుకు చెందిన వారిగా గుర్తించారు. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా అత్యంత విలువైన ఈవృక్ష సంపద తరలిపోతూనే ఉన్నది. ప్రతిసారి కూలి కోసం వచ్చి ఎర్రచందనం చెట్లను కూలగొడుతున్నకూలీలే పట్టుబడుతున్నారు తప్పవారి వెనుక ఉన్న పెద్దల హస్తం వెలుగుచూడడం లేదు. ఆ ప్రాంతంలో ఎవరిని అడిగినా ఎర్రచందనం స్మగ్లింగ్ వెనుక పాత్ర ఎవరెవరిది ఉందో కథలుకథలుగా చెప్తారు. అయినా పాలక పెద్దలు ఆవైపు దృష్టిసారించకుండా మూలాల్లోకి వెళ్లకుండా ఈ అక్రమ స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు ప్రయత్నం చేయడం ప్రయోజనం లేకుండాపోతున్నది. ప్రపంచంలో ఎక్కడా దొరకని ఈ ఎర్రచందనం ఆంధ్రప్రదేశ్‌లో కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో మాత్రమే ఈ వృక్షసంపద విస్తరించి ఉంది. వీటిని 1973లో అరుదైన వృక్షాల జాబితా సైట్స్ (కన్వెన్షన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడింగ్ ఎన్‌డేంజర్డ్ స్పైస్)లోకి చేర్చారు. ఆనాటి నుంచి ఎర్రచందం దుంగలు ఎగుమతిపై నిషేధం అమలులోకి వచ్చింది. కేవలం కొన్ని ప్రాంతాలకే పరిమితమైన ఈవృక్షాలను సంరక్షించేందుకు పాలకులు పటిష్టమైన చర్యలే తీసుకున్నారు. వాస్తవంగా చూస్తే ఈ ఎర్రచందనానికి భారత్‌లో పెద్ద గిరాకీలేదు. మార్కెట్ కూడా లేదని చెప్పొచ్చు. జపాన్, చైనా దేశాల్లో ఊహించని రీతిలో డిమాండ్ ఉంది. అది అంతకంతకు పెరుగుతుండడం కోట్లాది రూపాయల ఆదాయం వస్తుండడంతో ఎర్రచందనాన్ని స్మగ్లర్లు అక్రమంగా విదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సముద్రమార్గాల ద్వారా దేశ సరిహద్దులను దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలను అనుసరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తుల పేరుతో బోగస్ అనుమతులు కూడా పొందుతున్నారు. చెన్నై, ముంబయి, కొచ్చి తదితర రేవుల నుంచి సరుకు రవాణా ఓడల ద్వారా తరలిపోతున్నది. రోడ్డు మార్గాలను కూడా వదిలిపెట్టడం లేదు. ఢిల్లీ, చండీఘడ్ గోదాముల్లో దాచిన సరుకును ఒక వ్యూహం ప్రకారం నేపాలకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి చైనాకు రవాణా అవుతున్నది. ఇదే కాదు మణిపూర్, మిజోరం రాష్ట్రాల నుంచి కూడా ఈ రవాణా యధేచ్ఛగా జరుగుతున్నట్లు సమాచారం. ఈచెట్లు కేవలం వెలుగొండ, శేషాచలం అడవుల్లో మాత్రమే పెరగడానికి కారణం ఏమిటో ఇప్పటికీ మన శాస్త్రవేత్తలు కనుక్కోలేకపోతున్నారు. 1700 సంవత్సరంలో బ్రిటిష్ శాస్త్రవేత్తలు ఎర్రచందనం చెట్లను దేశంలోని వివిధ ప్రాంతాలకు చివరకు తమ దేశానికి కూడా తీసుకువెళ్లి పరీక్షలు జరిపారు. చెట్లు అనుకున్న రీతిలో పెరగడం లేదు. పెరిగినా నాణ్యత లభించడం లేదు. ఇక ఈ చెట్లకు ఇంత విలువ ఎందుకు వస్తున్నది? ఎందుకు ఉపయోగిస్తున్నారు? తదితర విషయాల్లో ఇప్పటికీ స్పష్టత లేదు. సంగీత పరికరాలకు, ఆటంబాంబుల కోసం జపాన్ వీటిని కొంటున్నదని ప్రచారం జరిగినా ఆ తర్వాత తప్పని తేలిపోయింది. అణుఇంధన తయారీలోనూ, శృంగార సామాగ్రి తయారీలోనూ వీటిని వాడుతున్నట్లు ఊహాగానాలు వెలువడుతున్నాయి. అటు జపాన్ కానీ, ఇటు చైనా కానీ తాము వాటిని ఎందుకు కొంటున్నామో, ఎందుకు ఉపయోగిస్తున్నామో తదితర అంశాలు ఏవీ బయటకు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. అంతర్జాతీయ బయోడైవర్సిటీ సంస్థ అధ్యయనం ప్రకారం ఒక టన్ను ఎర్రచందనానికి ఆరేడు కోట్ల రూపాయల వరకు ధరపలుకుతుందని చెప్తారు. అందుకే రాయలసీమలోని కొన్ని మాఫీయా ముఠాలు కొందరు ఫ్యాక్షన్‌నేతలు మరికొందరు రాజకీయ నాయకులు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను తమ వ్యాపకంగా మార్చుకున్నారు. దీనికితోడు అటవీ పోలీసుశాఖ సిబ్బంది, అధికారుల్లో కొందరు వారితో చేతులు కలుపుతున్నట్లు ఆరోపణలున్నాయి. చట్టాల్లోనిలోపాలు, లొసుగులుకూడా స్మగ్లర్ల పాలిటవరంగా మారుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి. కడుపు కూటికోసం ఈ చెట్లను కూల్చేందుకు వస్తున్న కూలీలు పాత్రధారులే. వీరివెనుక ఉన్న సూత్రధారులను బయటకు తీసి మూలాలపై చర్యలు తీసుకుంటేనే ఈ స్మగ్లింగ్ ఆగుతుంది.

తెలివిగల వ్యక్తికి తప్పనిసరిగా ఎల్లప్పుడూ ఉండే లక్షణం ప్రతి విషయాన్ని తెలుసుకోవాలనే ఆతృత.



శామ్యూల్‌జాన్సన్

ధనం ఉండి మిత్రులను సంపాదించడం సులభం. అది లేకుండా మిత్రులను కలిగి ఉండటం గొప్పతనం.



బర్ట్రండ్ రస్సెల్

# ప్రజావాక్కు



### అప్పరహిత భారత్ సాధ్యమేనా?

ఒక్కమాటలో నిర్భయంగా చెప్పాలంటే అప్పు చేయనిది ఉప్పులేని పప్పుకూడు కూడా పుట్టదు. ఒక్కపూట కూడా గడవదు గాక గడవదు అన్న విధంగా ఉంది నేడు మన భారతదేశ ఆర్థికవ్యవస్థ తీరుతెన్నులు. ఎందుకంటే 2014 లో ఎన్డీయే అధికారంలోకి వచ్చేసరికి భారతదేశ అప్పు 45లక్షల కోట్లు. ప్రస్తుతం మనదేశం అప్పు దాదాపు ట్రిబుల్ అంటే 120 లక్షల కోట్లు దాటింది. ఇక 70 యేళ్లకు 45 లక్షల కోట్లు అయితే కేవలం ఏడేళ్లలో 75 లక్షల కోట్లు అయింది. ప్రతిరోజు 500 కోట్లు అప్పు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల, వంట గ్యాస్ సిలిండర్ల ధరలు ఆకాశాన్ని అంటడం, ప్రభుత్వ ఆస్తులఅమ్మకం ఈ డబ్బంతా ఎక్కడికిపోతుంది అనేది సమాధానం లేని మిలియన్ డాలర్ల ప్రశ్నగానే మిగిలిపోతున్నది.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### హామీలను అమలుపరచండి

మేము అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రూపాయలవరకుక్రాఫ్‌ఎలోను మాఫీచేస్తామని ఎన్నికలకు ముందు వరంగల్ సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ పథకాన్ని ప్రకటించడంతోపాటు, ఎన్నికల ప్రకారంలోరేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9తారీఖు రైతులందరికి ఒకే దఫాలో రెండులక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించినందుకు రైతులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల తర్వాత రుణమాఫీకి శ్రీకారం చుట్టిన రేవంత్‌రెడ్డి 2018డిసెంబర్ నుండే రుణమాఫీ అంటూ సన్నాయినొక్కులు నొక్కడంతో అంతకుముందు బిఆర్‌ఎస్‌పార్టీ హయాంలో రుణమాఫీ అమలుకానీ రైతులను ప్రస్తుత ప్రభుత్వం ముంచిందని విమర్శలు చేస్తున్నారు.

-బూర్గుపల్లి కృష్ణయాదవ్, హైదరాబాద్

### రైతు ప్రభుత్వం

దేశవ్యాప్తంగా వేలాది మంది మానసిక క్షోభకు వందలాది మంది రైతుల మరణాలకు కారణం అవటం తప్ప బిజెపి రైతులకి చేసిందేమీ లేదు. ఇప్పుడు తెలంగాణ రైతుల కోసం పోరాటాలు చేస్తామంటున్నారు. వారి కోసం ఎలాంటి త్యాగాలు చేయడానికైనా సిద్ధమంటున్నారు. అంతా బూటకం. రైతులు వీరిని నమ్మరు.

-మిథునం, హైదరాబాద్

### అభివృద్ధికి మరో కోణం

మొన్న ఆంధ్రప్రదేశ్‌లో ఫ్యాక్టరీలో పేలుడు సంభవించింది. అందులో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇది ఎంతో దురదృష్టకరం. ఇది మరవకముందే మరో పేలుడు సంభవించింది. ఇది ముమ్మాటికీ ఫ్యాక్టరీ యాజమానుల నిర్లక్ష్యమే. గత ప్రభుత్వంయెడాపెడా ఫ్యాక్టరీలకు అనుమతులు మంజూరు చేసింది. ప్రభుత్వంఅన్నిపరిశ్రమలో ముమ్మర తనిఖీలుచేపట్టాలి. కేవలం పరిశ్రమలతోనే అభివృద్ధి జరుగుతుంది అనిభావించే ఏ రాష్ట్రంలోనైనా ఇటువంటి సంఘటనలు మరో కోణాన్ని చూపిస్తాయి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### పొరుగుసేవల సిబ్బందికి న్యాయం చేయాలి

ప్రభుత్వ యంత్రాంగంలో కీలకంగా వ్యవహరిస్తున్న పొరుగు సేవల సిబ్బందికి ఏళ్లతరబడి వేతనాల విషయంలో అన్యాయం జరుగుతుంది. అతి తక్కువ జీతాలతో ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఈసిబ్బందిపై ప్రభుత్వం దయచూపాలని కోరుతున్నారు. కనీస వేతన ఫార్ములాని అమలుపరిచి సిబ్బందికి న్యాయం చేయవలసిన అవసరం ఉంది. ప్రస్తుత కాలంలో ఒక సాధారణ కుటుంబం బతకడానికి కావలసిన కనీస అవసరాలను, ఆర్థికసూచీని ఆధారం చేసుకొని వేతనాలను కనీసం 28వేల నుంచి 35వేల వరకు పెంచవలసిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు అన్ని శాఖల్లో కూడా పొరుగు సేవలు సిబ్బంది రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారు.

-బడగల సురేష్, శ్రీకాకుళంజిల్లా

### దేవాలయాల భూములను కాపాడాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక దేవాలయాల భూములు అక్రమంగా ఆక్రమించబడి, అనవసరమైన నిర్మాణాలకు ఉపయోగపడుతున్నాయి. ఈకారణంగా దేవాలయాలు తమ పూజా కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించలేకపోతున్నాయి. భూముల ఆక్రమణలను నివారించేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలి. భూముల రక్షణ కోసం ముఖ్యమైన చట్టాలు, నిబంధనలు ఉండాలి. ఇలాంటి చట్టాలు రూపొందించి, వాటిని కఠినంగా అమలు చేయడం అవసరం. దేవాలయాల భూములను కాపాడేందుకు ప్రత్యేక ఆర్డినెన్స్‌లు కూడారూపొందించాలి. దేవాలయాల భూముల రక్షణకు ప్రజల సహకారం చాలా ముఖ్యం. దేవాలయాలు, వారి నిర్వాహకులు, స్థానిక ప్రజలు కలిసి పనిచేస్తే, భూముల పరిరక్షణ సాధ్యమవుతుంది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com


# ఉక్రెయిన్, రష్యా పోరుతో ప్రపంచ శాంతికి ముప్పు!

*మొదట హసీనా బంగ్లాదేశ రాజకీయ అస్థిరత ఏవిధంగా మారుతుందో అంచనా లేకుండా, ఉక్రెయిన్, రష్యా సంఘర్షణలలో తలదూర్చటం ఎంతవరకు సబబు? కచ్చితంగా ప్రధాని ఈ విషయాలన్నీ కూలంకషంగా ఆలోచించి కానీ మరో దేశ సమస్య ప్రాధాన్యత అంచనాలలోకి పోలేరు. ఇరుపక్షాల నాయకులు ఉక్రెయిన్‌లో దాదాపు రెండున్నర గంటలు చర్చించిన తర్వాత కూడా ఏవిధంగా ఈ దాడులను ఆపాలి. సంఘర్షణలను ఏవిధంగా సమిసిపోయేట్లు చేయాలి అన్న విషయంలో నిర్దిష్టంగా ఏ అభిప్రాయానికి రాలేకపోయారు. జయశంకర్ మనదేశ విదేశాంగ మంత్రి ఈ సమస్య పరిష్కారానికి అనేక మార్గాలు ఉన్నాయి, చర్చల ద్వారా, దౌత్యపరంగా, అంతర్జాతీయ చట్టాల ననుసరించి ఈ సంఘర్షణలను ఆపే ప్రయత్నం చేయక తప్పదు' అని అభిప్రాయపడ్డారు. రష్యా ఉక్రెయిన్ సమస్యకుతోడు అంతర్జాతీయంగా బంగ్లా సమస్య కూడా ఏర్పడటం గ్లోబల్ శాంతికి ప్రమాదమే!.*



రావులపాటి సీతారాంరావు

ఇండియా 'న్యూట్రల్' కాదు'శాంతి' వైపు ఉంటుంది అన్న ఒక్క సాక్ష్యంతో ప్రధాని మోడీ ఉక్రెయిన్ ప్రసిడెంట్ జెలెన్స్కీతో మనదేశం విదేశాంగ విధానాన్ని చెప్పకనే చెప్పినట్లయింది. ఆ విధమైన విధానం పాటించడం ఎంతవరకు ఆచరణాత్మకంగా ఉండటంతోపాటు ఆమోదయోగ్యంగా ఉంటుందనేది భవిష్యత్తు నిర్ణయిస్తుంది. గ్లోబల్ ఆధితపత్యం కోరే చైనా ఈ విధానానికి ఎంతవరకు మనదేశానికి ఆచరణలో అడ్డుపడకుండా ఉంటుందో ముందు ముందు తెలుస్తుంది. రష్యాలో పర్యటించిన ఆరు వారాల తర్వాత మన ప్రధాని జెలెన్స్కీతో ఉక్రెయిన్ దేశంలో కలవటం విదేశాంగా విధానంలో 'బాలెన్సింగ్ యాక్ట్'గానే నిపుణులు చెప్పటంలో ఆశ్చర్యపడాల్సిన అవసరమేమీలేదు! ఫిబ్రవరి2022 సంవత్సరంలో రష్యా, ఉక్రెయిన్ దేశంలో యుద్ధం మొదలు పెట్టింది. ఇండియా ఈ రెండు దేశాలకూ ఆ విషయంలో సమాన దూరంలోనే ఉంది ఇంతవరకూ! యుఎస్‌ఓ తీర్మానాలు ముఖ్యంగా రష్యాను విమర్శించే విషయంలో చర్చకు వచ్చినప్పుడు ఇండియా పాల్గొనలేదు. పశ్చిమ దేశాలు రష్యా ఆయిల్ దిగుమతులు యుద్ధ పరికరాలు లాంటి వాటిపై సాంక్షన్లు విధించినప్పుడూ మౌనాన్నే పాటించింది. జి-20 సమ్మిట్‌లో గత సంవత్సరం తమదేశాన్ని చేర్చమని ఉక్రెయిన్ అడిగినప్పుడూ స్పందించలేదు. రష్యాకు సంబంధించినంతవరకూ ఉక్రెయిన్ విషయంలో ఇప్పటివరకూ ఆచితూచి అడుగేయడం నిస్సందేహంగా ఉక్రెయిన్‌కు నచ్చటం లేదు. ఈ విషయంలో ఇండియా మరింత చొరవ తీసుకొని రష్యా దాడులను అదుపులో ఉంచేందుకు ఉక్రెయిన్ సహకరించాలని కోరుతున్నందువల్ల ప్రధాని మోడీ రష్యా పర్యటనను కూడా స్వాగతించలేదు. అయితే 1991లో ఉక్రెయిన్ స్వాతంత్ర్య సముపార్జన తర్వాత ఇండియా ప్రధాని, మొదటి పర్యటన కావించటం ఒకవిధంగా గమనించదగ్గ పరిణామమే అని ఉక్రెయిన్ కూడా భావిస్తున్నది. ఈ పర్యటన ఇండియా పాలసీలో కొంత మార్పుకు దారితీస్తుందేమోనని కూడా ఆ దేశం ఆశాభావంతో ఉన్నది. పర్యటన దినాలు తక్కువే అయినా ఇరుదేశాల నాయకులు రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధాల గురించి సంఘర్షణ గురించి మనసు విప్పి మాట్లాడుకోవటం జరిగిందని విదేశాంగ విధాన నిపుణులు ఒక అంచనాకు వచ్చారు. ఇద్దరు నాయకులు యుద్ధంలో చిన్న పిల్లల మృతి సందర్భంగా ఏర్పరిచన మెమొరియల్ సందర్శించి నివాళులు అర్పించారు. అయితే ఇతర విదేశీ నాయకులు 2022 నాటి నుంచి సందర్శించే విధంగా యుద్ధంలో చనిపోయిన వారి బంధువులను కానీ గాయ పడిన వారిని కానీ, సివిలియన్స్‌ను కానీ మోడీ కలిసే ప్రయత్నం చేయలేదు. ఇరుపక్షాలు మాత్రం నాలుగైదు ఒడంబడిక పత్రం మీద సంతకాలు చేశాయి. వ్యవసాయం, మెడికల్, కల్చర్, కమ్యూనిటీ అభివృద్ధికి తోడ్పాటులాంటి విషయాల్లో ఈ అగ్రిమెంట్లు జరిగాయి. మరింత లోతుగా మరిన్నిముఖ్య విషయాలు చర్చల్లో వచ్చినట్లుగా లేవు. స్ట్రాటజిక్ స్నేహం కానీ, టెలికాం, మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్‌లాంటివి ఉక్రెయిన్ రిక్వెస్ట్ చేసిన విషయాలు మాట్లాడుకోవడం జరుగలేదు. నవంబర్‌లో దేశ రాజధాని క్యైవ్‌లో సమ్మిట్ జరపాలని, అందులో ఇండియా చొరవతీసుకొని



ఈ సమస్యను ఒక కొలిక్కి తెచ్చేందుకు గణనీయమైన రోల్ పోషించే విషయంలో ప్రధాని మోడీ ఒక మార్గాన్ని చూపించాలని ఉక్రెయిన్ అభిలషిస్తున్నది. ప్రధాని మోడీ అంతర్జాతీయ స్థాయిలో పెద్ద నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రపంచదేశాల నాయకులలో వేళ్లమీద లెక్కపెట్టే ఇద్దరు ముగ్గురు నాయకులలో ఒకరుగా ఉన్నారు. శాంతి ప్రతిపాదనలు మోడీ అగ్రదేశాలకు సూచిస్తే కచ్చితంగా ఈ సంఘర్షణ సమిసిపోవడానికి అమెరికా, చైనా లాంటి దేశాలు కూడా కాదనలేని పరిస్థితి. గ్లోబల్ సౌత్‌కు సంబంధించిన అగ్రనాయకుడిగా మోడీచొరవ తీసుకోవటం కూడా ఇండియాకు లాభమేమో. యూరప్ దేశాలపై యుద్ధ నీలినీడలు తొలగిపోవటం వల్ల విధించిన సాంక్షన్లు తొలగిపోయే అవకాశం ఉంది. దానివల్ల అభివృద్ధి దిశలో నడుస్తున్న ఆసియా దేశాలకు అభివృద్ధి కుంటుపడకుండా ఆర్థికంగానే మేలు జరుగుతుంది. అయితే ఇండియా ఈ విషయంలో సంఘర్షణలో ఇరుక్కున దేశాలకు సందేశాలు పంపటం తప్ప పూర్తి చొరవతో పరిష్కారంలో భాగం కావాలనే దృక్పథాన్ని కనపర్చలేదు. ఇరుదేశాలు ప్రత్యక్షంగా చర్చలు చేయాలనే కోరికతోనే ఇండియా ఇప్పటి వరకూ ఉంది. ప్రధాని ఈ పర్యటన అందుకు దారితీస్తుందని అనుకున్నారు కానీ ఆ సంకేతాలు మనదేశం ఇవ్వలేదు. రష్యాకు అలాంటి మనదేశ వైఖరి ఊరటను కలిగిస్తే ఉక్రెయిన్‌కు నిరుత్సాహాన్ని కలిగిస్తుంది. అమెరికా, యూరప్ దేశాలు తమ చేతులలోంచి సమస్య పోకూడదనే ధోరణితోనే వ్యవహరిస్తున్నాయి. కానీ ఇండియా పరిష్కారం కోసం చొరవ ప్రదర్శించడం పెద్దగా ఆ దేశాలకు రుచించకపోవచ్చు. చైనా సరేసరి, రష్యాకు సహకరించటమే చైనా ప్రణాళికలో ఒక భాగం అని తెలుసు. బంగ్లాదేశ్ పరిణామాలతో ఇండియా విదేశాంగ విధానం, అంతర్జాతీయ విషయాలలో మరింత మెలుకువగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది. హసీనా పదవీచ్యుతీ, ఆమె మనదేశానికి అకస్మాత్తుగా రావటం, విభ్రాంతి కలిగించిన సంఘటన. ఆ దేశంలో ఇప్పటికే భారతదేశం అంటే మండిపడుతున్న స్థితి. అక్కడి హిందువులకూ, మైనార్టీలకూ అత్యంత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. వారికి మన పూర్తి సహాయ సహకారం ఇవ్వాల్సిన ప్రాథమిక బాధ్యతను కాదనలేనిస్థితి. ఇలాంటి పరిస్థితులలో శాంతి సందేహాలను ఇవ్వడం మినహా సంఘర్షణను పరిష్కరించే చొరవను భారతదేశం ఎలా తీసుకోగల్గుతుంది. అమీర్ ఖుస్రూ మొహమ్మద్ చౌదరి (బంగ్లాదేశ్‌లోని హసీనా పార్టీకి వ్యతిరేక పార్టీ బి.యన్.పి ప్రముఖ నాయకుడు) ఇప్పటికే భారతదేశం బంగ్లా పాలసీ పూర్తిగా విఫలమైంది అని విమర్శిస్తున్నారు. రాజకీయంగా అస్థిరత ఆ దేశంలో ఏర్పడటానికి ఇండియా హసీనా బలాన్ని అంచనా వేయకుండా ఆమెనాయకత్వాన్ని బలపర్చటంవల్ల కూడా అని మనదేశాన్ని తప్పుపట్టున్నారు. ఆయన ఆ విధంగా విమర్శించడం భారతదేశం పట్టించుకోవాల్సిన అవసరం లేదు కానీ మొదట హసీనా బంగ్లాదేశ రాజకీయ అస్థిరత ఏవిధంగా మారుతుందో అంచనా లేకుండా, ఉక్రెయిన్, రష్యా సంఘర్షణలలో తలదూర్చటం ఎంతవరకు సబబు? కచ్చితంగా ప్రధాని ఈ విషయాలన్నీ కూలంకషంగా ఆలోచించి కానీ మరో దేశ సమస్య ప్రాధాన్యత అంచనాలలోకి పోలేరు. ఇరుపక్షాల నాయకులు ఉక్రెయిన్‌లో దాదాపు రెండున్నర గంటలు చర్చించిన తర్వాత కూడా ఏవిధంగా ఈ దాడులను ఆపాలి. సంఘర్షణలను ఏవిధంగా సమిసిపోయేట్లు చేయాలి అన్న విషయంలో నిర్దిష్టంగా ఏ అభిప్రాయానికి రాలేకపోయారు. జయశంకర్ మనదేశ విదేశాంగ మంత్రి ఈ సమస్య పరిష్కారానికి అనేక మార్గాలు ఉన్నాయి, చర్చల ద్వారా, దౌత్యపరంగా, అంతర్జాతీయ చట్టాల ననుసరించి ఈ సంఘర్షణలను ఆపే ప్రయత్నం చేయక తప్పదు' అని అభిప్రాయపడ్డారు. రష్యా ఉక్రెయిన్ సమస్యకు తోడు అంతర్జాతీయంగా బంగ్లా సమస్య కూడా ఏర్పడటం గ్లోబల్ శాంతికి ప్రమాదమే!. ●

# ఆహారంలో మైక్రోప్లాస్టిక్ కాలుష్యం

డాక్టర్ కృష్ణకుమార్ వేపకొమ్మ

ఇటీవల టాక్సిక్స్ లింక్ అనే పర్యావరణహిత సంస్థ విడుదల చేసిన మైక్రోప్లాస్టిక్స్ ఇన్ సాల్ట్ అండ్‌షుగర్' అధ్యయన నివేదికలో కొన్ని సంచలన విషయాలు బయటపడ్డాయి. భారతదేశంలో ఉత్పత్తి అవుతున్న ఉప్పు, చక్కెరలకు సంబంధించిన ప్రతిపరీక్ష నమూనాలలో సూక్ష్మ ప్లాస్టికలు ఉన్నాయని వివిధ జాతీయ మీడియా బృందాలు కూడా తమ నివేదికలో వారు ఆ అధ్యయన ఫలితాన్ని వెల్లడించారు. ఈ ప్రకటన అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఈ సూక్ష్మప్లాస్టిక్‌ల ఉనికి ప్రజల ఆరోగ్యం, పర్యావరణ భద్రతల మీద ఎంతో ప్రభావాన్ని చూపుతాయని నిపుణులు భావిస్తున్నారు. భారతీయ కిచెన్‌లో ఉపయోగించే అత్యంత ముఖ్యమైన వస్తువుల్లో ఒకటి ఉప్పుకాగా, మరొకటి చక్కెర. ఈ రెండింటిలో మైక్రోప్లాస్టిక్ ఉన్నాయని తాజా నివేదిక తేల్చింది. ఈ మైక్రోప్లాస్టిక్ కణాలు 0.1 నుండి 5మిల్లీ మీటర్లు ఉండి, చిన్నా పెద్దా, ప్యాక్ట్ లేదా అన్‌ప్యాక్డ్ అనే తేడా లేకుండా ఇండియాలో అందుబాటులో ఉన్న అన్ని ఉప్పు, చక్కెర బ్రాండ్లలో ఈ మైక్రోప్లాస్టిక్ ఉన్నట్లు ఈ నివేదిక పేర్కొంది. టాక్సిక్ లింక్ సూచించిన ప్రకారం ప్రతిభారతీయుడు రోజుకు సగటున10.98 గ్రాముల ఉప్పు భుజిస్తున్నారని, ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫారసు చేసిన రోజుకు ఐదు గ్రాముల పరిమితికి రెట్టింపు భుజిస్తున్నారనీ మనకు తెలుస్తోంది. ఈ పరిశీలనలను బట్టి మనదేశంలో ప్రతివ్యక్తి రోజుకి సగటుసుమారు పదిస్పూన్ల చక్కెర వినియోగంతో, ప్రతిసంవత్సరం దాదాపు 18కిలోల చక్కెర భుజిస్తాడని వారి నివేదిక తేల్చి చెప్పింది. దీనిని



బట్టి చూస్తే మైక్రోప్లాస్టిక్‌లు మనకు తెలియకుండానే మన శరీరంలోకి ప్రవేశిస్తున్నాయని విశదమైంది. బ్రిటన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ హాల్ పరిశోధకుల ప్రకారం అధిక స్థాయిలో మైక్రోప్లాస్టిక్స్ తీసుకోవడం మానవ కణాలపై మైక్రోప్లాస్టిక్స్ టాక్సికాలజికల్ ప్రభావాన్ని చూపి, కణనష్టం, వాపు, అలెర్జీలకు దారితీయవచ్చు. చిన్న సైజుగల మైక్రోప్లాస్టిక్‌లు మెదడులోకి ప్రవేశించి ప్రవర్తనలో మార్పులకు దారితీస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. ఫుడ్‌అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ చక్కెర, ఉప్పులో మైక్రోప్లాస్టిక్‌ల ఉనికిని గుర్తించింది. ప్రపంచవ్యాప్తంగా మైక్రో ప్లాస్టిక్‌ల ప్రాబల్యం ఉన్నప్పటికీ, భారతదేశంలో వీటి ఆరోగ్యంపై ప్రభావం గురించి ఇంకా పూర్తి సమాచారం అవసరమని నివేదిక స్పష్టం చేసింది. ఆహారంలో పెరుగుతున్న మైక్రోప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేందుకు ఫుడ్‌సేఫ్టీ అండ్‌స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆగస్టు 18న న్యూఢిల్లీలో కొత్త ప్రాజెక్టును ప్రారంభించింది. మైక్రోప్లాస్టిక్ కాలుష్యం పెరుగుతున్న ముప్పు అని, దీనిపై తక్షణం దృష్టిసారించాల్సిన అవసరం ఉందని వారుగుర్తించారు. ప్లాస్టిక్‌ను వాడకూడదని పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నప్పటికీ దానిని ఇంకా ఉపయోగించడం ఆందోళనకరం. ఒక విధంగా మన ఆరోగ్యంపట్ల మనమే నిర్లక్ష్యం చేస్తున్నాం. ఆహార ఉత్పత్తులలో మైక్రోప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించడానికిప్రభుత్వం కఠినమైన నిబంధనలు, పర్యవేక్షణ వ్యవస్థలను అమలు చేయాలి. ఉప్పు, చక్కెరలలో మైక్రోప్లాస్టిక్లను అనుమతించ దగిన పరిమితులను సూచించి క్రమం తప్పక పర్యవేక్షణలు జరిపి, సాధ్యమైనంతవరకు వాటిని దూరంగా ఉంచే ప్రయత్నంచేయాలి. ఈహానికర సూక్ష్మ ప్లాస్టిక్‌ల వినియోగాన్ని ఎంతవరకు తగ్గించుకోగలిగితే ఆరోగ్యాన్ని అంతవరకు కాపాడుకోగలమని నిపుణులు సూచిస్తున్నారు. ●

# ప్రైవేట్ రంగంలోకి బొగ్గుగనులు!

బొలిముంత సాంబశివరావు

భారతదేశంలో అనేకరకాల ఖనిజ సంపదలు అపారంగా ఉన్నాయి. బొగ్గుఖనిజం వాటిల్లో ఒకటి. దేశంలో ఉన్న సహజ వనరులను, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నట్లుగానే బొగ్గు గనులను కూడా మోడీ ప్రభుత్వం ప్రైవేట్‌రంగానికి బదలీ చేస్తున్నది. ఫలితంగా దేశంలో బొగ్గు కొరత ఏర్పడి విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తున్నది. ప్రపంచంలో భూగర్భ బొగ్గునిల్వలున్న దేశాలు అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా, చైనా, భారతదేశాలు బొగ్గు ఉత్పత్తి, వినియోగంలో చైనా తర్వాత భారతదేశం రెండవ స్థానంలో ఉంది. జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలలో అతిపెద్ద బొగ్గు గనులున్నాయి. దేశంలో 32,900 కోట్ల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని బొగ్గు మంత్రిత్వశాఖ పేర్కొంది. ఇది దేశ అవసరాలకు సరిపోతుంది. అలాంటప్పుడు బొగ్గు దిగుమతి అవసరం ఎందుకు ఏర్పడింది. నేషనల్ కోల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 1956లో ప్రభుత్వరంగంగా ఏర్పడింది. అప్పటి ఉక్కు, గనుల శాఖమంత్రి ఎస్. మోహన్ కుమార మంగళం జాతీయం చేసిన జాబితాను, లక్ష్యాలను విడుదల చేశాడు. ప్రభుత్వ జాతీయ ఇంధన విధానంతో భారతదేశంలోని బొగ్గుగనుల జాతీయ నియంత్రణ రెండు దశల్లో జరిగింది. కోకింగ్ కోల్ చట్టాన్ని 16అక్టోబర్ 1971న ప్రకటించి (అప్పటి ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కో, టాటా స్టీల్, దామోదర్ వ్యాలీ కార్పొరేషన్, క్యాప్టివ్ బొగ్గు గనులు మినహాయించబడ్డాయి) మొత్తం 226 కోకింగ్ బొగ్గు గనుల నిర్వహణను భారత ప్రభుత్వం చేపట్టి వాటిని జాతీయం చేసింది. 1972మే 1న భారత కోకింగ్ కోల్ లిమిటెడ్ ఏర్పడింది. 1973 జనవరిలో కోల్‌మైన్స్ ఆర్డినెన్స్ ప్రకటించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం మొత్తం 711 నాన్ కోకింగ్ బొగ్గు నిర్వహణ చేపట్టింది. జాతీయికరణ తర్వాత దశలో ఈ గనులు 1973 మే 1 జాతీయం చేయబడ్డాయి. ఈ నాన్ కోకింగ్ గనులను నిర్వహించడానికి కోల్‌మైన్స్ ఆథారిటీ లిమిటెడ్ అనే ప్రభుత్వ సంస్థఏర్పడింది. ఈ రెండు కంపెనీ నిర్వహణ బాధ్యత కోసం 1975లో కోల్ ఇండియా లిమిటెడ్ ఏర్పడింది. గనులను జాతీయం చేసినతర్వాత ప్రభుత్వ రంగ సంస్థలే అత్యధికంగా బొగ్గును ఉత్పత్తి చేస్తున్నాయి. కోల్ ఇండియానే 70 శాతం దాకా ఉత్పత్తి చేసింది. కొన్ని పెద్ద కంపెనీలకు క్యాప్టివ్ బొగ్గు గనులను కేటాయించగా ఉత్పత్తి చేసే బొగ్గును వాటి ప్లాంట్లలోనే వినియోగిస్తాయి. 2018-19లో మొత్తం బొగ్గు ఉత్పత్తి 730 మిలియన్ల టన్నులు కాగా, అందులో సిఐఎల్ 606 టన్నులు ఉత్పత్తి చేసింది. గనుల స్వాధీనం, జాతీయికరణ సమయంలో 76 లేక 77 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి మాత్రమేఉంది. దీన్ని గమనిస్తే బొగ్గు ఉత్పత్తిలో సిఐఎల్ ఎంత అభివృద్ధి సాధించింది వెల్లడవుతుంది. బొగ్గు డిమాండ్ పెరిగినప్పుడల్లా



సిఐఎల్ బాగా పనిచేసింది. వార్షిక పెరుగుదల 6-7 శాతం సాధించింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో వివిధ పన్నుల పేర 44,07,581 కోట్లు కేంద్రానికి చెల్లించటమే కాకుండా 12,70,217 కోట్ల నికరలాభం గడించింది. దేశంలో సరళీకృత ఆర్థిక విధానాల అమలు, ప్రపంచ వాణిజ్య ఒప్పందం వలన ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ప్రారంభమైంది. 2014లో మోడీ నాయకత్వాన ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తుల అమ్మకాలు తీవ్రమైనాయి. అందులో భాగంగా బొగ్గు గనుల వేలం ప్రక్రియ ప్రారంభమైంది. ప్రభుత్వ బొగ్గు గనుల అవసరాలకు సరిపడా బొగ్గు ఉత్పత్తిచేస్తూ లాభాలలో ఉండగా, 2017-18 సంవత్సరంలో బొగ్గు కొరత ఏర్పడిందని మోడీ ప్రభుత్వ బొగ్గు గనులశాఖ ప్రకటించడం ఆశ్చర్యం కలిగించింది. బొగ్గుకొరత రీత్యా ఇదేసంవత్సరం 235 మిలియన్ టన్నుల విదేశీ బొగ్గు దిగుమతి చేసుకోవడం జరిగింది. బొగ్గు కొరతకు కోల్ ఇండియా లిమిటెడ్ కారణం కాదు. బొగ్గు వెలికితీసే ప్రభుత్వ సంస్థలకు మోడీ ప్రభుత్వ సహకారం అందకపోవడం, సిఐఎల్ కొత్త బొగ్గు గనులు కేటాయించమని కోరినా కేటాయించకపోవడం, ప్రైవేట్ విద్యుత్ సంస్థలకు కేటాయించిన బొగ్గుగనుల్లో ఆ సంస్థలు ఉద్దేశపూర్వకంగా నామమాత్రపు ఉత్పత్తి చేయడం విద్యుత్ కేంద్రాలు చెల్లించాల్సిన వేలాది కోట్ల బకాయిలు చెల్లించకపోవడం బొగ్గు కొరతకు కారణంగా ఉంది. ప్రభుత్వ సహకారంఉంది అంటే దేశంలో అపారంగా ఉన్న నిల్వలను కోల్ ఇండియా లిమిటెడ్ బయటకు తీసి కొరత అనే మాటకు ఆస్కారం లేకుండా చేసేది. బొగ్గు ఉత్పత్తి తగ్గేలా చేసి, బొగ్గు కొరత పేరుతో దేశ, విదేశీ ప్రైవేట్ సంస్థల ప్రయోజనం కోసం బొగ్గు కొనుగోలుకు ఎన్డీయేప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుంది. అనేక దేశాల్లో బొగ్గుధరలు చాలా ఎక్కువగా ఉన్నాయి. మనదేశ ధర కంటే 30 శాతం ఎక్కువ ధరకు దిగుమతి చేసుకుంటున్నాం. ఆస్ట్రేలియాలో 250శాతం ధర పెరిగింది. ఇండోనేషియా నుంచి భారతదేశం అత్యధికంగా బొగ్గు కొనుగోలు చేస్తున్నది. టన్నుధర 60డాలర్ల (రూ.4500) నుంచి 200 డాలర్లకు (15వేలకు) పెరిగింది. కేంద్రప్రభుత్వ సంస్థ ఎన్టీపిసి 8,308కోట్ల విలువచేసే 6.25 మిలియన్ టన్నుల బొగ్గును ఒకప్రైవేట్ ఎంటర్‌ప్రైజేస్ ద్వారా కొనుగోలు చేసింది. దీనికిముందు కూడా 5.75మిలియన్ టన్నుల బొగ్గును రూ. 8,422 కోట్లకు సరఫరా చేయడానికి అదే గ్రూపుతోనే ఒప్పందం చేసుకుంది. ఎన్టీపిసి మొత్తం 20వేల మిలియన్ టన్నుల కొనుగోలుకు సిద్ధమైంది. దిగుమతిచేసుకున్న బొగ్గు విలువ 9 బిలియన్ల డాలర్ల దాకా ఉంది. దేశంలో బొగ్గు తవ్వకాల్లో అనేక వివాదాలు చోటు చేసుకున్నాయి. 1993 నుంచి రెండు దశాబ్దాల కాలంలో బొగ్గుకలిగి ఉన్నప్రాంతాలను తప్పుగా కేటాయించడంపై కోల్గేట్ కుంభకోణం యూపిఏ2 ప్రభుత్వాన్ని తీవ్రసంక్షోభంలోకి నెట్టింది. ఆగస్టు 2012లో భారత కంట్రోలర్ ఆడిటర్ జనరల్ బొగ్గుబ్లాకుల ప్రైవేటీకరణ, ప్రభుత్వ కంపెనీలకు కేటాయింపులు పారదర్శకంగా లేని ఏకపక్ష విధంగా ఉన్నాయని కేంద్రప్రభుత్వంపై అభియోగాలు మోపింది. 2014లో సుప్రీంకోర్టు 218 బొగ్గు బ్లాకుల్లో 214 బ్లాకులు రద్దు చేయాలని ఆదేశించింది. ఇంకా అనేక ఒప్పందాలను రద్దుచేస్తూ తీర్పుఇచ్చింది. కేంద్రంబొగ్గు గనులప్రత్యేక కేటాయింపుల చట్టానికి, గనుల ఖనిజాల చట్టానికి సవరణలుచేసి దాన్ని ఆమోదింపచేసింది. ఆ విధంగా సుప్రీంకోర్టు తీర్పునువ్యతిరేకించింది. ప్రభుత్వమే బొగ్గు వెలికితీసి విక్రయిస్తే 33వేలకోట్లకన్నా ఎక్కువ లభిస్తుంది. ●

# గుంటూరు వార్త

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** సత్తెనపల్లి నియోజకవర్గంలో సోమవారం జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. వారితో పాటు నియోజకవర్గ నాయకులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య తదితరులు ఉన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన వేడుకలకు కన్నా లక్ష్మీ నారాయణ హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. రంగా కాలనీ, శిశుమందిర్ స్కూల్, వడ్డవల్లిలలో ఏర్పాటు చేసిన కృష్ణాష్టమి వేడుకల నిర్వాహకులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. వారి వెంట వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు ఉన్నారు.

## ప్రతి మహిళా ఆర్థిక స్వావలంబన సాధించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యం

**-మంత్రి నారా లోకేష్ సహకారంతో 100మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ**

**మంగళగిరి, ఆగస్టు 26,ప్రభాతవార్త :** మానవవనరులు,ఐటి,ఎలక్ట్రానిక్స్,ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి టౌన్,రూరల్ లో కుట్టుమిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న 100మంది మహిళలకు సోమవారం ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీచేశారు.టిడిపి కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ చేయడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమన్నారు.అందుకే స్త్రీశక్తిని ఏర్పాటుచేసి నియోజకవర్గ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు అందిస్తున్నారని పేర్కొన్నారు.మహిళా సంక్షేమం, భద్రతకు కూటమి ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.వైసీపీ పాలనలో మహిళలతోపాటు రాష్ట్రానికి భవిష్యత్తు లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి



తెలుగు మహిళలు కుట్టుమిషన్లు, సర్టిఫికేట్లు పంపిణీచేశారు.62వ బ్యాచ్‌లో 60రోజుల పాటు శిక్షణ పొందిన 100మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీచే శారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్‌కు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నారా లోకేష్‌కు ఎంతో రుణపడి ఉంటామని పేర్కొన్నారు.నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి మహిళా ఆర్థికస్వావ లంబన సాధించేలా చేసి లక్షాధికారిగా వింజమూరి ఆశాబాల,పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఊట్ల దుర్గా మల్లేశ్వరీ,మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు గడ్డిపాటి అపర్ణ,పట్టణ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి వాసా పద్మ,మండల తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి,నియోజకవర్గ తెలుగు మహిళా అధికార ప్రతినిధి యలమంచిలి పద్మజ,నియోజకవర్గ అంగన్‌వాడీ సెల్ కార్యదర్శి దివిలక్ష్మి,పట్టణ తెలుగు మహిళా కార్యదర్శి ఉడతా లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి - బాలగోకులం పోటీల్లో విజేతలకు బహుమతులు

గుంటూరు కల్చరల్,ఆగస్టు 26,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం శ్రీపద్మావతి కళ్యాణమండపం,ప్రాంగణ ప్రాంతాల్లో సంస్కార భారతి అధ్యక్షులు ఇండ్ల శ్రీధర్‌బాబు,బృందం ఆధ్వర్యంలో రెండురోజులపాటు నిర్వహిస్తున్న శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పోటీల్లో విజేతలైన వారికి బహుమతి ప్రధానసభ జరిగింది.ఆలయపాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,సామాజిక కార్యకర్తలు సురేష్‌కుమార్ జైన్,నరేంద్ర గౌతమ ,కోలార్ రేణుకాదేవి,సెయింట్




లారెన్స్ డైరెక్టర్ రవిబాబు,సంస్కారభారతి అధ్యక్షులు ఇండ్ల శ్రీధర్‌బాబు,ప్రొఫెసర్ సుధాకర్ తదితరులు పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు కోలాట బృంద నృత్య పోటీ,భాగవతం క్విజ్,వక్తృత్వ పోటీలు,చిత్ర లేఖనం,భగవద్గీత శ్లోకాల పోటీలు ఒకటి నుంచి కళాశాల వరకు నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలైన సుమారు 909మంది విద్యార్థిని,విద్యార్థులకు ఉదయం మరియు సాయంత్రం బహుమతులను అందించారు.తొలుత జ్యోతి ప్రజ్వలన అనంతరం అను డ్యాన్స్ అకాడమీ వారు అన్నమయ్య నృత్య రూపకం ఆబాల గోపాలాన్ని ఆకట్టుకుంది.చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలు జరిగాయి.

## ఇస్కాన్ దేవాలయంలో ఎమ్మెల్యే అరవింద్‌బాబు ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త :** పట్టణంలోని ఇస్కాన్ దేవాలయంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అరవింద్ బాబుకు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన వెంట కోటప్పకొండ ఆలయ ధర్మకర్త రామకృష్ణ కొండలరావు బహదూర్, పార్టీ సీనియర్ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్ తది తరులు ఉన్నారు. ఎమ్మెల్యే అరవింద్‌బాబు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. దేవాలయంలో భగవద్గీతను, శ్రీకృష్ణ పరమాత్ముని జీవిత విశేషాలను తెలియజేస్తూ నిర్వహించడం సంతోషమన్నారు. శ్రీకృష్ణుని మార్గం అందరికీ ఆదర్శనీయమన్నారు. ప్రపంచానికి ఆయన దార్శనికుడు అని తెలిపారు. ఇస్కాన్ నిర్వహణ అద్భుతంగా ఉందన్నారు.



ప్రజలను సన్మార్గంలో నడిపించేందుకు ఇస్కాన్ సభ్యులు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. వేడుకలను విజయవంతం చేస్తున్న భక్తులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అభినందనలు తెలిపారు.

## కుల ధూషణ నిందితులను అరెస్టుచేయాలి

**గుంటూరు విద్య,ఆగస్టు 26,ప్రభాతవార్త :** స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఏసుబాబు మాదిగను కొందరు వ్యక్తులు మొబైల్ ఫోన్ ద్వారా కులంపేరుతో తిట్టిన కేసులో ఇంతవరకు నిందితులను అరెస్టు చేయలేదని ఎఫ్ఐఆర్ నమోదై ఇప్పటికి 45రోజులు దాటినప్పటికి ఎలాంటి చర్యలు లేవని గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్‌కు,జిల్లా కలెక్టర్‌కు విడివిడిగా ఫిర్యాదు చేశామని ఏసుబాబు



మాదిగ పేర్కొన్నారు.సోమవారం ఏసుబాబు మాదిగ విలేకర్ల తో మాట్లాడారు.పాతగుంటూరు పోలీస్టేషన్‌కు వెళ్ళి కేసు విషయంపై పోలీసులతో మాట్లాడితే నిందితుల కొరకు వెదకుతున్నామని చెబుతున్నారని తెలిపారు.తక్షణం నిందితులను అరెస్టుచేసి నాకు రక్షణ కల్పించాలని ఎస్పీని కోరినట్లు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గా నాకే ఇలాంటి పరిస్థితి పోలీస్టేషన్‌లో ఎదురైతే ఇక సామాన్యుల కేసుల అంశంలో పరిస్థితి ఏమిటంటూ ఆయన వాపోయారు.

## కృష్ణా - ప్రకాశం జిల్లాల జట్ల మధ్య క్రికెట్ పోటీలు

**నరసరావుపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త :** పట్టణంలోని ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో సోమవారం అండర్-23 బాలుర విభాగంలో మల్టీ డే సెంటర్ జోన్ అంతర్‌జిల్లాల క్రికెట్ పోటీలను సోమవారం నిర్వహించారు. కృష్ణా జిల్లా జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 72 ఓవర్లకు 229 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. కార్తికేయ 97 పరుగులు చేశారు. ప్రకాశం జిల్లా జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 47 ఓవర్లకు 210 పరుగులకు ఆలౌట్ అయ్యింది. అఖిల్ 54 పరుగులు చేశారు. కృష్ణా జిల్లా జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 85 ఓవర్లకు 284 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. ఆ జట్టులో సాయి 149 పరుగులు చేశారు. ప్రకాశం జిల్లా జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 57 ఓవర్లకు 252 పరుగులు చేసింది. వివరాలను గ్రౌండ్ ఇన్‌ఛార్జి సీతాపతిరావు తెలియజేశారు.

## ఆకట్టుకున్న యువ కళాకారుల శాస్త్రీయ గాత్ర సంగీత కచేరీలు

**గుంటూరు కల్చరల్,ఆగస్టు 26,ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజ కళావేదికగా భారత్ వికాస్ పరిషత్ గుంటూరు శాఖ అధ్యక్షులు చలమయ్య ఆధ్వర్యంలో కృష్ణాష్టమి సందర్భంగా యువ కళాకారులతో శాస్త్రీయ సంగీత కచేరి కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం కార్యదర్శి వల్లూరి కృష్ణకిషోర్ పాల్గొన్నారు.కళాకారులు కుమారి సంపూర్ణలక్ష్మి,ఎం.సరయు శ్రీమాలోక్స్,శ్రీకర్,బి.బృంద,కె.లలిత రాజ్యలక్ష్మి,లక్షణ్యాన్జని,రోహిత తమ గాత్ర కచేరిలో అనేక వాగ్గేయకార కీర్తనలను అద్భుతంగా ఆలాపించి సంగీతాభిమానులను అలరించారు.వీరికి వయోలిన్‌పై పి.జయతి,మృదంగంపై సిహెచ్ సూర్య చక్కటి వాద్య సహకారాన్ని అందించారు.కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి రాజశేఖర్,కోశాధికారి కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కళాకారులను,అతిథులను సత్కరించారు.

## అగ్ని ప్రమాదంలో 9గృహాలు దగ్ధం

**- రూ.1.85 నగదు,సుమారు 5లక్షల ఆస్థినష్టం**
**- బాధితులను పరామర్శించిన కలెక్టర్ వెంకట మురళి,ఎమ్మెల్యే నరేంద్ర వర్మ**

**కర్లపాలెం,ఆగస్టు26,ప్రభాతవార్త:** కర్లపాలెం పంచాయితీ పరిధిలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో 9పూరి గుడిసెలె పూర్తిగా దగ్ధమయ్యాయి.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మొదట ప్రమాదం జరిగిందని అనంతరం పూరి గుడిసెలు అన్ని ఒకదానితో ఒకటి ఆనుకొని ఉండటంతో మొత్తం తొమ్మిది గుడిసెలు అగ్నికి ఆహుతి అయ్యాయి.దాదాపుగా 5లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు ఈ ప్రమాదంలో ఈగ కల్పన, కొమరగిరి శివయ్య చౌటూరి కోటేశ్వర్మ,తుపాకుల తిరుమలేశ్వరరావు, గంధం వెంకటేశ్వరమ్మ, నక్క సుబ్బారావు,ఈగ పెద్దియ్య,కోనేటి పోతురాజుకు చెందిన పూరి గుడిసెలు పూర్తిగా ఖాళీ బూడిదయ్యాయి.ఈ తొమ్మిది గుడిసెలల్లో దాదాపుగా రూ.2లక్షల మేర నగదు దగ్ధమైంది.ప్రమాదం జరిగిన సమయంలో బాధితులంతా కూలీ పనులకు వెళ్లడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ప్రమాదం విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వెంకట మురళి బాధితులను పరామర్శించారు.ప్రభుత్వం తరపున వారికీ 25కేజీల బియ్యం,కేజి కందిపప్పు,ఐదువేల నగదును అందజేశారు.కాలిపోయిన



బాధితలక ఆర్థిక సహాయం అందజేస్తున్న కలెక్టర్ వెంకట మురళి

ఎస్టీ గృహాల వారికీ అన్ని సదుపాయాలతో త్వరలో పక్కా ఇల్లు నిర్మిస్తామని అన్నారు.ఈ విషయాన్ని వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి 40వేల రూపాయలు వచ్చే విధంగా ఆర్థిక సహాయం అందిస్తామని ప్రభుత్వం తరపున నాలుగు లక్షల రూపాయలతో మౌలిక సదుపాయాలతో కూడిన పక్కా ఇల్లు నిర్మించి అందచేస్తామని బాధిత కుటుంబాలకు హామి ఇచ్చారు.కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ బి సుబ్బారావు,కర్లపాలెం ఎమ్మార్వో వెంకటరత్నం,ఎస్ఐ రవీంద్ర ఉన్నారు.వీరు కూడా బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఇంకా టిడిపి నాయకులు జెడ్పిటిసి వేణుగోపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు భూపతిరావు,నక్కల వెంకటస్వామి,బాజీ,వసంత రెడ్డి,మాడ శ్రీనివాసరావు,చిలక,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మదర్‌థెరిస్సా జీవితం అందరికీ ఆదర్శం : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త :** మదర్‌థెరిస్సా జీవితం అందరికీ ఆదర్శమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మదర్‌థెరిస్సా 114వ జయంతి వేడుకలను విగ్రహ నిర్మాణ కమిటీ



ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబుతో పాటు ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగోతు ప్రకాష్, డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, ప్రముఖులు మిట్టపల్లి రమేష్, కొట్టా కిరణ్, రాయల శ్రీనివాసరావు, అలెగ్జాండర్ సుధాకర్, నార్ల మారుతీబాబు, రవి, గోదా రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించామన్నారు. యుగోస్లేవియా దేశం నుండి ఇండియాకు వచ్చి అనాథలకు, వృద్ధులకు సేవలందించడం జరిగిందన్నారు. మదర్‌థెరిస్సా సేవలకు నోబెల్ అవార్డుతో పాటు అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రభుత్వం ఇచ్చిందన్నారు. వారి మార్గంలోనే సిఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. డాక్టర్ నాగోతు ప్రకాష్ ఆధ్వర్యంలో 200 మందికి పైగా అల్పాహారం అందించడం జరిగిందన్నారు. అదే విధంగా గర్భిణీలకు, బాలింతలకు పండ్లు పంపిణీ చేయడం సేవా కార్యక్రమాలను నిర్వహించామని కమిటీ సభ్యులు తెలియజేశారు.

## వెన్నముద్దల వేణుగోపాల స్వామిని దర్శించుకున్న ఎస్పీ

**యడ్లపాడు, అగస్టు 26, ప్రభాతవార్త :** చారిత్రక ప్రదేశం కొండవీడు కొండల సమీపంలోని చెంఘీస్కాన్‌పేట గ్రామం లో వేంచేసి యున్న పురాతన శ్రీ వెన్నముద్దల వేణుగోపాల స్వామి వారిని సోమవారం పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అలయ అర్చకులు పర్చూరి సత్యనారాయణ చార్యులు, ఇవో చెన్నుపల్లి శివయ్య, రూరల్ సిఐ సుబ్బనాయుడు, ఎస్సై వి బాలకృష్ణ, ధర్మకర్తలు స్వాగతం పలికారు. దేవాలయంలో జరుగుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలయ విశిష్టతలగురించి అలయ



వెన్నముద్దల వేణుగోపాల స్వామి దేవాలయంకు విచ్చేసిన ఎస్పీ కె శ్రీనివాసరావు

అర్చకులు పర్చూరి సత్యనారాయణ చార్యులు ఎస్పీకి వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీ నవనీత బాలకృష్ణ స్వామిని దర్శించుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంప్లిసిట్

**-ఫోర్టు పోలియో మేనేజర్ ఉమేస్ ఉమేష్**

**గుంటూరు విద్య,ఆగస్టు 26,ప్రభాతవార్త :** అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఇంప్లిసిట్ కీటకనాశని తయారు చేయడం జరిగిందని ఫోర్ట్ పోలియో మేనేజర్ ఉమేస్ ఉమేష్ స్పష్టం చేశారు.గుంటూరులోని రాయల్ పార్కు నందు వ్యవసాయ ఉత్పత్తుల్లో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ బహుళజాతి సంస్థ పారిజాత్ ఇండస్ట్రీఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం సిట్ పురుగు మందును మార్కెట్లోకి విడుదల చేయటం జరిగింది. ఫోర్ట్ఫోలియో మేనేజర్ ఉమెస్ ఉమేష్ మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసిన ఇంప్లిసిట్




కీటక నాశిని పంటలపై సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సౌత్ మార్కెటింగ్ హెడ్ మధుసూదన్‌రావు,బిజినెస్ యూనిట్ లీడర్ రమణారెడ్డి,జోనల్ మార్కెటింగ్ మేనేజర్ బార్గవ్,రీజనల్ మార్కెటింగ్ మేనేజర్ భార్గవ్, రీజనల్ హెడ్ శ్రీకాంత్,బిజినెస్ సేల్స్ టీం తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ మైండ్స్ విజయోత్సవ ర్యాలీ

**గుంటూరు విద్య,ఆగస్టు 26,ప్రభాతవార్త :** ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్స్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సిఎంఏ ఫైనల్ పరీక్షా ఫలితాల్లో ప్రముఖ విద్యాసంస్థ మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఆలిండియా 1,3,8ర్యాంకులు, సీఎంఏ ఇంటర్ ఫలితాల్లో ఆలిండియా 3,9ర్యాంకులు సాధించి చరిత్ర సృష్టించారు.ఈ విజయంతో మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థ కామర్స్ కోర్సుల ఫలితాల్లో మరో మారు నెం.1 స్థానాన్ని పదిలం చేసుకుందని మాస్టర్ మైండ్స్ క్యాంపస్ ఇన్‌చార్జీ వై.శ్రీనివాసరావు పాత్రికేయ మిత్రులకు తెలిపారు. ఈ సందర్భంగా మాస్టర్‌మైండ్స్ అధ్యాపకేతర సిబ్బంది అందరూ కళాశాల ప్రాంగణంల నుంచి బైక్ ర్యాలీతో బయలుదేరి శంకర్ విలాస్,లాడ్జిసెంటర్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాల ముందు ఆనందోత్సా హాలతో బాణాసంచా కాల్చి,మిఠాయిలు పంచుకున్నారు. విజయసాధనకు కారణభూతులైన అధ్యాపకులను,అధ్యాపకేతర సిబ్బందిని,కష్టపడి చదువుకొన్న విద్యార్థిని,విద్యార్థులను తల్లిదండ్రులను మాస్టర్‌మైండ్స్ యాజమాన్యం అభినందించారు.




## వాగ్దేవి కళాశాల విద్యార్థుల ప్రతిభ

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ మీట్‌లో వాగ్దేవి కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. సోమవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఒగూరి నాగేశ్వరరావు, డైరెక్టర్లు కపలవాయి రాజేంద్రప్రసాద్, పాశం కృష్ణారావు, రామకోటేశ్వరరావు, పి.డి. ఆంజనేయులు తదితరులు అభినందించారు. వారు మాట్లాడుతూ అండర్-18 బాలికల విభాగంలో తిరుపతమ్మ, కె.శ్రీనిధి, ఎ.బాలప్రసన్న, కె.టోనీగౌరీ, ఎస్.వినీల లు రన్నింగ్, లాంగ్‌జంప్‌లలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారన్నారు. అదే విధంగా అండర్-18 బాలుర విభాగంలో శంకర్, జి.సాయికాశీ, బి.వెంకటేశ్వర్లు, మారుతీ, పి.అఖిల్, వెంకటవీరనానిలు 5కె వాక్, వెయ్యి మీటర్ల రన్నింగ్, లాంగ్‌జంప్, షాట్‌పుట్‌లలో ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారని వారు వివరించారు. అదే విధంగా అండర్-20 బాలుర విభాగంలో పి.భానుప్రకాష్, కె.ప్రతాప్‌లు ట్రిబుల్ జంప్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు తెలియజేశారు.



## శ్రీమేధలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**గుంటూరు విద్య,ఆగస్టు 26,ప్రభాతవార్త :** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శ్రీమేధ బ్రాడీపేట క్యాంపస్‌లో అంగరంగ వైభవంగా విద్యార్థుల కోలాహలం మధ్య నిర్వహించారు.సంస్థ డైరెక్టర్ అన్నా నందకిషోర్ ముందుగా శ్రీకృష్ణుని చిత్రపటానికి పూజలు చేసి క్యాంపస్ ముందు ఏర్పాటు చేసిన ఉట్టికొట్టు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధర్మం వృద్ధి చెందినప్పుడు ధర్మసంస్థాపన కొరకు దాల్చిన అవతారమే శ్రీకృష్ణ పరమాత్ముడన్నారు.భగవద్గీత ద్వారా,సామాన్య జీవితాన్ని ఎలా జీవించాలో ధర్మం ఎలా పాటించాలో,సంక్లిష్ట పరిస్థితుల్లో సరైన నిర్ణయాలు తీసుకోవడానికి కావలసిన ధైర్యాన్ని బోధించారన్నారు.అనంతరం విద్యార్థులు ఉట్టి కొట్టు కార్యక్రమాన్ని ఆనందోత్సా హాలతో జరుపుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు,శ్రీమేధ సిబ్బంది పాల్గొన్నారు.



## నిలిపేసిన బ్రిడ్జిని పునఃరుద్ధించాలి

**బాపట్ల,ఆగస్టు26,ప్రభాతవార్త:** బాపట్ల పట్టణాన్ని రైలు పేటను కలుపుతూ కొన్ని దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని మధ్యలో నిలిపేశారు.ఈ ప్రాంత ప్రజలు పట్టణానికి రావాలంటే అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు.స్థానిక రైల్వే స్టేషన్‌లో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన మూడవ రైల్వే లైను వలన రెండు సంవత్సరాల క్రితం ప్రస్తుతం ఉన్న రైల్వే ఫుట్ బ్రిడ్జిని నిర్మాణ పనుల నిమిత్తం తొలగించారు.దానిని తిరిగి మరలా పున:రుద్ధించి సాంకేతిక కారణాలతో నిలుపుదల చేయటం జరిగింది.ప్రస్తుతం రైలుపేట వాసులు పట్టణ ప్రాంతానికి రావాలంటే అనేక ఇబ్బందులకు గురౌతున్నారు.బాపట్ల పట్టణం నుంచి రైలుపేట వెళ్ళేందుకు ఫుట్ పాత్ ఓవర్ బ్రిడ్జిని కొన్ని దశాబ్దాల క్రితమే నిర్మించారు.కాలి బాటన వెళ్ళేవారికి ఎంతో ఉపయోగకరంగా ఉండేది.మూడవ రైల్వేలైను ఏర్పాటుతో ఉన్న బ్రిడ్జిని తొలగించి మరల కొంతమేరకు పున:రుద్ధించారు.సుమారు 20వేల జనాభా ఉన్న రైలుపేట వాసులు ఈ రైల్వే ఫుట్ బ్రిడ్జి ఆదారంగానే పట్టణ ప్రాంతానికి చేరుకుంటారు.ఈ బ్రిడ్జి లేకపోవడం వలన పట్టాలు దాటుతూ పట్టణ ప్రాంతానికి వెళాల్సి వుంటుందని తరచూ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైల్వే స్టేషన్ ప్రాంతంలో గూడ్స్ రైలు ఆపిఉంటే కొన్ని గంటల తరబడి ప్రజలు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.చుటూ తిరిగి వెళ్లాలంటే ఇబ్బందులు పడే జనం అక్కడే పడిగాపులు కాస్తూ పట్టాలు దాటుకుంటూ పట్టణంలోకి వెళుతున్నారు.ఈ విషయంపై రైలుపేట స్థానికులు రైల్వేశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితంలేదు.స్థలంలో నిలిపేసిన రైల్వే ఫుట్ బ్రిడ్జిని వెంటనే పూర్తి చేస్తామని రైల్వే అధికారులు హామిఇచ్చిన ఇంత వరకు నెరవేర్చకపోవడంతో అధికారులు స్పందించి రైల్వే ఫుట్ బ్రిడ్జిని త్వరితగతిన నిర్మించాలని రైలుపేట వాసులు కోరుతున్నారు.





MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/01 8:25 AM Page 1



# అగ్ని ప్రమాధ బాధితులకు పక్కా గృహాలు నిర్మిస్తాం: కలెక్టర్

**బాపట్ల, ఆగస్టు26, ప్రభాతవార్త:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైపోయిన గృహాల బాధితులకు పక్కా గృహాలు నిర్మిస్తామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల జిల్లా కర్లపాలెం మండలంలో లంక కాలువ కట్టమీద ఉన్న తొమ్మిది ఎస్టీ గృహాలు విద్యుత్ షార్టు సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమై పోయాయి.



అగ్నిప్రమాధ బాధితులకు నిత్యవసర సరుకులు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ వెంకట మురళి

విషయం తెలుసుకున్న బాపట్ల జిల్లా కలెక్టర్ సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాదితులకు త్వరలో అన్ని సదుపాయాలతో కూడిన పక్కాల గృహాలను నిర్మిస్తామన్నారు. ప్రమాదానికి గల కారణాలను బాధితులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యుత్ ప్రమాదం జరిగిన సమయంలో గృహాలలో బాధితులు లేకపోవడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు. నష్టపోయిన అగ్ని ప్రమాద బాధితులకు నిత్యవసర వస్తువులు, భోజనం అందించారు. ప్రతి కుటుంబానికి రూ. 5వేల రూపాయల చొప్పున అందజేశారు. ప్రమాధ జరిగిన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి ఒక్కొక్క కుటుంబానికి రూ. 40వేల ఆర్ధిక సహాయం అందేవిదంగా కృషిచేస్తామన్నారు. అదే విధంగా ప్రభుత్వం తరుపున అన్ని మౌళిక సదు పాయాలతో కూడిన రూ. 4లక్షల వ్యయంతో పక్కా గృహాలు నిర్మించి అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జెసి బి సుబ్బారావు, కర్లపాలెం ఎమ్మార్వో వెంకటరత్నం, ఎస్ఐ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను ప్రభుత్వం తరపున అన్ని విదాల ఆదుకుంటాం:ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

కర్లపాలెం, ఆగస్టు26, ప్రభాతవార్త: కూలి చేసుకునే నిరుపేదల గుడిసెలు అగ్నికి ఆహుతి అవటం తన గుండెను పిండి వేసిందని బాధితులకు అన్ని విధాలుగా సహాయం చేయటానికి నేను ముందు ఉంటానని బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు హామి ఇచ్చారు. కర్లపాలెం పంచాయితీ లంక కాలువ కట్టపై ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల 9పూరి గుడిసెలు దగ్ధమైన విషయం తెలుసుకొని వెంటనే ఆయన బాధితులను పరామర్శి ంచారు. వేగేశన ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున ఒక్కొక్కరికి రూ. 10వేలు అందజేశారు. ప్రభుత్వం తరపున బాధితులందరికీ పక్కా గృహాలు నిర్మించేలాగా చర్యలు తీసు కుంటానని ఆయన హామీ ఇచ్చారు. బాధితులంతా గుడిసెల్లో లేకుండా కూలికి వెళ్ళటం వలన ప్రాణహాని జరగలేదని దానికి అందరం అదృష్టవంతులు అన్నారు. బాధితులకు టిడిపి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని దాతలు కూడా ముందుకు వచ్చి బాధితులను ఆదుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఆయన వెంట జెడ్పిటిసి వేణుగోపాల్ రెడ్డి మండల అధ్యక్షులు భూపతి రావు, పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి నాయకులు వసంత రెడ్డి బుల్లియ్య, మాడ శ్రీనివాసరావు, కట్ట సుజాత, మాజీ ఎంపిటిసీ షేక్ బాజీ ఉన్నారు.



బాధితులకు ఆర్ధిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

# రుక్మిణీ సమేత పాండురంగ స్వామి దేవాలయంలో కృష్ణాష్టమీ వేడుకలు

బాపట్ల, ఆగస్టు26, ప్రభాతవార్త: పట్టణంలోని చీల్‌రోడులో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణీ సమేత పాండురంగస్వామి దేవాలయంలో కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రొంపిచర్ల కేశవాచార్యులు మాట్లాడుతూ దేవాలయంలో ఉదయం గణపతి పూజ, పుణ్యాహావచన, పంచామృతాలకు ఆవాహన, స్వామి వారకి విశేష పంచామృత స్నాప్రాకార్యక్రమాలను నిర్వహించామన్నారు. స్వామివారికి విశేష అంకరణ స్వామివారికి సహాస్రనామ పూజా కార్యక్రమం అనంతరం నైవేద్యం నీరాజనం మంత్రపుష్పాలు కార్యక్రమాలను చేపట్టామన్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వినియోగ నిర్వహించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.



# మధర్‌థెరిస్సా అందించిన సేవలు మరువలేనివి

**అమరావతి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** కుష్ఠురోగులకు, అనాధలకు, వృద్ధులకు, పేదలకు, మరణ శయ్యపై ఉన్నవారికి సేవలు అందించిన మదర్ తెరిసాను ఆదర్శంగా తీసుకోవాలని బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలోని జనచైతన్య సమితి నైపుణ్యా శిక్షణ కేంద్రంలో మానవతావాది, నోబెల్ బహుమతి గ్రహీత, భారతరత్న మదర్‌తెరిసా 114వ జయంతిని సోమవారం జనచైతన్య సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ నువ్వు ఇతరుల లోపాలను ఎతగడం ప్రారంభిస్తే ఎవరిని ప్రేమించలేవని సాటి చెప్పిన మదర్ తెరిసాను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జన చైతన్యసమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు మాట్లాడుతూ శాంతి, సహనం, ప్రేమకు ప్రతిరూపం మదర్ తెరిసా అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనీల్‌కుమార్, సంస్థ ప్రతినిధులు షేక్.లియాకత్ ఆలీ, గంజిమాల విజయ్‌బాబు, గోవిందు, గోపి తదితరులు పాల్గొన్నారు. ముందుగా మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



మదర్‌తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# కృష్ణానదిలో పోకిరిల వీరంగం

**అమరావతి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలో శ్రీ అమరలింగేశ్వరస్వామి వేంచేసియున్న ప్రదేశమైన కృష్ణానది పరివాహక ప్రాంతంలో స్నానాల ఘాట్ వద్ద పోకిరీలు వీరంగం చేశారని భక్తులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు పుణ్యస్నానం ఆచరించే ఘాట్ల వద్ద పోకిరీలు ఈతకొడుతూ పెద్దపెద్దగా కేకలు వేస్తున్నారని భక్తులు తెలిపారు. ప్రమాదం పొంచి ఉన్న ఆ విధంగా నదిలో ఈతలేంటి అని ప్రశ్నిస్తున్నారు.



# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాలిక భౌతికకాయానికి నివాళులు అర్పించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగష్టు26, ప్రభాతవార్త:** మండలంలోని మద్దిరాల-పోతవరం రోడ్డులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మద్దిరాల గ్రామానికి చెందిన షేక్ అసీఫా అనే బాలిక (9) మృతిచెందింది. వివరాలు ఇలా ఉన్నాయి. ద్విచక్రవాహనంపై తండ్రి సుభానితో కలసి వెళుతున్న సమయంలో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనం ఈ వాహనాన్ని ఢి కొట్టింది. అదే సమయంలో ఈ వాహనాల ప్రక్కగా వెళుతున్న గ్రానైట్ లారీకింద వాహనంపై ఉన్న బాలిక పడి అక్కడికక్కడే మృతిచెందింది. కాగా విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, స్థానిక శాసనసభ్యులు సోమవారం ఉదయం మద్దిరాల గ్రామానికి వెళ్లి ఆసీఫా భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితోపాటు టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్‌లు పాల్గొని నివాళులు అర్పించారు.



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాలిక భౌతికకాయానికి నివాళులు అర్పిస్తున్న ప్రత్తిపాటి

# కృష్ణ భగవానుని మార్గం ఆచరణీయం: ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

పొన్నూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త: శ్రీకృష్ణ భగవానుడు సూచించిన మార్గం ప్రతి ఒక్కరికి అనుసరణీయం, ఆచరణీయమని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. నిడుబ్రోలు 8వ వార్డులో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఆయన పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. హిందూ ఇతిహాసాలలో శ్రీమహావిష్ణువు ఎనిమిదవ అవతారమే శ్రీకృష్ణుడిదన్నారు. శ్రీకృష్ణుని జన్మదినాన్నే కృష్ణాష్టమి అని, గోకులాష్టమి అని అంటూ ఉంటారన్నారు. కృష్ణాష్టమి నాడు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి, సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారని చెప్పారు. శ్రీకృష్ణాష్టమినాడు స్వామివారిని పూజిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసమన్నారు. ఎమ్మెల్యే ప్రతి ఒక్కరికి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణుడి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే వేడుకలో ఆయన పాల్గొన్నారు. స్వయంగా ఉట్టికొట్టి భక్తుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో జాగర్లమూడి సుధీర్, సుఖవాసి సుధీర్‌చంద్, మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూ రావు, తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలశెట్టికి జాతీయ సేవా పురస్కారం

**పొన్నూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్ చేస్తున్న సేవలకు గుర్తింపుగా డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జాతీయ సేవా పురస్కారం దక్కింది. విజయవాడకు చెందిన మదర్ సర్వీసెస్ సొసైటీ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా జాతీయసేవా పురస్కారం సంస్థ అధ్యక్షుడు మల్లాది ప్రసాదరావు చేతుల మీదుగా అందుకున్నారు. పురస్కారం అందుకున్న తిరుమలశెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ నాకు పురస్కారం లభించిందంటే తనకు తోడ్పాటునందించిన ప్రతి ఒక్కరి కృషి వల్లేనని చెప్పారు. అన్నదాన శిబిరాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరి సహకారం వల్లే సాధ్యమైందన్నారు.



తిరుమలశెట్టికి పురస్కారం అందజేస్తున్న మదర్ సర్వీసెస్ సొసైటీ నిర్వాహకులు

# ఆరోగ్యవంతమైన సమాజం కొరకు కృషి చేద్దాం : ఎస్ఐ

**కర్లపాలెం, ఆగస్టు26, ప్రభాతవార్త:** ఆరోగ్యవంతమైన సమాజం కొరకు కృషి చేద్దామని కర్లపాలెం ఎస్ఐ రవీంద్ర అన్నారు. మధర్ ధెరిసా జయంతి సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు మధర్ ధెరిసా చిత్రపటానికి పూలమాలు వేశారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం శాఖ వారు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో శాంతియుతమైన సమాజం కొరకు అందరూ కలిసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ ఈ పోలీస్‌రావు, ఎం పరమ, డి ధనుంజయ్, బి. రాజేష్, వి వెంకట్నాధ్ పాల్గొన్నారు.



మధర్ ధెరిసా చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎస్ఐ, రెడ్‌క్రాస్ సభ్యులు

# శ్రీకృష్ణ ఆలయంలోఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**అమరావతి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** శ్రీకృష్ణాష్టమి సందర్భంగా అమరావతి మండలం లేమల్లె గ్రామంలో శ్రీకృష్ణ ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పాల్గొని పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యువత ఉత్సాహంగా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.



# మోడరన్ గ్రీన్‌వ్యాలీ పాఠశాలయందు ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

చిలకలూరిపేట, ఆగష్టు26, ప్రభాతవార్త: పట్టణంలోని మోడరన్ గ్రీన్‌వ్యాలీ స్కూల్‌నందు కృష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.



అదేవిధంగా ఎల్లోడే వేడుకలను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఉట్టికొట్టి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎల్లోడే సందర్భాన్ని పురస్కరించుకొని చిన్నారులు పసుపురంగు బెలూన్‌లు, పసుపురంగు దుస్తులు ధరించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మోడరన్ విద్యాసంస్థల అధినేత చేబ్రోలు మహేష్, డైరక్టర్ ఉదయ్‌కుమార్, ప్రిన్సిపల్ హేమలతాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేటి నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

**పొన్నూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** శ్రీ సహస్రలింగేశ్వర స్వామి, శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ స్వర్ణ వేంకటేవ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమవుతాయని కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో సోమవారం అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ ఉత్సవాలు ఈ నెల 31వ తేదీ వరకు జరుగుతాయన్నారు. 27వ తేదీ ఉదయం పెండి ్లకుమారుని చేయడం, సాయంత్రం విష్వక్సేనారాధన, పుణ్యాహము, వాస్తుహోమము తదితర కార్యక్రమాలతో ధ్వజారోహణము జరుగుతుందన్నారు. 28వ తేదీ రాత్రి 7గంటలకు స్వామివార్ల కళ్యాణోత్సవము జరుగుతుందన్నారు. 29వ తేదీన ఉదయం స్వామివారి గరుడోత్సవం రాత్రికి స్వామివారి రథోత్సవము జరుగుతుందన్నారు. 30వ తేదీన ఉదయం వసంతోత్సవము, చక్రస్నానము, పూర్ణాహుతి కార్యక్ర మాలు, రాత్రి సహస్రదీపా లంకరణ, పవళింపు సేవ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 31వ తేదీన ఉదయం 9గంటలకు పుష్పయాగము, రాత్రి శ్రీ స్వామివార్ల తెప్పోత్సోవము జరుగుతుందన్నారు. 28వ తేదీ కళ్యాణోత్సవంలో పాల్గొనే భక్తులు 1516/-చెల్లించి రశీదు పొందాలని కోరారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కరుణా కటాక్షాలను పొందాలని కోరారు. ఇప్పటికే ఉత్సవాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి చెప్పారు.



# రవితేజకు జాతీయస్థాయిలో 11వ ర్యాంకు

**పొన్నూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఉంటే విద్యార్థులు ఎంతటి కష్టసాధ్యమైన పనినైనా సునాయాసంగా సాధిస్తారని చెప్పడానికి పట్టణానికి చెందిన చందు శ్రీనివాసరావు-కామాక్షి దంపతుల కుమారుడు చందు రవితేజ నిదర్శనమని పలువురు కొనియాడారు. భారతదేశ ప్రతిష్టాత్మక కంపెనీ సెక్రటరీ కోర్సులో మొత్తం రెండు దశలుంటాయి. మొదటి దశ సీఎస్ ఎగ్జిక్యూటివ్ కాగా రెండవది సిఎస్ ప్రొఫెషనల్. ఈ నెల 25వ తేదీన సీఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూ సిలబస్‌కు 16ర్యాంకులను ప్రకటించారు. అందులో చందు రవితేజ 11వ ర్యాంకు సాధిం చారు. ప్రతి ఏటా అతి తక్కువ మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించే ఈ పరీక్షల్లో రవితేజకు ఆల్‌ఇండియా 11వ ర్యాంకు రావడం గర్వకారణమన్నారు. ప్రకటించిన 16ర్యాంకుల్లో 14మంది ఉత్తర భారతదేశానికి చెందిన వారు కాగా, దక్షిణ భారతదేశం మొత్తంలో రెండవ వాడిగానూ, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఏకైక ర్యాంకరుగా రవితేజ నిలిచాడు. గతంలో సీఎంఎ ఇంటర్‌లో ఆల్ ఇండియా 31వ ర్యాంకు సాధించాడు. రవితేజ చదువు లోనే కాక చిన్నతనం నుంచి కూచిపూడి నృత్యంలో విశేషంగా రాణించి పలువురి మన్ననలు అందుకున్నాడు. ఎన్నో అవార్డులను, రివార్డులను సొంతం చేసుకున్నాడు. ఈ సందర్భంగా రవితేజను పట్టణ ప్రముఖులు, బంధువులు, స్నేహితులు అభినందించారు.



# లీగల్‌సెల్‌కు వట్టికూటి చేస్తున్న సేవలు మరవలేనివి : ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

**పొన్నూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్‌కు న్యాయవాది వట్టికూటి లీలాప్రసాద్ చేస్తున్న సేవలను మరువలేమని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక సాక్షి శ్రీ భావనారాయణ స్వామి దేవాలయం సమీపంలో న్యాయవాది వట్టికూటి లీలాప్రసాద్ నూతన కార్యాలయ పూజాకార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్రకుమార్ పాల్గొన్నారు. ఇక్కడ కార్యాలయాన్ని ప్రారంభించడం ద్వారా అవసరార్థులందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. కార్యాలయ ప్రారంభానికి సంబంధించిన నిర్వహించిన పూజా కార్యక్రమంలో వట్టికూటి లీలాప్రసాద్ దంపతులతో కలిసి నరే ంద్రకుమార్ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లీలాప్రసాద్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మొవ్వా వెంకటకృష్ణ, షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, వివేకా విద్యాసంస్థల డైరెక్టర్ ఉప్పల సుకుమార్‌బాబు, షేక్ యాసిన్‌బాబా తదితరులున్నారు.



# మండలంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**రెంటచింతల, ఆగస్టు 26 ప్రభాతవార్త:** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని సోమవారం ముద్దులొలికే చిన్నారులతో గోకులం కార్యక్రమం నిర్వహించారు. తలపై నెమలి పింఛం, చేతిలో పిల్లన గ్రోవి, మరో చేతిలో వెన్న ముద్దలతో చిన్ని కృష్ణుల విహారం సాక్ష్యాత్తు రేపల్లెను తలపించింది. మండలంలో పాఠశాలల ఆధ్వర్యాన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. శ్రీకృష్ణ జన్మా ష్టమి రోజున కృష్ణుడు ఇంట్లోకి రావాలని కోరు తూ వాకిట్లో బియ్యపు పిండి లేదా ముగ్గుతో బాల గోపాలుడు పాదాలను తీర్చిదిద్దడ ంతో పండుగ వాతావ రణం నెల కొంది. గుమ్మాలకు మామిడాకుల తోరణాలు కట్టి కృష్ణుని విగ్రహానికి చందనం, కుంకుమలతో తిలకం దిద్దారు. హిందూ ఇతిహాసాల ప్రకారం శ్రీ మహా విష్ణువు ఎనిమిదవ అవతారం శ్రీకృష్ణ అవతారంగా బావించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషదారణలు ధరించి కోలాటం ఆడారు. విద్యార్థులు ఉట్టికొట్టడం పలువురిని ఆకర్షించింది. పాఠశాలలో ఒక పండుగ వాతావరణం కనిపిం చింది. ఉత్సవాలు కోసం శ్రీరామకృష్ణా సేవా మందిరంలో ప్రత్యేక మండపాలు అలంకరణ చేశారు. పలు గ్రామాల్లో తొలుత ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి వేడుకలు తిలకించాలని పిలుపునిచ్చారు. బాలబాలికలు శ్రీకృష్ణ, రాధా దేవి వేషధారణలతో ఉత్సాహంగా పాల్గొని ఉట్ల సంబరం నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి పర్వ దినం విశిష్టతను తెలిపే కోలాటాలు, ఉట్ల ఉత్సవం ఆహుతులను ఆకట్టుకుంది.





# వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**పిడుగురాళ్ల, ఆగస్టు 26 ప్రభాతవార్త:** పిడుగురాళ్ల పట్టణంలో సోమవారం త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యాన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని మాచర్ల రోడ్డులో గల టీటీడీ కల్యాణ మండపంలో శ్రీకృష్ణుని ప్రతిమను ఉంచి పూజలు జరిపారు. అనంతరం భారీ ఊరేగింపు జరిపారు. రైల్వేస్టేషన్ రేఓడ్డు, వాసవీ నగర్, ఎల్లారావు బజారు, గాంధీనగర్, జానపాడు రోడ్డు మీదుగా మెయిన్ సెంటర్ వరకు ఈ ఊరేగింపు సాగింది. గుంటూరు, విజయవాడ, ఒంగోలు, చిలకలూరిపేట, దర్శితోపాటు పట్టణానికి చెందిన అనేక మంది ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జంగా కోటయ్య, త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక పిడుగరాళ్ల కమిటి అధ్యక్షుడు కటికం సైదారావు, అరుణ, కోటేశ్వరరావు, నారాయణమ్మ, గోపి, శ్రీను, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో కృష్ణాష్టమి

కారంపూడి, ఆగస్టు 26 ప్రభాతవార్త: మండలంలో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. గ్రామాల్లో శ్రీకృష్ణుని వేషధారణలో పిల్లలను ముస్తాబు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. కారంపూడిలోని గాంధీబొమ్మ సెంటర్లో ఉట్టికొట్టే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో యాదవ సామాజిక వర్గం పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో కూడా ఉట్టి కొట్టే కార్యక్రమం జరిగింది. నరమాలపాడు గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో వేణుగోపాలస్వామికి గ్రామస్థులు పూజలు నిర్వహించారు. దేవాలయంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# కస్తూరిబా పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

**చిలకలూరిపేట, ఆగష్టు26, ప్రభాతవార్త:** పండరీపురం నందు మదర్‌థెరిస్సా జయంతిని పురస్కరించుకొని రోటరిక్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని పోతవరం పాఠశాలలో చదువుతున్న 300మంది విద్యార్ధినిలకు మ్యాక్సీవిజన్ విజయవాడ వారి సహకారంతో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మ్యాక్సీవిజన్‌కు చెందిన వైద్యులు విద్యార్ధినీలకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వారణాసి శరత్‌కుమార్, కొల్లా సుబ్బారావు, డైరక్టర్లు ప్రభాకరరెడ్డి, పోలిశెట్టి రాఘవయ్య, అలంగార్ మోహన్, తదితరులు గ్రామంలో ఉన్న కస్తూరిబా బాలికల హైస్కూల్ పాల్గొన్నారు.



# కూలీ పనికి వెళ్తూ వృద్ధుడు మృతి

మాచర్ల, ఆగస్టు 26 ప్రభాతవార్త: రోజు వారీ కూలీ పనికి వెళ్తూ ఓ వృద్ధుడు రక్తం కక్కుకొని మృతిచెందిన సంఘటన మాచర్ల పట్టణంలో జరిగింది. పట్టణంలోని 30వ వార్డు బస్టాండ్ వెనుక ప్రాంతంలో ఓర్సు సుంకయ్య అనే వృద్ధుడు జీవిస్తున్నాడు. ఇతను రోజు వారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగా సోమవారం కూడా పలుగూ పార చేత పట్టి కూలీ పనికి బయలుదేరాడు. ఇంటి నుంచి కొద్ది దూరం వెళ్లగానే రక్త కక్కుకుంటూ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటన చూసిన స్థానికులు చలించిపోయారు. మృతుడికి భార్య నక్షత్రం, కుమారుడు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు.



# పారదర్శకత జవాబుదారి కోసమే సామాజిక తనిఖీ

**దుర్గి, ఆగస్టు 26, ప్రభాతవార్త :** పారదర్శకత జవాబుదారి కోసమే సామాజిక తనిఖీ నిర్వహించటం జరుగుతుందని సామాజిక తనిఖీ యస్ఆర్పీ రాజు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సామాజిక తనిఖీ సమన్వయ సమావేశంలో సామాజిక తనిఖీపై పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉపాధిహామి ద్వారా జరిగిన పనులపై ఈ తనిఖీ నిర్వహించటం జరుగుతుందన్నారు. 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి 31వ జరిగిన రూ. 7,92,36,235లకు తనిఖీ చేయటం జరుగుతుందన్నారు. గ్రామాల్లో తనిఖీల కోసం వచ్చే సిబ్బందికి సహకరించాలన్నారు. ఉపాధి, పంచాయితీరాజ్, సామాజిక పింఛన్లపై జరిగే తనిఖీలు నిజ నిర్ధారణ కోసమేనన్నారు. నిష్పక్షపాతంగా తనిఖీలు జరుగుతాయన్నారు. గ్రామాల్లో జరిగే గ్రామసభలకు అధిక సంఖ్యలో జనసమీకరణ చేయాలన్నారు. సమావేశంలో ఎపివో వెంకటేశ్వర్లు, రిటైర్డు పిఆర్ ఏఈ వెలుగొండారెడ్డి, పిఆర్ ఎఈ హనుమంతరావు, పంచాయితీ కార్యదర్శి హాఫీజుద్దీన్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దుర్గిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**దుర్గి, ఆగస్టు 26, ప్రభాతవార్త :** కృష్ణాష్టమి వేడుకలు సోమవారం దుర్గిలో ఘనంగా నిర్వహించారు. యాదవ బజారులో ఏర్పాటు చేసిన వేడుకల్లో కృష్ణుని విగ్రహానికి పూజలు నిర వ్హహించారు. పలువురు పుణ్యదంపతులు పీటలమీద కూర్చొని పూజలు నిర్వహించారు. భారత చైతన్యయువజన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయాదవ్ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఒట్టి కొట్టే కార్యక్రమం అంగరంగవైభవంగా జరిగింది. కార్యక్రమంలో సింగు నాగేశ్వరరావు, ఎల్లెబోయిన గోపాల్, గై. గోపాల్(కరెంట్), జక్కా బాజిబాబు పాల్గొన్నారు.



MN 7 PAGE-GNT:MN 7 PAGE-GNT 01/01/01 8:20 AM Page 1



# కోటప్పకొండను అభివృద్ధి పథంలో నడుపుతాం : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త :** కోటప్పకొండను అభివృద్ధి పథంలో నడుపుతామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతో పాటు ఆలయ ధర్మకర్త రామకృష్ణ కొండలరావు బహదూర్, టిడిపి సీనియర్ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్‌బాబు ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, జమిందార్ రామకృష్ణ కొండలరావు బహదూర్, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. కోటప్పకొండ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను చర్చించారు. అదే విధంగా అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ముందుకు వెళ్ళాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అదే విధంగా దేశంలోనే ప్రముఖ శైవక్షేత్రంగా ఉన్న కోటప్పకొండకు మరింత గుర్తింపును కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి నిధుల మంజూరు, ప్రభుత్వ అనుమతులను తీసుకువస్తామన్నారు. త్రికోటేశ్వర స్వామి దర్శనానికి వచ్చేటటువంటి వేలాది మంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌళిక వసతులను కల్పిస్తామన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో కోటప్పకొండలో అభివృద్ధి పనులు జరగలేదన్నారు. కనీసం మౌళిక సదుపాయాలను కల్పించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్‌బాబు విమర్శించారు.



కోటప్పకొండలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరవింద్‌బాబు, పార్టీ నాయకులు

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**వినుకొండ,ఆగస్టు26,ప్రభాతవార్త:** పట్టణంలోని వెల్లటూరు రోడ్డు నందు గల సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తెదేపా నాయకులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు ముఖ్య అతిథిగా ఈ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, పురోహితులు మక్కెనకు ఘన స్వాగతం పలికారు. స్వామివారి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఉట్టి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మక్కెన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు సహకారంతో ఆలయ అభివృద్ధికి అన్ని విధాలు గా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కనపర్తి వెంకట్రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.





**గీతాంజలి స్కూల్ నందు:** స్థానిక వెన్నపూస కాలనీ నందు గల గీతాంజలి స్కూల్ నందు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డైరెక్టర్ వై. శేషగిరిరావు పాల్గొని విద్యార్థులకు కృష్ణాష్టమి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రిన్సిపల్ టి. కృష్ణవేణి మాట్లాడుతూ శ్రీ కృష్ణభగవానుని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని చెడుకు దూరంగా ఉండి మంచి కోసం ధర్మం కోసం పోరాడాలని కృష్ణతత్వం గురించి చెప్పారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. కరస్పాండెంట్ కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ఈపూరు:** శ్రీ కృష్ణాష్టమి వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండలకే ంద్రమైన ఈపూరులోని శారద విద్యానికేతన్ స్కూల్ నందు నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు కృష్ణుని వేషధారణలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఉట్టికొట్టే కార్యక్రమంలో ఉల్లాసంగా పాల్గొన్నారు. కృష్ణుని జీవిత విశేషాల గురించి ప్రిన్సిపల్ విద్యార్థులకు తెలియజెప్పారు.

# ప్రజల సహకారంతోనే ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం: సిఐ

**నరసరావుపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త :** ప్రజల సహకారంతోనే ట్రాఫిక్ సమస్యను పరిష్కరించగల్గుతామని సి.ఐ. బి.రమేష్‌బాబు అన్నారు. స్థానిక ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సి.ఐ.రమేష్‌బాబుతో పాటు ఎస్.ఐ. వేణు పాల్గొని మాట్లాడారు. జిల్లా కేంద్రం కావడంతో జనాభా, వాహనాల రద్దీ పెరిగిందన్నారు. రోడ్ల విస్తరణ లేకపోవడంతో మల్లమ్మసెంటర్, సత్తెనపల్లి బస్టాండ్, పల్నాడు బస్టాండ్, క్లాక్ టవర్, 1వ రైల్వేగేట్, చిత్రాలయ టాకీస్ వద్ద ట్రాఫిక్ సమస్య పెరిగిందన్నారు. అయినప్పటికీ ట్రాఫిక్ పోలీసులు తమ సామర్థ్యానికి మించి సేవలందిస్తున్నారని, ట్రాఫిక్ సమస్య లేకుండా ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం, చదువుకున్న వారు సైతం వాహనాలను షాపులు, హాస్పటల్స్, రోడ్లపైనే పార్కింగ్ చేయడంతో సమస్య పెరుగుతుం దన్నారు. ఖచ్చితంగా నిబంధనలను పాటించి అవగాహనతో ట్రాఫిక్ పోలీసులు తీసుకునే చర్యలకు సహకారం అందించాలని ఈ సందర్భంగా సి.ఐ.రమేష్‌బాబు కోరారు.



# ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌కు జ్ఞాపిక అందజేత

**చిలకలూరిపేట,ఆగస్టు26, ప్రభాతవార్త:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్‌ను ఆయన నివాసంలో సోమవారం ఉదయం యువజన విభాగ నాయకులు లింగాల విజయ్‌యాదవ్, సేవాదళ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, ఊసా శ్రీహరిలు కలిసి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా రాధాకృష్ణల చిత్రపటాన్ని మర్రి రాజశేఖర్‌కు అందచేశారు.



# వైయంసిఏ ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా జయంతి వేడుకలు

**చిలకలూరిపేట,ఆగస్టు26,ప్రభాతవార్త:** యంగ్‌మెన్ క్రిష్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా జయంతి వేడుకలను సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా నరసరావుపేట రోడ్‌లో ఉన్న సాయిప్రశాంతి వృద్ధుల ఆశ్రమానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అసోసియేషన్ జిల్లా ప్రతినిధి చుక్కా విన్సెంట్ పాల్ ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత పట్టణంలో ఉన్న మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్‌సియం చర్చి ఫాదర్ రెవరెండ్ మరియదాసు, మోడరన్ విద్యాసంస్థల అధినేత చేబ్రోలు మహేష్, జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్, లోక్‌సత్తా మాదాసు భానుప్రసాద్, దార్ల బుజ్జిబాబు, ధూళిపాళ శ్రీనివాసరావు, జనక్రాంతి గౌస్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



# ఏఐటియుసి జాతీయ సమ్మేళనాలను విజయవంతం చేయండి

**చిలకలూరిపేట,ఆగస్టు26,ప్రభాతవార్త:** ఏఐటియుసి జాతీయ సమ్మేళనాలు విశాఖపట్టణంలో సెప్టెంబర్1,2,3 తేదీలలో జరగనున్నాయని, వాటిని జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు కోరారు. సోమవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐటియుసి, సిపిఐ నాయకులతో కలిసి సమ్మేళనాలకు సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. చిలకలూరిపేట ఏఐటియుసి తరుపున ఆ కార్యక్రమాలకు రూ10వేలను కాసా రాంబాబు అందచేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, నియోజకవర్గ ఏఐటియుసి అధ్యక్షుడు పేలూరి రామారావు, తాపీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసా సాంబయ్య, భవననిర్మాణ కార్మికసంఘం అధ్యక్షులు తూబాటి సుభాని, మోటార్ రీ వైండింగ్ సంఘ అధ్యక్షులు మహ్మద్ షరీఫ్, సిపిఐ నాయకులు నాయుడు శివకుమార్, ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా భగత్‌సింగ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

## జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట,ఆగస్టు26,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 30వ తేదిన చేపట్టబోతున్న వనమహోత్సవ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పచ్చదనం 50శాతం మేరకు ఉండాలని, దీనిలో భాగంగా నగరవనాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి, అటవీపర్యావరణశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారని ఈ సందర్భంగా బాలాజీ వెల్లడించారు. పవన్‌పిలుపుకు స్పందించి అన్నివర్గాల ప్రజల ఈ కార్యక్రమంలో పాల్గొనలని కోరారు. భవిష్యత్ తరాలకోసం చెట్లునాటి వాటిని పరిరక్షిస్తే ప్రకృతిని పరిరక్షించినట్లు అవుతుందని తెలిపారు. మనముందు తరాల బాగుకోసమే ప్రభుత్వం వనమహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. మొక్కలు నాటటంతో పాటు వాటిని భాద్యతాయుతంగా పర్యవేక్షించి, సంరక్షించి ఎదిగేలాగా చేయాలని కోరారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుక

**తెనాలి, ఆగస్టు 26 (ప్రభాతవార్త :** స్థానిక నందులపేటలోని కుసుమ హరనాథ్ మందిర్ నందు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సోమవారం శ్రీహరినామ సంకీర్తన బృందం వారిచే కృష్ణునిపై సంకీర్తన గానం 4గంటల నుండి 6.30గంటల వరకు నిర్వహించారు. కార్యక్రమంలో పెరవలి వంశీకృష్ణఅందెబాల చంద్రమౌళి, రాజేశ్వరి, మాదల నాగ అర్చన, ఉప్పలూరి శారదాచలపతి, కొప్పరపు అనిత మాధవి, తూనుగుంట్ల దుర్గా మల్లేశ్వరి, కొత్తమాసు పుష్పలత, పువ్వాడ సరిత, సురాబత్తుల కేశవరావు, వేమవరపు లక్ష్మీనరసింహారావు, సాములూరి శివశంకరరాజు, టీవీఎస్ శాస్త్రి సంకీర్తనలో పాల్గొన్నారు.



# బిజెపి కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సమావేశం

**చిలకలూరిపేట,ఆగస్టు26,ప్రభాతవార్త:** నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో సోమవారం పట్టణ అధ్యక్షులు పొత్తూరి బ్రహ్మానందం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిధులుగా నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ పొట్రు పూర్ణచంద్రరావులు పాల్గొని సెప్టెంబర్ 1వతేదినుండి సభ్యత్వ నమోదును విస్తృతంగా నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు. బిజెపి సంస్థాగతంగా అభివృద్ధి చెందటం కోసం తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని 100 మందిని సభ్యులుగా ఒక్కొక్క నాయకుడు చేర్పించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ మల్లెల శివనాగేశ్వరరావు, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులు నెల్లూరి ఈశ్వర రంజిత్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, మండల కార్యదర్శి బందారు నాగరాజు,యువమోర్చా నాగరాజు, బిజెపి నాయకులు ఉప్పాల భాస్కరరావు, ఆడిటర్ ఐతా ప్రసాద్, కందిమళ్ల ఆంజనేయులు, కె పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణ మందిరాలకు పోటెత్తిన భక్తజనం

తెనాలి, ఆగస్టు 26 (ప్రభాతవార్త : హైందవ సంస్కృతిలో భగద్గీకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ఆ గీతాచార్యుడి ఆరాధనకు అంతే ప్రాధాన్యత ఉందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. గోకుల అష్టమి పర్వ దినాన్ని పురస్కరించుకుని తెనాలి మండలంలో పలు చోట్ల కృష్ణ మందిరాల్లో జరిగిన వేడుకల్లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆత్మీయ అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత మండలంలోని కొలకలూరు గ్రామంలోని గోపాలకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేణుగోపాల కృష్ణ మందిర కమిటీ నిర్వాహకులు మాజీ మంత్రి ఆలపాటికి సాదర స్వాగతం పలికారు. అదే విధంగా గుడివాడ గ్రామంలో గత 28సంవత్సరాలు కృష్ణాష్టమి ని ఘనంగా నిర్వహించే క్రమంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో మాజీ మంత్రి ఆలపాటి పాల్గొన్నారు. ప్రముఖ న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డి.పి.యాదవ్, గ్రామ సర్పంచ్ యడ్లపల్లి రాకేష్, ఉప సర్పంచ్ దేసుబోయిన శ్రీనివాసరావు, తదితర పార్టీ శ్రేణులతో ఆలపాటి కృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా పట్టణంలోని గంగానమ్మపేటలో గల పాలరాతి కృష్ణ విగ్రహా మందిరంలో నిర్వాహకులు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మాజీ మంత్రి ఆలపాటి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా పట్టణంలో పలు చోట్ల గోకుల అష్టమి పర్వదిన కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో కొనసాగాయి. ఆయా కృష్ణ మందిరాల్లో భక్తులు పోటెత్తారు. రైల్వే స్టేషన్ రోడ్డులోని కృష్ణ మందిరంలో వరుసుగా మూడు రోజులు గోకుల అష్టమి వేడుకలు నిర్వహించే కార్యచరణలో భాగంగా గోకుల అష్టామి వేళ మందిర వ్యవస్థాపకులు మేడిబోయిన గంగాయాదవ్ ఉత్సవ కమిటీ ముఖ్యులు భచ్చల శ్రీను తదితర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉదయం నుండి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆత్మీయ అతిధిగా పాల్గొన్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను పండుగలు ప్రాధాన్యతను సంతరించుకున్న అంశాలని అన్నారు. యాదవ సంఘీయులకు గోకులాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆత్మీయ అతిధిగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాల కళాకారులను ప్రత్యేకంగా అభినందించారు. మందిర కమిటీ సభ్యులు శివకుమార్ సాదర స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రైల్వే స్టేషన్ రోడ్డులోని కృష్ణ మందిరంలో గోకులాష్టమి ఉత్సవాలు నిర్వహించే తీరు ప్రత్యేకమని నిర్వాహకులను అభినందించారు. కోలాట భజనలు సాంస్కృతిక నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మందిర నిర్వాహకులు గంగాయాదవ్ మాట్లాడుతూ మంగళవారం కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సెంటర్ ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు, పలువురు యాదవ సంఘీయులు పాల్గొన్నారు.



# లారీ ఢీకొని వ్యక్తి మృతి

**ఈపూరు,ఆగస్టు26,ప్రభాతవార్త:** టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కొండ్రముట్ల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బొల్లాపల్లి మండలం షోలాయపాలెం గ్రామానికి చెందిన నేరేటి శ్రీను (42) వినుకొండ పట్టణంలోని మసీదుమాన్యంలో కూలీ పనులు చేసుకుంటూ తల్లి పేరమ్మతో జీవిస్తున్నాడు. ఈ క్రమంలో ఈపూరు మండలం కొండ్రముట్ల గ్రామం వద్ద ఒక ప్రైవేటు వెంచరులో కూలీ పని కుదుర్చుకోవడానికి వెళ్లిన సమయంలో అప్పుడే అక్కడికి వచ్చిన కంకర టిప్పర్ లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా చూసుకోకుండా శ్రీనును గుద్దడంతో టిప్పర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తల్లి నేరేటి పేరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై ఉమామహేశ్వరరావు తెలిపారు. మృతదేహాని న్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.


# వైకుంఠపురంలో ప్రారంభమైన శిఖర ప్రతిష్ట పూజలు

**తెనాలి, ఆగస్టు 26 (ప్రభాతవార్త :** శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఇటీవల చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభ సందర్భా న్ని పురస్కరించుకుని ప్రధానంగా కళాన్యస పూర్వక శిఖర ప్రతిష్ట మహా సంప్రోక్షణ కార్యక్రమాల్లో తొలిరోజైన సోమవారం వైఖానస పండితుల ఆధ్వర్యంలో విఖనసమునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా సంప్రో క్షణ పూజలకు శ్రీకారం చుట్టారు. విశ్వక్షేన ఆరాధన, పుణ్యాహ వచనం ,అజస్రదీపారాధన, ఆచార్య దీక్ష, మేధినిపూజ, మృత్సంగ్రహణ, అంకురార్పణ, రక్షాబంధన, శ్రీ స్వామివార్ల కళాపకర్షణ నివేదిక, నీరాజన తీర్థప్రసాద ఘోష్టి కార్యక్రమాలను వైఖానస ఆగమ పండితులు వివిఎల్‌ఎన్‌డి భట్టాచార్యులు, వేదాంతం మాధవ ాచార్యులు, అళహరి రవికుమార్, తదితర వైఖానస పండితులు పూజా విదులు నిర్వహించగా ఆలయ సహాయ కమీషనర్ ఎం.తిమ్మానాయుడు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు కొనసాగాయి. ధర్మకర్తల మండలి ఛైర్మన్ కుంభం సాయిబాబు, సభ్యులు కె.సునీత, రవిశంకర్, బొద్దులూరి సరస్వతి, నాగేశ్వరరావు, ఎం.ప్రసాద్, దేవరకొండ వెంకట రమణ, శంకరరావు, తదితర భక్తులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**కొల్లివర,అగస్టు 26 ప్రభాతవార్త:** శ్రీకృష్ణాష్టమి వేడుకలను మండలంలో కన్నుల పండువగా నిర్వహించారు.మండలంలోని చివలూరు,పిడపర్రు,వల్లభాపురం,దావులూరు,అత్తోట యాదవపాలెంతో పాటు వివిధ గ్రామాల్లో భక్తి శ్రద్దలతో శ్రీకృష్ణుడుని ప్రత్యేకంగా ఆలంకరించి పూజలు చేసారు.మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి దేవస్థానంలో అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు శ్రీకృష్ణాష్టమి వేడుకలు పురస్కరించి స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు.మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు చేసారు.అదేవిధంగా శ్రీషిర్డిసాయిబాబా మందిరంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిపారు.



# పార్టీ బలోపేతంగా లక్ష్యంగా సభ్యత్వ నమోదు జరగాలి

## -రాష్ట్ర భాజపా నాయకులు పాటిబండ్ల రామకృష్ణ

**తెనాలి, ఆగస్టు 26 (ప్రభాతవార్త :** భారత ప్రధాని నరేంద్రమోదీ పరిపాలన దక్షత పట్ల యువతలో నమ్మకం పెరిగిందని మెరుగైన అభివృది పధకాలను, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలకు చేరువ చేస్తున్న ప్రభుత్వంగా బిజెపికి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని పార్టీ బలోపేతం కోసం చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో యువతను భాగస్వామ్యం చేసుకోవాలని రాష్ట్ర బిజెపి నాయకులు పాటిబండ్ల రామకృష్ణ అన్నారు. మండలంలోని అంగలకుదురు గ్రామంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యచరణపై మండల పార్టీ అధ్యక్షులు కడియాల నందకిషోర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెనాలి నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రముఖ్‌గా నియమితులైన పాండురంగ విఠల్, మండల సభ్యత్వ ప్రముఖ్‌గా నియమితులైన పాటిబండ్ల రామకృష్ణలు పాల్గొని పార్టీ శ్రేణులకు సభ్యత్వ నమోదుపై పలు సూచనలు చేశారు. సెప్టెంబర్ 1నుండి సభ్యత్వ నమోదు కార్యచరణ రూపు దిద్దుకుంటుందని ఆ క్రమంలో ప్రభుత్వం ప్రజలకు కల్పిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను బలంగా ప్రజల్లోకి తీసుకువెళుతూ పార్టీ సభ్యత్వాన్ని పెంచుకునేందుకు సమిష్టి కార్యచరణతో ముందుకు వెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కఠారి వాసుదేవనాయుడు, జిల్లా అధికార ప్రతినిధి అనంతాచార్యులు, కొత్తపల్లి యోగానందకిషోర్, పలు గ్రామాల బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.



# సినీనటులకు ఎమ్మెల్యే కన్నా అభినందన

**సత్తెనపల్లి, ఆగస్టు 26 ప్రభాతవార్త :** సినీనటులను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సోమవారం అభినందించారు. యజ్ఞ సినిమాలో నటించిన సత్తెనపల్లికి చెందిన పలువురిని ఆయన సత్కరించారు. పట్టణానికి చెందిన చిలకోటి రఘురాం, విఠల్ గౌడ్ నిర్మాతలుగా, చిత్తగల్లు ప్రసాద్ దర్శకత్వంలో యజ్ఞ సినిమా రాష్ట్రం మొత్తం విడుదలైందన్నారు. ఈ సినిమాలో పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది మర్రి వెంకట సుబ్బారెడ్డి ఎస్.పి.పాత్రలో నటించారన్నారు. చెన్నకేశవనాయుడు విలన్ క్యారెక్టర్‌లోనూ, సుభాని రియల్ ఎస్టేట్ వ్యాపారిగా నటించారన్నారు. సత్తెనపల్లి నటులు సినిమాలలో మరింత రాణించాలని, వారు ఉన్నతంగా ఎదగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అభినందించారు.

# సంగండైరీలో పాలు పోయండి..ఆర్థికంగా ఎదగండి...

## -సంగం డైరీ సూపర్‌వైజర్ వెంకట్రావు


కొల్లిపర,అగస్టు 26 ప్రభాతవార్త: సంగండైరీలో పాలు పోయటం వలన అనేక రాయితీలు పొందవచ్చని సంగం డైరీ సూపర్‌వైజర్ వెంకట్రావు అన్నారు.సోమవారం మండల పరిధిలోని హనుమాన్‌పాలెం,కొల్లిపరలో పాలఉత్పత్తిదారులు గోనాపున్నమ్మ,భీమవరపు వేమారెడ్డి ఇటీవల మృతి చెందటంతో డెయిరీ తరపున వారి కుటుంబ సభ్యులకు భీమా ద్వారా రూ.70 వేలు,రూ.75 వేల చెక్కులను సంగం డెయిరీ అధికారులు,పాలకేంద్రం అద్యక్షులు శ్రీనివాసరావు,నెర్ల కుటుంబరెడ్డిలు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ మేలు జాతి పశువులను పెంచుకోవటంతో ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చుకోవచ్చు న్నారు. కార్యక్రమంలో సంగం డెయిరీ పీల్డ్ కో-ఆర్డినేటర్ సందీప్‌కృష్ణ,కార్యదర్శి శేషిరెడ్డి,పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గోనపున్నమ్మ కుటుంబసభ్యులకు చెక్కును అందజేస్తున్న సంగం డైరీ అధికారులు,పాలకవర్గ సభ్యులు

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విజయపురిసౌత్, ఆగస్టు 26 ప్రభాతవార్త: విజయపురిసౌత్ గ్రామంలో శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి యేటా జరుపుకునే కృష్ణాష్టమి వేడుకలను సీతారామ ఆలయంలో కనుల పండువగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. సీతారామాలయంలో పూజారి గుడిపూడి బ్రహ్మాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉట్టి కొట్టిన విజేత గోన తిమోతికి ఆలయ కమిటీ చేతుల మీదుగా రూ.2116 బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**రొంపిచర్ల, ఆగస్టు 26 ప్రభాతవార్త :** ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో కృష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఆయన ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొని వేడుకలను ప్రారంభించారు. హిందూ పంచాంగం ప్రకారం ఈ ఏడాది శ్రావణమాసంలో కృష్ణపక్షంలో కృష్ణాష్టమి వేడుకలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. భారతదేశంతో పాటు ప్రపంచ దేశాలలో కృష్ణాష్టమి వేడుకలు జరుగుతాయన్నారు. ప్రతి ఒక్కరూ సాంప్రదాయంగా ఈ కార్యక్రమాన్ని జరుపుకునే విధానం ఎంతో అభినందనీయమన్నారు. విద్యార్థులు కృష్ణాష్టమి వంటి పండుగ విశిష్టతను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు తెలియజేశారు.ఈ కార క్రమంలో ప్రిన్సిపాల్ ఎం.ప్రసాదరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# యడ్లపాడులో కృష్ణాష్టమి వేడుకలు

**యడ్లపాడు, అగష్టు 26, ప్రభాతవార్త :** కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా పలు వేణగోపాలస్వామి దేవాలయాలు భక్తులతో సోమవారం రద్దీగా మారాయి. మండల పరిధిలోని పలుగ్రామలలోని దేవాలయాలతోపాటు చరిత్ర ప్రసిద్ది చెందిన చెంఘీస్కాన్‌పేట గ్రామంలోని శ్రీ వెన్నముద్దల వేణుగోపాల స్వామి దేవాలయంలో భక్తులు అధికంగా పాల్గొని స్వామివారికి పూజలు నిర వ్వహించారు. ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించినట్లు అలయ అర్చకులు పరుచూరి సత్యనారాయణాచార్యులు తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో పారాయణ కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు మోడికారం, అటుకులు, వెన్న ప్రసాదంగా అందజేశారు.



# మదర్‌థెరిస్సాకు ఘన నివాళి

**నకరికల్లు, ఆగస్టు 26 ప్రభాతవార్త :** మదర్‌థెరిస్సాకు జనసేన నాయకులు సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి నాయకులు అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్ మిరియాల వెంకటసుబ్బమ్మ, ఆర్కే యాదవ్, గోవిందు, మల్లి, సాంబశివరావు, నిర్మలా, శ్రావణి, గౌస్, ఝాన్సీ, మాధవి నాయకత్వం వహించారు. నాయకులు మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని వారు చాటి చెప్పారన్నారు. కోల్‌కత్తా నగరంలోని మురికివాడల ప్రజలకు విశేషమైన సేవలు అందించారని తెలిపారు. ఓర్పు, సహనం, ప్రేమ, కరుణ ప్రతి జీవితానికి అవసరమని చాటి చెప్పారన్నారు. ప్రసిద్ధ నోబుల్ శాంతి పురస్కారం, భారతరత్న పురస్కారాన్ని మదర్‌థెరిస్సా అందుకున్నారని తెలిపారు. వారి మార్గంలోనే జనసేన పార్టీ ముందుకు వెళ్తుందని నాయకులు తెలియజేశారు.



# 'సరిపోదా శనివారం' ఎంజాయ్ చేస్తారు: నాని



నేచురల్ స్టార్ నాని క్రియేటివ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం'. ప్రియాంక అరుల్‌మోహన్ హీరోయిన్‌గా నటిసునతనన ఈ మూవీలో ఎస్‌జె సూర్య పవర్‌ఫుల్ రోల్ ప్లే చేసునతనానరు. ఈ చినరతాన్ని డివివి ఎంటర్టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మిస్తున్నారు. ఈ అడ్రినలిన్ ఫిల్డ్ యాక్షన్ అడ్వెంచర్ ఇపనపటికే ప్రతి ప్రమోషన్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఆగస్టు 29న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథనయంలో నేచురల్ స్టార్ నాని విలేకరుల సమావేశంలో 'సరిపోదా శనివారం' విశేషాలని పంచుకున్నారు.

**'సరిపోదా శనివారం'లో మీకు ఎక్స్‌యిట్ చేసిన పాయింట్?**

ట్రైలర్‌లో ఏదైతే చూపించామో అది నాకు బాగా ఎక్స్‌యిట్ చేసింది. దాని నెరేటివ్ ఎలా ఉంటుందనే మీరు సినిమాలో చూడాలి. ఐడియాని ట్రైలర్‌లో చెప్పాం. ఆ ఐడియాని ఎలా ఎగ్జిక్యూటివ్ చేసామనేది తెలియాలంటే సినిమా చూడాలి.

**సరిపోదా శనివారం'లో మీకు ఛాలెజింగ్‌గా అనిపించిన పార్ట్ ఏమిటి?**

ఛాలెజింగ్ అంటూ ఏమీ లేదు. చాలా రిఫ్రెషింగ్‌గా అనిపించింది. జనరల్‌గా నా సినిమాలన్నిటిలో తెలియని ఒక బరువును మోస్తుంటాను. అది ఈసారి ఎస్టే సూర్యమీద, వివేక్‌మీద వుంది. నేను కొంచెం బ్యాక్‌సీట్ తీసుకున్నాను.

**జేక్స్ బిజోయ్ మ్యూజిక్ గురించి?**

'సరిపోదా శనివారం' చాలా రెసీ ఫిలిం. నెగేటివ్ కూడా రెసీగా వుంటుంది. సినిమా పరిగెడుతుంటుంది. ఇలాంటి పరిగెడుతున్న సినిమాకి ఏం స్కోర్ చేస్తాడనే ఒక క్యురియాసిటీని వుండేది. నిన్న వెళ్లి ఆర్‌ఆర్ చూశా. బేసిగ్గా సినిమాల్లో హీరోకి ఇంట్రోసాంగ్ వుంటుంది.తర్వాత మేలోడీలు, ఎమోషనల్ సాంగ్స్ వస్తాయి.

**సినిమాకి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకున్నారని నిర్మాత దానయ్య చెప్పారు?**

నా ప్రతి సినిమాకి ఇలానే చేస్తానండి. నా డైరెక్టర్‌కి ఒక అసిస్టెంట్ డైరెక్టర్‌లా పనిచేసానతను. నా నిర్మాతలందరూ హ్యాపీగా వుండాలని కోరుకుంటాను. సినిమా రిలీజైన తర్వాత అందరూ హ్యాపీగా వున్నారని తెలిస్తేనే సక్సెస్ అని ఫీలౌతాను.

**ఇందులో యాక్షన్ పార్ట్ ఛాలెజింగ్‌గా అనిపించిందా?**

ఇందులో 20 పర్సెంట్ యాక్షన్, 80 పెర్సెంట్ యాక్షన్ మూడ్ వుంటుంది. ఇందులో యాక్షన్‌మూడ్‌ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

**దసరా తర్వాత ఇతర రాష్ట్రాల్లో కూడా రిలీజ్ చేస్తున్నారు కదా..అపనపటికి ఇప్పటికి రెస్పాన్స్ ఎలా వుంది?**

నిజంగా అంత ప్రేమని నేను ఊహించలేదు. వేరే రాష్ట్రాలలో ఈవెంట్‌కి వస్తున్న జనాలని చూస్తుంటే ఇలా ఎలా వస్తున్నారని సర్‌ప్రైజింగ్‌గా అనిపిస్తుంది. సినిమా సినిమాకి చాలా ఆదరణ పెరుగుతోంది. ఇది బాధ్యతని మరింత పెంచుతోంది.

**మీ జర్నీలో మోస్ట్ మెమరబుల్ మూమెంట్?**

పర్సనల్ లైఫ్‌లో అయితే జున్ను బర్త్‌డే. సినిమాల విషయానికి వస్తే మారుతూ వుంటుంది. దసరా సినిమాని సుదర్శన్‌లో చూసినప్పుడు చాలా మెబరబుల్‌గా అనిపించింది. ఈ సినిమాతో మరో ఫ్రెష్ మెమరీ రాబోతుంది.

# 'కన్నప్ప' ఫస్ట్‌లుక్ విడుదల



కృష్ణాష్టమి సందర్భంగా 'కన్నప్ప' నుంచి అవ్రామ్ మంచు ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన మోహన్‌బాబు విష్ణుమంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రం రాబోతోంది. ఇప్పటికే కన్నప్ప మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్‌తో ఒక్కసారిగా కన్నప్ప టీం హైప్ పెరిగింది. ప్రతీ సోమవారం కన్నప్ప నుంచి ఒక్కో పాత్రను రివీల్ చేస్తూ ఇస్తున్న అప్డేట్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఈ క్రమంలో కృష్ణాష్టమి సందర్భంగా సోమవారంనాడు స్పెషల్ క్యారెక్టర్‌ను పోషించిన మంచువారి మూడో తరం నుంచి అవ్రామ్ భక్త మంచు లుక్‌ను రిలీజ్ చేశారు. విష్ణు మంచు తనయుడు అవ్రామ్ భక్త మంచు కన్నప్ప సినిమాతో తెరపైకి ఎంట్రీ ఇస్తున్నారు. కన్నప్పలో అవ్రామ్ క్యారెక్టర్‌కు సంబంధించిన పోస్టర్‌ను డా॥ మంచు మోహనబాబు రిలీజ్ చేశారు.

ఇక ఈ పోస్టర్‌లో అవ్రామ్ ఎంతో పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నారు. పోస్టర్ బ్యాక్ గ్రౌండ్‌లో కాళీమాత విగ్రహం డిజైన్ కూడా అదిరిపోయింది. తిన్నడు బాల్యానికి సంబంధించిన లుక్‌లో అవ్రామ్ కనిపించబోతున్నాడు. విష్ణుమంచు టైటిల్ రోల్‌లో కనిపించనున్న కన్నప్ప అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా రాబోతోంది. అవా ఎంటర్టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. డిసెంబరులో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా విడుదల కానుంది.

# మెగాస్టార్ అభిమానికి సత్కారం



అభిమాని ఈశ్వరయ్య కుటుంబాన్ని సత్కరించిన మెగాస్టార్ చిరంజీవి ఆగస్ట్ 22న మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య అనే అభిమాని తిరుపతి నుండి తిరుమల కొండ వరకు పొర్లు దండాలు చేస్తూ వెళ్లి తన అభిమానాన్ని చాటుకున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ విషయం తెలియగానే చిరంజీవి, ఈశ్వరయ్యను, ఆయన కుటుంబ సభ్యులను హైదరాబాద్‌లోని తన ఇంటికి ప్రత్యేకంగా పిలిపించుకుని మాట్లాడారు. వారి కుటుంబానికి పట్టుబట్టలు పెట్టి సత్కరించటం విశేషం. ఈసందర్భంగా ఈశ్వరయ్య కుటుంబానికి అండగా ఉంటానని మెగాస్టార్ హామీనిచ్చారు. సోమవారం మెగాస్టార్ చిరంజీవి అయ్యప్ప మాలను ధరించారు. ప్రతీ ఏటా అయ్యప్ప మాలను ధరించే ఆయన ఈ ఏడాది కూడా మాలను ధరించారు. మాలధారణలోనూ ఈశ్వరయ్య కుటుంబంతో చిరంజీవి కలిసి మాట్లాడారు. సాధారణంగా చిరంజీవి తన హార్డ్ కోర్ అభిమానులకు ఎప్పుడూ అండగా నిలుస్తుంటారు. చాలాసందర్భాల్లో ఇది నిరూపణ అయ్యింది. ఇప్పుడు ఈశ్వరయ్య గురించి తెలియగానే మరోసారి మెగాస్టార్ చిరంజీవి ఆయన్ని, ఆయన కుటుంబాన్ని ప్రత్యేకంగా కలుసుకున్నారు. గతంలో ఈశ్వరయ్య తిరుపతి నుంచి మెగాస్టార్ ఇంటివరకు సైకిల్ యాత్రను నిర్వహించారు. అదేవిధంగా తమ్ముడి పవన్‌కళ్యాణ్ పుట్టినరోజుకు, జనసేన గెలుపుకు పొర్లుదండాలు చేయటం విశేషం.




# తల్లిమనసుకు అద్దంపట్టే చిత్రం



'ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ నిర్మాతగా తొలిసారి సినీ రంగంలోకి అడుగుపెట్టి నిర్మిస్తున్న చిత్రం 'తల్లిమనసు'. రుచిత మహా లక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులు. పలువురు ప్రముఖ దర్శకుల వద్ద దర్శకత్వ శాఖలో విశేష అనుభవం గడించిన వి. శ్రీనివాస్(సిప్పీ) దర్శకుడిగా పరిచయమవుతున్నారు. కొద్ది రోజుల క్రితం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. హైదరాబాద్, బిహెచ్‌ఈఎల్‌లో హీరోయిన్ ఇంటికి సంబంధించిన సన్నివేశాల్ని చిత్రీకరించారు. ఇందులో భాగంగా రచిత మహాలక్ష్మి, సాత్విక్, సాత్విక్, సాహిత్య, దేవీప్రసాద్, శుభలేఖ సుధాకర్‌లపై చాలా కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ "30 శాతం షూటింగ్ పూర్తయిందని, సింగిల్ షెడ్యూల్‌లో షూటింగ్ పూర్తి చేస్తామని" చెప్పారు. చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ "వాస్తవిక కుటుంబ అంశాలకు దగ్గరగా తల్లిమనసుకు అద్దం పట్టే చిత్రమిదని అన్నారు. దర్శకుడు వి.శ్రీనివాస్(సిప్పీ) మాట్లాడుతూ "ఓ మధ్య తరగతి తల్లి చుట్టూ తిరిగే చక్కటి కుటుంబ కథా చిత్రమిది. ఆమె మనోవేదన, సంఘర్షణను ఇందులో ఆవిష్కరిస్తున్నాం" అని చెప్పారు. ఈ చిత్రంలోని ఇతర ముఖ్య పాత్రలలో రఘుబాబు, శుభలేఖ సుధాకర్, సాహిత్య, వైష్ణవి, దేవీప్రసాద్, ఆదర్శ్ బాలకృష్ణ, శాంతకుమార్, గౌతంరాజు, దేవిశ్రీ, జబర్దస్త్ ఫణి తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి మూల కథ, శరవణన్, కథా విస్తరణ, ముత్యాల సుబ్బయ్య, మరుధూరి రాజా, మాటలు: నివాస్, పాటలు: భువనచంద్ర; సంగీతం: కోటి, డి.ఓ.పి: ఎన్.సుధాకర్ రెడ్డి, ఎడిటింగ్, నాగిరెడ్డి, ఆర్ట్: వెంకటేశ్వరరావు; సమర్పణ: ముత్యాల సుబ్బయ్య: నిర్మాత: ముత్యాల అనంత కిషోర్; స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: వి.శ్రీనివాస్(సిప్పీ).

# శివకార్తికేయన్ ద్విభాషా యాక్షన్ చిత్రం




ప్రిన్స్ శివకార్తికేయన్ ద్విభాషా యాక్షన్ చిత్రం అమరన్. ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియసామి రచన, దర్శకత్వం వహించారు. ఉలగనాయగన్ కమన్‌హాసన్, ఆర్.మహేంద్రన్, సోనిపిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మిస్తున్నారు. ఈ దీపావళి అక్టోబర్ 31న చిత్రం థియేటర్‌లలో విడుదలకు సిద్ధంగా ఉంది. కాగా, హీరో నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి, అతని సోదరి నిఖితారెడ్డి ఈ సినిమా ఏపీ, టీఎస్‌ల థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో శ్రేష్ట్ మూవీస్ బ్యానర్ ద్వారా ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సెన్సేషనల్ హిట్ విక్రమ్ తర్వాత కమల్ హాసన్ ప్రొడక్షన్ హౌస్‌తో శ్రేష్ట్ మూవీస్‌కి ఇది రెండవ చిత్రం కావడం విశేషం. విక్రమ్ చిత్రం సమయంలో చేసిన ప్రమోషన్లు, భారీ విడుదల కోసం సుధాకర్ రెడ్డి చేసిన ప్రయత్నానికి కమల్ హాసన్ తన సంతృప్తిని వ్యక్తం చేశారు. శ్రేష్ట్ మూవీస్ ఇక్కడ విడుదల చేయడంతో తన చిత్రం అమరన్ మరింతగా విజయపథంలోకి వెళ్లనున్నదనే నమ్మకాన్ని కమల్ హాసన్ వ్యక్తం చేశారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న అమరన్‌లో శివకార్తికేయన్ మునుపు ఎన్నడూ చూడని సరి కొత్త గెటప్‌లో కనిపించనున్నారు. ఆయన సరసన సాయి పల్లవి కథానాయికగా నటిస్తోంది. అగ్రశ్రేణి సాంకేతిక బృందంలో సంగీత దర్శకుడు జి.వి.ప్రకాష్, ప్రొడక్షన్ డిజైనర్ రాజీవ్, సినిమాగ్రాఫర్ సిహెచ్ సాయి, ఎడిటర్ ఆర్.కలైవాసన్ మరియు యాక్షన్ డైరెక్టర్లు అన్బరివ్ మాస్టర్స్‌తో పాటు స్టీఫన్ రిక్టర్ ఉన్నారు. ఈ చిత్రం "ఇండియాస్ మోస్ట్" అనే పుస్తకంలోని "మేజర్ వరదరాజన్" కథ ఆధారంగా రూపొందించబడింది.

# బాక్సాఫీస్ చేరువలో 'తంగలాన్'

చియాన్ విక్రమ్ హీరోగా నటించిన భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'తంగలాన్' ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చి ఘన విజయం సాధించింది. చియాన్ విక్రమ్ కెరీర్‌లో 26 కోట్ల రూపాయల బిగ్గెస్ట్ ఓపెనింగ్ డే కలెక్షన్స్ అందుకుంది. కొత్త మూవీస్ రిలీజ్ అవుతున్నా 'తంగలాన్' సినిమా సెకండ్ వీక్‌లో తమిళనాడు, ఏపీ, తెలంగాణ అంతటా స్ట్రాంగ్ హోల్డ్‌తో బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. ఈ సినిమా తాజాగా 100 కోట్ల రూపాయల కలెక్షన్స్ మార్క్కుకు రీచ్ కానుంది. ఈ నెల 30న నార్త్‌లో 'తంగలాన్' రిలీజ్‌కు సిద్ధమవుతోంది. రెండో వారంలో తంగలాన్ సినిమాకు తెలంగాణ, ఏపీలో అదనంగా 141 థియేటర్స్ పెరిగాయి. తంగలాన్ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందించగా, నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటించారు. 'తంగలాన్' సినిమా భారీ నిర్మాణ విలువలు, చియాన్ విక్రమ్ అద్భుత నటనతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగిస్తోంది. చియాన్ విక్రమ్, మాళవిక మోహనన్, పార్వతీ తిరువోతు, పశుపతి, హరికృష్ణన్, అన్బుదురై మొదలైనవారు నటిస్తున్నారీ సినిమాలో.



# 'క్యూజి' కొటేషన్ గ్యాంగ్ మూవీ గ్రాండ్ లాంచ్

జాకీష్రాఫ్, ప్రియమణి, సన్నీలియోన్, సారా అర్జున్ ప్రధాన పాత్రల్లో నటించిన మూవీ 'క్యూజీ గ్యాంగ్ వార్'. ఎన్టీఆర్ శ్రీను సమర్పణలో వస్తున్న ఈ మూవీకి సంబంధించి తెలుగు వరల్డ్ వైడ్ రిలీజ్ హక్కులను రుషికేశ్వర్ ఫిల్మ్స్ బ్యానర్ కింద నిర్మాత వేణుగోపాల్ సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్‌లో ముఖ్య అతిథులుగా టి.ప్రసన్నకుమార్, దామోదర్, శ్రీను, శివనాగు, నిర్మాత వేణుగోపాల్, ఎన్టీఆర్ శ్రీను మొదలైనవారు పాల్గొన్నారు. ఈ నెల 30న ఈ సినిమాని ఐదు భాషల్లో విడుదల చేయడానికి సిద్ధమయ్యారు.ఈ సందర్భంగా నిర్మాత వేణుగోపాల్ "అడగగానే ఈవెంట్‌కి వచ్చి మమ్మల్ని సపోర్ట్ చేశారు. ప్రసన్నకుమార్, దామోదర్ ప్రసాద్‌గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు" అన్నారు.ఎన్టీఆర్ ప్రెజెంట్స్ ఎన్టీఆర్ శ్రీను మాట్లాడుతూ "నాకు గురువు, దైవం లాంటి వ్యక్తి ప్రసన్న కుమార్. ఆయన దగ్గర ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. వివేక్ కుమార్, కన్నన్ బాలా గార్ల దగ్గ 15 సంవత్సరాలు దర్శకత్వం శాఖలో పని చేశాను. ఈ సినిమా పెద్ద విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాను" అన్నారు. టి.ప్రసన్న కుమార్ మాట్లాడుతూ "జాకీష్రాఫ్, సన్నీలియోన్, ప్రియమణి లాంటి పెద్ద స్టార్స్‌ని పెట్టుకుని ఇప్పుడు కమర్షియల్ సినిమాకి ఏం కావాలో అలాంటి ఎలిమెంట్స్‌తో ఈ సినిమాని నిర్మించారు. శివపుత్రుడు లాంటి సినిమాకు దర్శకత్వం వహించిన బాలా దగనగర అసిస్టెంట్‌గా చేసిన వివేక్ కుమార్ కన్నన్ దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుంది. ప్రేక్షకులందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను" అన్నారు.

దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ "క్యూజి ట్రైలర్ పెద్ద షాక్ ఇచ్చింది. ట్రైలర్ చాలా బాగుంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించి, బాగా డబ్బులు తెచ్చిపెట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు. ఈ చిత్రంలో జాకీష్రాఫ్, ప్రియమణి, సన్నీలియోన్, సారా అర్జున్ తదితరులు నటిస్తున్నారు.





## ఏలేశ్వరం ఘటనపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరా

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏలేశ్వరం గురుకులంలో విద్యార్థినులకు అస్వస్థతపై ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ ఆరా మెరుగైన వైద్య సేవలు అందించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ కు ఆదేశం కాకినాడ జిల్లా ఏలేశ్వరంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకులంలో 30 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు. ఈ రోజు ఉదయం నుంచి కడుపు నొప్పి విరేచనాలతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. ఈ విషయం తెలియగానే కాకినాడ జిల్లా కలెక్టర్ తో ఉపముఖ్యమంత్రి మాట్లాడారు. విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలందించే ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలని ఆదేశించారు. వీరికి చికిత్స నిమిత్తం ఏలేశ్వరంఒ ఆసుపత్రికి స్పెషలిస్టులను పంపిం చాలన్నారు. గురు కులంలో విద్యార్థినులకు అందించిన ఆహారం, తాగు నీరు పరీక్షలు చేయించాలని స్పష్టం చేశారు.



## పార్టీ పట్టించుకోవడం లేదు జనసేనలోకి వెళ్తున్నానని ప్రచారం చేస్తున్నారు

**- మాజీ మంత్రి బాలినేని కీలక వ్యాఖ్యలు**

**ఒంగోలు, ప్రభాతవార్త :** మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీలో రెబల్. పార్టీని డైరెక్టుగా కామెంట్ చేయడమే కాదు. పార్టీ తప్పులను ఓపెన్‌గా చెప్తుంటారు బాలినేని. ఒంగోలులో ఓటమి తరువాత బాలినేని పార్టీ మారతారని ఆయన జనసేనలోకి వెళ్తున్నారన్న చర్చ జోరుగా సాగుతుంది. వైసీపీలో ఎన్నికల ముందు నుండే అంటీముటనట్లుగా ఉంటున్న బాలినేని ఇప్పుడు పార్టీ మార్పు ఖాయమన్నది ఆ ప్రచార సారాంశము. అయితే పార్టీ మార్పుపై మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాస గృహంలో తనను కలిసిన విలేకర్లతో ఆయన ఈ విధంగా స్పందించారు. ఈవీఎంలపై తాను చేస్తున్న పోరాటానికి కనీసం పార్టీ పట్టించుకోవడం లేదన్నారు. పార్టీకి చెబుదామంటే కనీసం వినే పరిస్థితుల్లో లేదన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేశానని అన్నారు. అయినా ఎవరు తనవైపు చూడటం లేదన్నారు. తాను జనసేనలోకి వెళ్తున్నానని చేస్తున్నారని, బహుశ జనసేనలోకి వెళ్ళకుండా ఉండేందుకు కూడా తనపై ఇలా ఆరోపణలు చేస్తున్నారేమోనని బాలినేని వ్యాఖ్యానించారు. తనకు ప్రజలు మద్దతుగా ఉన్నారని, ఎవరికి భయపడేది లేదన్నారు. నేను ప్రజలకు సేవకుడినని, ప్రకాశం జిల్లా ప్రజలు నా వెన్నంటి ఉండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని వారి కోసం ఏమి చేయడానికైనా తాను సిద్ధమేనని ఆయన పేర్కొన్నారు. తనకు ప్రజలు మద్దతుగా ఉన్నారని, ఎవరికి భయపడేది లేదన్నారు.

## జగన్ హయాంలో డిస్కంల అప్పులు తీర్చడానికి మళ్లీ అప్పులు:మంత్రి గొట్టిపాటి

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వపాలనలో విద్యుత్ వ్యవస్థ సర్వనాశనం అయ్యిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రిజగన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల కారణంగా డిస్కంల పనితీరు దారుణంగా పడిపోయిందని తెలిపారు. గడిచిన ఐదేళ్ల కాలంలో డిస్కంల అప్పుడు అంతకంతకు పెరిగాయని ఆరోపించారు. డిస్కంల అప్పులు పేరు చెప్పి కరెంటు బిల్లులు పెంచి జగన్ రెడ్డి ప్రజల రక్తం తాగారని మండిపడ్డారు. నాడు చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్లఓ ఒక్కసారి కూడా కరెంట్ బిల్లులను పెంచింది లేదన్నారు. అయితే జగన్ రెడ్డి మాత్రం ఐదేళ్ల కాలంలో 9 సార్లు విద్యుత్ చార్జీలను పెంచారని దుయ్యబట్టారు. డిస్కంల పేరు చెప్పి జగన్ విద్యుత్ చార్జీలు పెంచినా డిస్కంలకు ఒరిగింది ఏమీ లేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. అంతేగాకుండా వైసీపీ హయాంలో అప్పుడు 79 శాతం పెరిగినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం అప్పు తెస్తే కాని నడపలేని స్థితిలో డిస్కంలు ఉన్నాయని మంత్రి గుర్తు చేశారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన సబ్సిడీలు ఇతర మొత్తాలు కలిపి ఇప్పటికి రూ.34954 కోట్లను బకాయిలుగా ఉన్నాయని తెలిపిన మంత్రి వైసిపి ఏలుబడిలో డిస్కంల అప్పులు కట్టడానికి మళ్లీ మళ్లీ అప్పులు చేశారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో ఉన్న పరిస్థితిని మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి రవి కుమార్ పేర్కొన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత డిస్కంల పనితీరు దారుణంగా పడిపోయిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. వాటి పని తీరు ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రేటింగ్‌లో కూడా మన డిస్కంల ఏ నుంచి బీ, సీ ,డీ కేటగిరిలకు పడిపోయినట్లు గుర్తు చేశారు రేటింగ్ పడిపోవడంతో అప్పులపై వడ్డీ రేటు పెరిగిందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన సమయంలో కూడా చంద్రబాబు నాయుడు విధానపరమైన నిర్ణయాల కారణంగా డిస్కంల పనితీరులో ఏ రేటింగ్ ఉండేవని గుర్తు చేశారు. విభజనసమయంలో ఏపీ చాలా ఇబ్బందులు ఎదుర్కొందని సవాళ్లు మనకు కొత్తమేమీ కాదని అన్నారు. విద్యుత్ వ్యవస్థను పటిష్టం చేయడంలో చంద్రబాబు నాయుడుకు మంచి ట్రాక్ రికార్డ్ ఉందని చెప్పారు. సీఎం ఇప్పుడు విద్యుత్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు. త్వరలోనే అప్పులను తగ్గించి, డిస్కంలను గాడిలో పెట్టేలా చర్యలు చేపట్టనున్నట్లు స్పష్టంచేశారు. కేంద్ర ప్రభుత్వ రేటింగ్ ల్లో ఏ ప్లస్ కోసం తాము ఆరాటపడమని తెలిపిన ఆయన మా పనికి తగ్గ ఫలితాలు రానున్న రోజుల్లో ప్రజలు చూస్తారని వివరించారు. ఎట్టిపరిస్థితుల్లో కూడా ప్రజల మీద అధిక బారం వేసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.



## కానిస్టేబుల్ పోస్టులకు త్వరలో దేహదారుఢ్య పరీక్షల షెడ్యూల్!

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వం హయాంలో అర్ధవంతంగా ఆగిపోయిన కానిస్టేబుల్ పోస్టుల నియామక ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాట్లుచేస్తుంది. కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి సంబంధించి కోర్టులో కొన్ని కేసులు నమోదైన సంగతి తెలిసిందే. వీటిపై న్యాయ నిపుణుల అభిప్రాయం తీసుకుని తదుపరి కార్యాచరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై ఇప్పటికే డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు, పోలీసు నియామక మండలి ఛైర్మన్ పీహెచ్‌డీ రామకృష్ణ సమీక్షలు నిర్వహించారు.ఆగస్టు నెలాఖరులోగా నియామక ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6100 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి 2022 నవంబరు 28న నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. గతేడాది జనవరి 22న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించగా ఈ పరీక్షకు 458219 మంది హాజరయ్యారు. గతేడాది ఫిబ్రవి 5న ఈ ఫలితాలు కూడా వెలువడ్డాయి. వీరిలో తదుపరి దశకు 95209 మంది అభ్యర్థులు ఎంపిక య్యారు. అర్హత సాధించిన వారిలో 77876 మంది పురుషులు, 17332 మంది మహిళలు ఉన్నా రు. వీరికి అదే ఏడాది 13 నుంచి 20వ తేదీ వరకూ ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్‌లు నిర్వ హించాల్సి ఉంది. ఈ మేరకు హాల్ టికెట్లు కూడా జారీ చేశారు. అయితే ఈ ప్రక్రియ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వల్ల ఆగిపోయింది. ఆ ఎన్నికలైపోయాక కూడా నియామక ప్రక్రియ కొనసాగించలేదు. ఇక అప్పటి నుంచి ఈ పోస్టుల భర్తీ గురించి పట్టించుకున్నా నాథుడే లేడు ఇటీవల అధికారం చేపట్టిన ఎన్డీయే ప్రభుత్వం ఆ నియామక ప్రక్రియ కొనసాగింపు బాధ్యత తీసుకుంది.

ప్రిలిమినరీ పరీక్ష అనంతరం తదుపరి దశకు ఎంపికైన 95208 మంది అభ్యర్థులకు రెండో దశలో దేహదారుఢ్య, శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహించాలి.


నోటిఫికేషన్ జారీ కంటే రెండేళ్ల ముందు నుంచే అభ్యర్థులు కోటి ఆశలతో ఈ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు.

## ఇసిని కలిసిన వైఎస్సార్సీ బృందం

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయంలో ఎన్నికల ప్రధానాధికారిని కలిసింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బృందం ఏపీ సీఈవోను కలిసిన టీమ్‌లో మాజీ మంత్రులు అంబటి రాంబాబు మెరుగ నాగార్జున ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితర నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మే 13న తేదీన ఎన్నికలు జరిగితే జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వచ్చాయి. కూటమి గెలుపు షాక్ ఇచ్చింది . మొదట నమ్మలేకపోయాం అన్నారు. అయితే ఓట్ ఫర్ డెమాక్రసీ అనే సంస్థ పోలింగ్‌పై అనుమానాలు వ్యక్తం చేసింది. భారత ఎన్నికల సంఘం ఈ అనుమానాలు నివృత్తి చేయాలన్నారు. ఏ లోపం లేకుండా ఎన్నికలు జరిగాయని చెప్పాల్సిన బాధ్యత ఈసీకి ఉందన్న ఆయన ఎన్నికలయ్యాక ఏపీలో 68.12 శాతం పోలింగ్ పూర్తి అయిందని ఈసీ చెప్పింది. తర్వాత 76.5 శాతానికి పెరిగింది. ఫైనల్‌గా 80.66 శాతంగా ప్రకటించారు. కౌంటింగ్ సమయంలో 82 శాతం పోలింగ్ జరిగినట్లుగా ఈసీ చెప్పిందన్నారు.

## సెప్టెంబర్ 13న అన్నా క్యాంటిన్ ప్రారంభం త్వరలో టిడ్కో గృహాలు: కమిషనర్ ఎం.రమేష్‌బాబు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మున్సిపాలిటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి తనకు అవకాశం ఉన్నంత వరకు కృషి చేసానని పొన్నారు మున్సిపాలిటికి బదిలీ అయిన కమిషనర్ ఎం.రమేష్‌బాబు తెలిపారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ తన 3 సంవత్సరాల పరిపాలనలో నాయకుల సహాకారంతో సూచనలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు.వచ్చే నెల 13న శ్రీకాళహస్తిలోని జయరామారావు పార్కు వద్ద, ఏరియా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన అన్నా క్యాంటిన్లను పునఃప్రారంభానికి సిద్ధం చేసినట్లు వివరించారు.అలాగే రాజీవ్‌నగర్ వద్ద నిర్మించిన టిడ్కో గృహాలను త్వరలోనే లబ్దిదారులకు అందించుటకు ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. గత ఐదేళ్ళుగా ఆగిన టిడ్కో గృహాలకు సంబంధించి తుది మెరుగులు దిద్దుతున్నామన్నారు. 2017లో ఆరువేల గృహాలు మంజూరు కాగా వివిధ సాంకేతిక కారణాలతో 2వేల గృహాలు రద్దు అయినట్లు కమిషనర్ వివరించారు. మిగిలిన 4వేల ఇళ్ళ నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చిందన్నారు. అక్కడ మంచినీటి సదుపాయం,గృహాల ప్యాచ్ వర్కులు కాంట్రాక్టర్ చేపట్టారన్నారు.



**రెండు సార్లు పని చేసే భాగ్యం:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో తనకు శివయ్య రెండు సార్లు పని చేసే భాగ్యం కల్గించారన్నారు.ఇక్కడ పని చేయటం ఓ తీయని అనుభూతి అన్నారు. పట్టణ ప్రజలతో పాటు శివయ్య సేవకు అవకాశం లభించిందన్నారు.తాను 2017నుంచి 2019 వరకు శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డిగా ఉన్నప్పుడు పని చేసానన్నారు. అప్పటిలో అమృతపథకంలో స్వర్ణముఖి నదిలో ఎస్‌టిపి నిర్మాణం చేపట్టామన్నారు. అది 80శాతం పూర్తి కావచ్చిందని వివరించారు. ఎంతో కాలంగా శ్రీకాళహస్తి ప్రజలు హిందూశ్మశానం లేక ఇబ్బందులు పడుతుంటే స్వర్ణముఖి నదిలో 13 ఎకరాలను రెవెన్యూ అధికారులు కేటాయించగా దానికి ప్రహారి గోడ నిర్మించామన్నారు. ఇక్కడ పని చేయటం తన పూర్వ జన్మ సుకృతం అన్నారు.

**కొత్త ప్రణాళికలకు రూపకల్పన:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన మున్సిపాలిటి అభివృద్ధికి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో కొత్త ప్రణాళికలు రూపొంచినట్లు కమిషనర్ రమేష్‌బాబు వివరించారు. ముఖ్యంగా పుణ్యక్షేత్రంలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా పారిశుద్ధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు.

# తిరుమల సమాచారం

## తిరుమలలో కాళీయమర్ధనుడికి అభిషేకం



**తిరుమల,ఆగస్ట్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో గోకులాష్టమి పర్వదినం సందర్భంగా మంగళవారం ఉదయం గోగర్భమ్‌డ్యామ్ వద్దఉన్న కాళీయమర్ధన శ్రీకృష్ణుడికి ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. టిటిడి ఉద్యానవనవిభాగం ఆధ్వర్యంలో డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు సమక్షంలో కాళీయమర్ధన కృష్ణుడి విగ్రహానికి పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపునీళ్ళు, కొబ్బరిజలంతో విశేష అభిషేకం చేశారు. అనంతరం అన్నప్రసాదాలను నివేదించి భక్తులకు పంపిణీ చేశారు. తిరుమల యువకులు ఉత్సాహంగా ఉట్టికొట్టి సంప్రదాయంగా పాల్గొన్నారు.

**-వేడుకగా కృష్ణాష్టమి ఆస్థానం:** కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా మంగళవారం రాత్రి తిరుమలేశుని ఆలయంలోని బంగారువాకిలిలో ముఖమండపంలో రాత్రి 8గంటల నుండి 10గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం జరిగింది. ఆలయ అర్చకులు, వేదపండితులు వేదమంత్రోచ్చరణలతో ఈ ఆస్థానం నిర్వహించారు. బంగారుసర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామిని వేంచేపుచేసి నివేదనలు సమర్పించారు.

ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవిభూదేవి అమ్మవార్లకు శ్రీకృష్ణస్వామికి ఏకాంత తిరుమంజనం నిర్వహించారు. ద్వాదశారాధనంతో ఆస్థానం ముగిసింది. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం దంపతులు, విఎస్ఒ అల్లంసురేంద్ర అర్చకులు పాల్గొన్నారు.

## గోవులను రక్షించుకుందాం.. సంస్కృతిని కాపాడుకుందాం

**- గోపూజలో టిటిడి ఇఒ శ్యామలరావు**



**తిరుమల,ఆగస్ట్ 27ప్రభాతవార్తప్రతినిధి:** వేదాలు,పురాణాల్లో పేర్కొన్న విధంగా సకల దేవతాస్వరూపులైన గోవులను రక్షించి, సనాతన హైందవ దర్మాన్ని కాపాడుకోవాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు పిలుపునిచ్చారు. మంగళవారం టిటిడిలో గోకులాష్టమి సందర్భంగా తిరుపతిలోని ఎస్వీగోశాలలో గోపూజ మహోత్సవం జరిగింది. తిరుపతి ఎంఎల్‌ఎ ఆరణి శ్రీనివాసులు, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డితో కలసి ఇఒ ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ సాంప్రదాయంలో గోవుకు ప్రముఖ స్థానం ఉందన్నారు. గోవును హిందువులు గోమాతగా పూజిస్తున్నారన్నారు. గోశాలలో పశువుల షెడ్లవద్ద ఉంచిన బెల్లం, బియ్యం, పశుగ్రాసాన్ని భక్తులు స్వయంగా పశువులకు తినిపించే అవకాశాన్ని టిటిడి కల్పించిందన్నారు. గోవును పూజించడం వల్ల పాడిపంటలు పుష్కలంగా పండి లోకం సుభిక్షంగాఉంటుందన్నారు. ఇక్కడ గోవులకు పూజలు చేసి,దాణా తినిపించారు.

## అందరికీ శుభాలు కలగాలి : విశ్రాంత సిజెఐ జస్టిస్‌రమణ



**తిరుమల,ఆగస్ట్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ తెలిపారు. మంగళవారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన ఇష్టదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.

టిటిడి అదనపు ఇఒ చిరు మామిళ్ళ వెంకయ్యచౌదరి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## విజయవాడలో 29న గిడుగు రామమూర్తి పంతులు జయంతి వేడుకలు

**తెలుగు భాషా పరిరక్షణపై జాతీయ స్థాయి కవి సమ్మేళనం**

**గిడుగు జాతీయ భాషా సాహిత్య కళా సేవా రంగాల పురస్కారాల ప్రదానం**

**విజయవాడ,ఆగస్టు27,ప్రభాతవార్తప్రతినిధి:** నవ్యాంధ్ర రచయితల సంఘం సారథ్యంలో గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ శంకరం వేదిక ఆధ్వర్యంలో తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతివేడుకలు ఆగస్టు 29 గురువారం ఉదయం 10 గంటలకు విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జరుగనున్నాయి. తెలుగు భాషా పరిరక్షణమై జాతీయ స్థాయి కవి సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో గిడుగు జాతీయ భాషా సాహిత్య కళా సేవా రంగాల పురస్కారాల ప్రదానం వుంటుంది. నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు బిక్కి కృష్ణ సభాధ్యక్షత వహించే ఈ వేడుకలకు ఎన్టీఆర్ లిటరేచర్ వెబ్సైట్ కమిటీ చైర్మన్ టిడి జనార్థన్ ముఖ్యఅతిథిగా హాజరవుతారు. ఆంధ్రప్రభ సంపాదకులు వైయస్సార్ శర్మ, తెలుగు వన్ వ్యవస్థాపకులు కంఠంనేని రవి శంకర్, సాహితీవేత్త జెల్ది విద్యాధరరావు గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి కాంతికృష్ణ శంకరం వేదిక అధ్యక్షులు యలవర్తి ధనలక్ష్మి, సంఘసేవకులు కె.శ్రీనివాస్ గౌడ్ హాజరవుతారు. కవి సమ్మేళనం కార్యక్రమం కోసం 9246415150 నెంబరులో సంప్రదించవచ్చు.

## పాఠశాలలకు క్రీడా ప్రతిభా అవార్డులు

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ క్రీడా దినోత్సవం ఆగస్టు 29వ తేదీన పురస్కరించుకుని 20243-24 విద్యా సంవత్సరంలో పాఠశాలక్రీడాలలో అత్యంత ప్రతిభ కనబరిచిన జిల్లాకు 5 చొప్పున మొత్తం 130 పాఠశాలలకు క్రీడా ప్రతిభా అవర్డాలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు వి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. పాఠశాలలో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జాతీయ క్రీడా దినోత్సవం రోజున అన్ని పాఠశాలలో క్రీడా దినోత్సవం రోజున క్రిదల యొక్క ప్రాముఖ్యత తెలియజేయాలని అదేవిధంగా క్రీడా ప్రతిభ అవార్డుల ప్రధాన కార్యక్రమంలో జిల్లా అధికారులు మరియు రాజకీయ ప్రముఖుల చేతుల మీదగా అవార్డు సాధించిన పాఠశాల లను గౌరవించాలని జిల్లా విద్యాశాఖ అధికారు లకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగినది. రాష్ట్ర స్థాయిలో 1040 పాయింట్లతో మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ మెయిన్ కడప వారికి ప్రథమ స్థానం, జిల్లా పరిషత్ హై స్కూల్ , నున్న ఎన్టీఆర్ జిల్లా 1008 పాయింట్లతో రెండవ స్థానం, ఏ ఎం జి హై స్కూల్ చిలకలూరి పేట 963 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు.

## సిఐ క్షమాపణకు ఎమ్మెల్యే జెసి పట్టు

**అక్రమ ఇసుక రవాణాపై ఇరువురి మధ్య వాగ్వాదం**

**వర్షంలోనూ ఆగని ఎమ్మెల్యే నిరసన**



వర్షంలో తడుస్తూనే ఆందోళనలో పాల్గొన్న ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి

**తాడిపత్రి, ఆగస్టు 27, ప్రభాతవార్త:** అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసే విషయంలో కఠినంగా వ్యవహరించాలన్న ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి ఆదేశాలను సీఐ లక్ష్మికాంత్‌రెడ్డి ధిక్కరించడంపై మంగళవారం తాడిపత్రిలో ఉద్రిక్తత నెలకొంది. పెన్నానది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలపై కేసు నమోదు చేయాలని ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి సీఐ లక్ష్మికాంత్‌రెడ్డిని ఆదేశించడం, నీవు చెబితే వినాలా అంటూ సీఐ సమాధానం చెప్పడంతో ఇరువురి మధ్య ఫోన్‌లో వాగ్వాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ఎమ్మెల్యే తన అనుచరులతో కలసి కడపరోడ్డులోని రూరల్ పోలీసు స్టేషన్ వద్దకు తరలివచ్చారు. పోలీసు స్టేషన్ ఎదుట బైఠాయించిన అనుచరులు సీఐకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైసీపీ సీఐ డౌన్ డౌన్ అంటూ వర్షంలో తడుస్తూనే ఆందోళన చేపట్టారు. డీఎస్పీ జనార్ధన్‌నాయుడు, పట్టణ సీఐ నాగేంద్ర ప్రసాద్‌లు సంఘటనా స్థలానికి తరలివచ్చి ఎమ్మెల్యేకు నచ్చచెప్పినా, ఎస్పీ జగదీష్‌తో ఫోన్‌లో మాట్లాడించినా ఎమ్మెల్యే ససేమిరా అంటూ దాదాపు నాలుగున్నర గంటలపాటు నిరసనలో పాల్గొన్నారు.

భారీగా ట్రాఫిక్ స్థంబించి పోవడంతో సీఐ లక్ష్మికాంత్‌రెడ్డితో పోలీసు ఉన్నతాధికారులు మాట్లాడించారు.

డీఎస్పీ ఫోన్ ద్వారా వీడియో కాల్ చేయించి సీఐతో క్షమాపణ చెప్పించడంతో ఎమ్మెల్యే ఆందోళన విరమించారు.

## గోవిందుని మహాద్వార గోపురానికి రంగులు

**తిరుమల,ఆగస్ట్ 27ప్రభాతవార్తప్రతినిధి :** ఏడు కొండల వేంకటేశ్వరునికి అక్టోబర్‌లో జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు తిరుమల ముస్తాబవుతోంది. ఇందులో బాగంగా ఆలయం మహా ద్వారం గోపురానికి రంగులు వేసే పనిలో కార్మికులు నిమగ్నమయ్యారు. గోపురాలకు రంగులు వేయడం, విద్యుద్దీపాలంకరణలు చేయడం వంటివి భక్తితో జరగాలి. కార్మికులు అత్యంత జాగ్రత్తతో గోపురాలకు రంగులు వేసే పని మంగళవారం మొదలు పెట్టారు. ఆలయ మాఢవీధుల్లో రంగురంగుల రంగవల్లులు, గ్యాలరీలు అలంకరణ, వాహనమండపం పరిసరాల్లో రంగువల్లులు తీర్చిదిద్దడం వంటివి చేయనున్నారు.


**MUNICIPAL CORPORATION : TIRUPATI**

The Commissioner, Municipal Corporation, Tirupati invites Tender on e- Procurement platform from the "eligible contractors" for the following Works.

| IFB No. | Name of the work | No of Works | ECV amount in Rupees in Lakhs |
|---|---|---|---|
| IFB No: 16,18, 20/GEN/ 24 - 25/ TO, Dated : -08-2024 | Construction of Commissioners Camp Office, Construction of School Building and Toilets & Providing CC Road and UDS Replacement | 3 Works | 228.93 |
| Total | | 3 Works | 228.93 |

"For particulars please contact Municipal Engineer during office working hours (or) see e- Procurement market place : https://tender.apeprocurement. gov.in

**Sd/- Commissioner**
Municipal Corporation, Tirupati.

# ఘనంగా డాక్టర్ పివిజి శత జయంతి ఉత్సవాలు



**విజయనగరం, ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి** :మాన్సాస్ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ పీవీజీ రాజు శత జయంతి ఉత్సవాలు సోమవారం జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, శాసనసభ స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడు, మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి,ఎంపీలు కలిశెట్టి అప్పల నాయుడు, సీఎం రమేష్, శ్రీభరత్ ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. డాక్టర్ పీవీజీ రాజు జీవిత చరిత్రపై రూపొందించిన పుస్తకాన్ని ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. పీవీజీ మనుమరాలు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజుతో పాటు ఉత్తరాంధ్రాకు చెందిన పలువురు శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఎస్పీ వకుల్ జిందల్, మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు శ్రీనివాసరావు, జనసేన, బీజేపీకి చెందిన పలువురు నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ప్రారంభం

**విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త** సోమవారం తెల్లవారు జామున ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ స్థానిక ఆర్ కె బీచ్ వద్ద ప్రారంభమయ్యింది. ర్యాలీ నిర్వహణకు పోర్టు స్టేడియంలో అన్ని ఏర్పాట్లూ చేసినప్పటికి రాత్రి వర్షం కారణంగా ట్రాక్ అంతా తడిసిపోయింది. బురదగా ఉండి జారుతుందనే కారణంతో జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ సూచనతో అధికారులు ర్యాలీని బీచ్ రోడ్డులో నిర్వహించారు. వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా అభ్యర్థులు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అధికారులు దానికి తగిన ఏర్పాట్లు చేశారు.

# యాంటీ నార్కోటెక్ పంజా, భారీగా గంజాయి, సొత్తు స్వాధీనం



అక్రమ గంజాయి రవాణాదారులను విలేకరులకు ప్రదర్శిస్తున్న ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమీషనర్

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలనే ఉద్దేశంతో పటిష్టమైన కార్యాచరణతో వంద రోజుల యాక్షన్ ప్లాన్ ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమీషనరేట్ అమలు చేస్తోంది. ఇందులో భాగంగా అను మానమున్న ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేసి నిందితులను అదుపు లోకి తీసు కుంటుంది. ఈ క్రమంలో తాజాగా విజయవాడ పోలీస్ కమి షనరేట్ పరిధిలో గంజాయి క్రయ విక్రయాలు జరుపుతున్న 11 మంది నిందితులను అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్దనుంచి సుమారు 24 కేజీల గంజాయిని దొంగిలించబడిన రూ.3లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నారు.నిందితులను పోలీసులు మీడియా ఎదుట ప్రదర్శించారు.ఈ నిందితులను జ్యూడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు పర్యవేక్షణలోని యాంటీ నార్కోటెక్ సెల్ కమిషనరేట్ పరిధిలో ఉన్న సిటీ టాస్క్ ఫోర్స్ లా అండ్ ఆర్డర్ పోలీసులు సంయుక్తంగా గంజాయి రవాణా విక్రయం కొనుగోలు సరఫరా వంటి అంశాల్లో కీలకంగా ఉన్న నిందితులను అరెస్ట్ చేస్తున్నారు. ప్రత్యేక బృందాలుగా విడిపోతున్న యాంటీనార్కోటిక్ సెల్ గంజాయి నిందితులపై ఉక్కుపాదం మోపుతోందని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు తెలిపారు. డ్రగ్స్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# అన్నా క్యాంటీన్ నిర్వహణకు సెల్కాన్ సిఎండి వై.గురుస్వామినాయుడు భూరి విరాళం

సిఎం చంద్రబాబుకు రూ.26.35లక్షల చెక్కు అందచేత



**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నా క్యాంటీన్ నిర్వహణకు సెల్కాన్ సీఎండీ వై.గురుస్వామినాయుడు భూరి విరాళం ఇచ్చారు.ఈ నెల 31 తన జన్మదినం సందర్భంగా రాష్ట్రంలో ఇప్పుడు నడుస్తున్న 100 క్యాంటీన్లలో ఒక్క రోజు భోజన ఖర్చు కింద రూ.26.25లక్షల చెక్కును సీఎం చంద్రబాబుకు అందజేసారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లకు విరాళం ఇచ్చినందుకు చంద్రబాబు ఆయన్ని అభినందించారు.అన్న క్యాంటీన్ నిర్వాహణతో అమరావతి నిర్మాణానికి ప్రజలు విరివిగా సహకారం అందించాలని కోరారు.అన్నా క్యాంటీన్లకు ఎవ్వరికి వారు తమ స్థాయికి తగినట్లుగా విరాళాలను అందించవచ్చునని సీఎం చంద్రబాబు తెలిపారు.కేవలం రూ.అయిదులతో అన్న క్యాంటీన్లలో నాణ్యమైన ఆహారం అందించబడుతుందన్నారు. పేదలుకు కడపు నింపే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.జన్మదిన కార్యక్రమాలకు,ఇతర సందర్భాల్లో అన్న క్యాంటీన్ల నిర్వహణకు విరివిగా విరాళాలు ఇవ్వాలన్నారు.ఇందుకు ప్రభుత్వం తిరుపతి నిత్యాన్నదాన ట్రస్టు ద్వారా ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తుందన్నారు.హరే కృష్ణ సంస్థ ద్వారా ఇక్కడ భోజనం అందిస్తోందన్నారు.నిజానికి భోజనం తయారీ ఖర్చు ఎక్కువైనా ప్రభుత్వ భరిస్తుందన్నారు.పేదవాడికి పట్టెడన్న పెట్టడం ఈ పథకం ఉద్దేశమన్నారు.

# వాడ వాడల గోకులాష్టమి వేడుకలు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వాడ వాడల్లో సోమవారం గోకులాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు, సంబరాలు నిర్వహించారు. పలు సంస్థలు, యాదవ్ సంఘాలు, పాఠశాలల్లో అంగరంగ వైభవంగా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం గోకులాష్టమి సందర్భంగా 'సప్త గోకులంలో' భక్తి శ్రద్ధలతో గోకులాష్టమి పూజలు నిర్వహించారు. పండగలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సప్త గోకులంలో వెలసిన శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ బద్దంగా ఆలయ పారోహితులు అర్ధగిరి స్వామి పూజలు నిర్వహించగా ఆలయ కార్యనిర్వ హణాధికారి ఎస్వియస్ఎస్ మూర్తి, డెప్యూటీ ఇవో ఎస్ ఆర్ కృష్ణారెడ్డి,ఎసి మల్లికార్జున్ ప్రసాద్లు హాజరయ్యారు. సోమవారం కావటంతో ఆలయానికి వచ్చిన భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.కాగా శ్రీకాళహస్తీశ్వ రాల యానికి అనుబంధంగా భరద్వాజతీర్థంలో ఉన్న గోశాలలో వెలసిన శ్రీకృష్ణుని విగ్రహానికి పూజలు నిర్వహించారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలి



సభ్యత్వ నమోదులో గుజరాత్తో పోటీపడాలి

రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మెదక్ ఎంపి రఘునందనరావు పిలుపు

జాతీయవాదం ఉన్న ఏకైకపార్టీ బిజెపి: చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**మొయినాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త** : బిజెపి పుట్టినప్పుడు దేశంలో రెండు ఎంపీ సీట్లు గెలిచింది, అది ఒక్కటి గుజరాత్, తెలంగాణలో మాత్రమే గెలిచిందని, గుజరాత్‌లో బిజెపి 7 సార్లు అధికారంలోకి వచ్చింది, తెలంగాణలో ఏమైందని తెలంగాణలో అధికారంలోకి రావడం ఇంకా ఎంతో దూరంలో లేమని, గట్టిగా పనిచేసి సభ్యత్వ నమోదును సక్రమంగా చేయగలిగితే వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని, స్థానిక ఎన్నికల్లో సత్తా చాటితే వచ్చే ఎన్నికల్లో అధికారం మనదేనని మెదక్ ఎంపి రఘునందన్ రావు అన్నారు. సోమవారం మొయినాబాద్ మండ లంలోని అజీజ్‌నగర్ చౌరస్తాలో ఉన్న చాందిని గార్డెన్‌లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బోక్క నర్సింహారెడ్డి అద్యక్షతన భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా రఘునందర్‌రావు మాట్లాడుతూ బిజెపి పార్టీ కార్యాకర్తల పునాదుల నుండి ఎదిగిన పార్టీ అని, పార్టీ ఎదుగాలంటే పార్టీ బలం సభ్య త్వ నమోదు ప్రధానమైనదన్నారు. అధికారానికి బిజెపి దగ్గరలో ఉందని, 16 ఎంపీల్లో 8 గెలిచామన్నారు, రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావాలంటే సభ్యత్వనమోదు అతికీలకమన్నారు. సభ్యత్వ నమోదులో గుజరాత్‌తో తెలంగాణ పోటీ పడాలన్నారు, తెలంగాణలో రంగారెడ్డి జిల్లా ముందుండాలన్నారు, నాకు పార్టీ పెద్దలు రంగారెడ్డి జిల్లా కు సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్‌గా ఏ నమక్కంతో పంపించారో, రంగారెడ్డి జిల్లా పార్టీ నాయకులు, కార్యాకర్తలు ఆ నమ్మకం నిల బెట్టాలన్నారు, సెప్టెంబర్ 1న దేశప్రధాని నరేంద్ర మోడీ, నడ్డా సమక్షంలో మొదటి సభ్యత్వ నమోదు తీసుకోని ఈ కార్యాక్రమానికి ప్రారంభిస్తారని తెలంగాణలో సెప్టెంబర్ 3న మొదలవుతుందన్నారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధికంగా సభ్యత్వ నమోదు 18కోట్ల పైన బిజెపి పార్టీ కి మాత్రమే ఉందన్నారు, దేశంలో జాతీయవాదం ఉన్న ఏకైక పార్టీ బిజెపి పార్టీనే అన్నారు, కాంగ్రెస్ పార్టీకి ఏ వాదం ఉందో వారికి తెలియని స్థితిలో ఉన్నారని, రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని, రంగారెడ్డి జిల్లాకు రఘునందన్ లాంటి మంచి మేదస్సు కలిగాన వ్యక్తిని ఇన్‌చార్జ్‌గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# త్వరలో రెగ్యులర్ డిహెచ్ నియామకం

ప్రభుత్వానికి ఐదుగురి పేర్లతో జాబితా

వారం రోజుల్లో ప్రధాన ఆస్పత్రులకు సూపరింటెండెంట్లు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త** : తెలంగాణ ప్రజారోగ్య సంచాలకుడి (డైరెక్టర్ ఆఫ్ హెల్త్) పోస్టు రెగ్యులర్ హోదాలో త్వరలో భర్తీ కానుంది. ప్రస్తుతం ఇన్‌చార్జి డిహెచ్‌గా డా.రవీందర్ నాయక్ కొనసాగుతున్నారు. ఇటీవలే వైద్య, ఆరోగ్య శాఖలో బదిలీల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో ప్రభుత్వం రెగ్యులర్ డిహెచ్ నియామకంపై దృష్టి సారించింది. ఈ పోస్టుకు అర్హత ఉన్న వారి జాబితాను పంపాలని ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా ఇన్‌చార్జి డిహెచ్‌ను ఆదేశించారు. దీంతో ఇన్‌చార్జి డిహెచ్ సీనియార్టీ ప్రకారం ఐదుగురి పేర్లతో జాబితాను పంపారు. ఈ జాబితాలో ప్రస్తుతం ఇన్‌చార్జిగా కొనసాగుతున్న డా.రవీందర్‌నాయక్‌తో పాటు అమర్‌సింగ్ నాయక్, మోజీరాం రాథోడ్, డా.కె.పద్మజ, డా.పుష్ప ఉన్నారు. కాగా, సీనియార్టీ ప్రకారం ముందు వరుసలో ఉన్న వారికి డిహెచ్ బాధ్యతలు అప్పగించాలనే నిబంధనలు ఉన్నందున డా.రవీందర్ నాయక్‌కే ఆ పదవి దక్కే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వం కూడా సీనియార్టీనే ప్రాతిపదికగా తీసుకునే అవకాశం ఉందని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదిలా ఉండగా, రాష్ట్రంలోని 18 బోధనాసుపత్రులకు ఈనెలాఖరు నాటికి సూపరిండెంట్ల నియామకం జరుగనుంది.



చంద్రబాబును బాలయ్య 50 ఏళ్ల సినీ ప్రస్థానం కార్యక్రమానికి ఆహ్వానిస్తున్న చలనచిత్ర పరిశ్రమకు చెందిన ప్రతినిధులు

# బాలయ్య 50 యేళ్ల సినీ ప్రస్థానం

## చంద్రబాబుకు ఆహ్వానం

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రఖ్యాత చలనచిత్రనటుడు,హిందుపురం ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణ చలనచిత్ర రంగంలో ప్రవేశించి 50ఏళ్ళు అవుతుంది.ఈ సందర్భంగా సెప్టెంబర ఒకటో తేదీన గ్రాండ్‌గా వేడుకను నిర్వహిస్తోంది.ఇందుకు సంబంధించిన ఆహ్వానపత్రాన్ని చలనచిత్ర మండలి తరపున సీఎం చంద్రబాబుకు అందించి,తప్పనిసరంగా కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు.ఇందుకు సానుకూలరీతిలో చంద్ర బాబు స్పం దించారు. నటసింహ నందమూరి బాలకృష్ణ సినీ రంగ ప్రవేశం చేసి 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సెప్టెంబర్ 1న హైదరాబాద్ హైటెక్స్ నోవోటెల్ హోటల్లో తెలుగు సినీ పరిశ్రమ ఆధ్వర్యంలో గ్రాండ్ గా సెలబ్రేషన్స్ ని ప్లాన్ చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుని సినీ ఇండస్ట్రీ తరపున ఆహ్వానించారు. తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ హానరబుల్ సెక్రటరీ టి.ప్రసన్నకుమార్ తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ హానరబుల్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, నిర్మాత కె.ఎల్.నారాయణ , నిర్మాత జెమినీ కిరణ్, నిర్మాత డిస్ట్రిబ్యూటర్ కొమ్మినేని వెంకటేశ్వరరరావు తదితరులు హైదరాబాద్ లో ఉన్న చంద్రబాబుని నేడు కలిశారు. ఈ వేడుకకు రావాల్సిందిగా సీఎం కు ఆహ్వానపత్రం అందజేశారు. దీనికి చంద్రబాబుకి సానుకూలంగా స్పందించారు. అలాగే ఇండస్ట్రీ సమస్యలను విశేషాలను వారినుంచి అడిగి తెలుసుకున్నారు.

# ఘనంగా శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు

## - నమోకృష్ణ, నమోకృష్ణ అంటూ పులకించిన భక్తజనం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 26, ప్రభాత'వార్త'** : దుర్గమ్మ ఆలయంలో జగదాచార్యుడు శ్రీకృష్ణ భగవానునికి కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఇఒ కెఎస్ రామారావు, ఆలయాధికారులు, సిబ్బంది ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా భక్తజనులకు గీతను అందించిన శ్రీకృష్ణునికి ముగ్ధమనోహరంగా పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా గోవింద నామస్మరణతో మార్మోగిన వేళ గోవింద పట్టాభిషేకంతో పులకాంకితుడైన శ్రీకృష్ణునికి అత్యంత ప్రీతిపాత్రమైన గోమాతకు పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించి గ్రాసం అందించారు. దివ్యమంగళహారతులు పట్టి భగవానుని అనుగ్రహం కోసం వేడుకున్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయ రాజగోపురం వద్ద ఉదయం 8 గంటలకు రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణునికి పూజాది కార్యక్రమాలు, అనంతరం గోపూజ, సాయంత్రం 5 గంటలకు దేవస్థాన పురాణ పండితులతో ఉపన్యాసం కార్యక్రమాలు జరిగాయి.

**- ఉట్టికొట్టిన వేళ వేడుకగా ఉల్లాసంగా పర్వదినం:** సాయం త్రం శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన పెద్దఎత్తున పాల్గొన్న భక్తజనం నడుమ ఆలయ ఇఒ కెఎస్ రామారావు, వైదిక పండితుల సమక్షంలో ఉట్టికొట్టే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇఒ కెఎస్ రామారావు, నగర పోలీస్ కమీషర్ ఎస్వి రాజశేఖర్‌బాబు లు భక్తజనుల కేరింతల నడుమ ఉట్టికొట్టారు. కార్యక్రమంలో ఆలయాధికారులు, పోలీస్ అదికారులు, సిబ్బంది, భక్తజనం పాల్గొన్నారు.



ఉట్టికొట్టే వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న నగర పోలీస్ కమీషనర్ ఎస్వి రాజశేఖర్‌బాబు



జన్మాష్టమి ఉత్సవాల్లో బాల శ్రీకృష్ణునిగా వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

**- భక్తుల భద్రతా ప్రమాణాలకు పెద్దపీట:** దుర్గమ్మను దర్శించుకునే భక్తుల భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేయాలని నగర పోలీస్ కమీషనర్ ఎస్వి రాజశేఖర్‌బాబు అన్నారు. సోమవారం ఆయన దుర్గమ్మ ఆలయంలోని క్యూలైన్లు, ఎంట్రీ, ఎగ్జిట్‌పాయింట్లు, పూజలు నిర్వహించే ప్రదేశం, శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయం, అన్నదానం, ప్రసాదకౌంటర్లు, ఘాట్‌రోడ్డు లను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ చేసిన ఏర్పాట్లపై ఇఒ కెఎస్ రామారావును అడిగి తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నగర పోలీస్ అధికారులు, సిబ్బంది, ఆలయాధికారులు పాల్గొన్నారు.



జన్మాష్టమి పూజాదికాలు నిర్వహిస్తున్న పండితులు

**- అలరించిన బాల శ్రీకృష్ణులు:** దుర్గమ్మ ఆలయంలో జరిగిన శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో భాగంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పలువురు తమ పిల్లలను అపర బాల శ్రీకృష్ణులుగా ముచ్చటగా అలంకరించి వేడుకల్లో ప్రదర్శనలిప్పించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది పిల్లలు శ్రీకృష్ణ వేషధారణలో మురిపించారు.

**- హరికథాగానంతో మైమరిచిన భక్తజనం:** దుర్గమ్మ ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ధూళిపాళ శివరామకృష్ణ శర్మ గానం చేసిన హరికథ తో భక్తులు మైమరచిపోయారు. గజేంద్ర మోక్షం ను హరికథగా గానం చేస్తూ, పోతనామాత్యులవారు రచించిన పలు తెలుగు పద్యాలను అలవోకగా ఆలపిస్తూ శ్రీహరి గజేంద్రుని మకరం నుండి రక్షించి మోక్షప్రాప్తం కలిగించిన వైనంతో గానం చేసారు.

# సింధుదుర్గ్ జిల్లాలో కుప్పకూలిన ఛత్రపతి భారీ విగ్రహం



**ముంబయి, ఆగస్టు 26:** ప్రధాని నరేంద్రమోడీ గత ఏడాదిఅట్టహాసంగా ప్రారంభించిన ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం కుప్పకూలింది. సోమవారం హటాత్తుగా ఈ 35 అడుగులవిగ్రహం కూలిపోవడంపై విపక్షాల విమర్శలకు కేంద్రంగా మారింది. మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లా రాజ్‌కోట్ పోర్టులో ఈ విగ్రహం మధానయహ్నాం ఒంటిగంట ప్రాంతంలో కూలిపోయినట్లు అదికారులు తెలిపారు.

విగ్రహం కూలిపోవడానికి ఇదమిద్ధమైన కారణం తెలియరాలేదు. అయితే గడచిన రెండుమూడు రోజులుగా జిల్లాలో భారీ వర్షాలు ఈదురుగాలులు అందుకు కారణం కావచ్చని అనుమానిస్తున్నారు. సీనియర్ అధికా రులు జిల్లా యంత్రాంగం హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకోగా విగ్రహం కూలిపోవడానికి కారణాలు ఏమేరకు నష్టం జరిగిందనే దానిపై నిపుణులు అంచనావేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ గత ఏడాది డిసెంబరు నాలుగున నేవీడే సందర్భంగా ఈ విగ్రహం ఆవిష్కరించారు.

రాజ్‌కోట్ పోర్టులో జరిగిన వేడుకల్లో కూడా ఆనాడు పాల్గొన్నారు. విగ్రహం కూలిపోవడానికి ప్రభుత్వానిదే బాధ్యత అని ఎన్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ మంత్రి జయంత్‌పటేల్ ఆరోపించారు. ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోలేదని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలను ప్రభుత్వం పెద్దగా పట్టించు కోలేదని కేవలం ప్రధానితో విగ్రహావిష్కరణ చేయిం చడంపైనే దృష్టిపెట్టిందని విమర్శించారు. కొత్త టెండర్లు పిలవడం, కమిషన్లు తీసుకుని కాంట్రాక్టులు ఇవ్వడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని ఎద్దేవాచేసారు.

కాగా విగ్రహ నిర్మాణంలో నాసిరకం ప్రమాణాలు పాటించారని శివసేన థాకరే ఎమ్మెల్యే వైభవ్ నాయక్ ఆరోపించారు. బాధ్యతనుంచి తప్పించుకునేందుకే ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, విగ్రహ నిర్మాణం, ఏర్పాటు చేసిన వ్యక్తులపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్‌చేసారు. భారీ విగ్రహం కుప్పకూలిన ఘటనపై సమగ్ర సమాచారం తనకు రాలేదని మహారాష్ట్ర మంత్రి దీపక్ కేసర్కర్ తెలిపారు.

అయితే ఘటనపై సమగ్ర విచారణజరుపుతామని సింధుదుర్గ్ గార్డియన్ మంత్రి అయిన ప్రజాపనులశాఖ మంత్రి రవీంద్రచవాన్ చెప్పినట్లు వివరించారు.

## సెప్టెంబర్ 1 నుంచి ధరల పెరుగుదలపై

# దేశవ్యాప్త నిరసనలు

## హైడ్రా కొనసాగిస్తేనే సిఎం రేవంత్‌కు ప్రజల మద్దతు: సిపిఐ నారాయణ

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త** : కేంద్రంలో ప్రధాని మోడీ నేతృత్వం లోని బీజేపీ ప్రభుత్వంలో పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నట్టు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ తెలిపారు. అందులో భాగంగానే సెప్టెంబర్ 1 నుంచి 7వ వరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో అక్రమ కూల్చివేతలు పులి మీద స్వారీ లాంటిదని.. దానికి భయపడి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పులి మీదనుంచి దిగితే పులి ఆయననే తినేస్తుందని.. అలా కాకుండా కూల్చి వేతలతో ముందుకెళితే ప్రజల మద్దతు లభిస్తుందని నారాయణ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో పార్టీ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాష, జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాలమల్లేష్‌తో కలిసి నారాయణ మీడియాతో మాట్లాడారు. గవర్నర్ చేత కర్ణాటక ప్రభుత్వాన్ని దెబ్బకొట్టాలని మోడీ ప్రభుత్వం చూస్తోందని.. ఇది ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బ తీస్తుందని.. ఇటువంటి చర్యలు ప్రమాదకరమని, బీజేపీనే మోడీపై తిరుగు బాటు చేస్తుందని నారాయణ హెచ్చరించారు. బడాబాబుల కట్టడాలను కాపాడుకునేందుకు ప్రభుత్వ కార్యాలయాలను సాకుగా చూపే ప్రయత్నం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. హైడ్రా అంశంలో రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని అయితే.. పేదలు, మధ్యతరగతి వారి ఇళ్లస్థలాల జోలికి వెళ్లకూడదని సూచించిన నారాయణ.. వారి స్థలాలను క్రమబద్ధీకరించాలని లేదా వారికిప్రత్యామ్నాయం చూపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, హీరో నాగార్జున తాము చెరువుల్లో నిర్మించలేదని, టేపులతో కొల వాలని చెబుతున్నారని.. చెరువులు కబ్జాచేసిన తరువాత ఇంకా టేపు లతో కొలవడం ఏమిటని నారాయణ ప్రశ్నించారు.

# అసెంబ్లీ స్పీకర్ సోషల్ మీడియా అకౌంట్ హ్యాక్

## ఎక్స్ వేదికగా వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమర్ సోషల్ మీడియా ఎక్స్ ఖాతాను కొందరు హకింగ్ చేశారు. హ్యాకింగ్ జరిగిన సమయంలో హ్యాకర్ ముష్కరులు కొని వీడియోలను పోస్టు చేశారు. ఈ విషయాన్ని స్పీకర్ టెక్నికల్ టీమ్ వెంటనే అందుకు సంబంధించిన చర్యలు తీసుకొంది.ఈ విషయం స్వయంగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఎక్స్‌వేదికపై నుంచి ట్వీట్ చేశారు. ఎక్స్‌వేదికను హ్యాకర్‌లు వారి అదుపులోకి తీసుకొని ఖాతాల నుంచి అభ్యంతరకరమైన వీడియోలు పోస్ట్ చేశారని అన్నారు.

# బెంగాల్‌లో మళ్లీ పెల్లుబికిన ఆందోళనలు

## హత్యాచార ఘటనపై విద్యార్థుల నిరసన వెల్లువ: కోలకతాలో బారికేడ్లను బద్దలుకొట్టి దూసుకు వెళ్లిన ఆందోళన కారులు



**కోల్‌కతా, ఆగస్టు 27:** పశ్చిమబెంగాల్‌లో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలంటూ విద్యార్థి సంఘం పశ్చిమ బంగా ఛారనరత సమాజ్ మంగళవారం నిరసన చేపట్టింది. నబన్నా అభియాన్ పేరుతో హౌవ్‌డా నుంచి విద్యార్థులు ర్యాలీని ప్రారంభించారు. అయితే వీరిని పోలీసులు అడ్డుకోవడంతో హౌవ్‌డాలోని సంతర్‌గాచి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మార్చ్‌లో పాల్గొన్న ఆందోళనకారులు బారికేడ్లను బద్దలు కొట్టేందుకు ప్రయత్నించారు. కొన్నింటిని లాగి పడేశారు. పోలీసులపైకి రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులు వీరిపై బాష్పవాయువు ప్రయోగించారు. లాఠీఛార్జి చేసి గాల్లోకి కాల్పులు జరిపారు. ప్రస్తుతం అక్కడ ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ర్యాలీ నేపథ్యంలో సిఎం మమతా నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆందోళన నిర్వహించేందుకు అనుమతి కోరుతూ ఎలాంటి అభ్యర్థన రాలేదని పోలీసులు తెలిపారు. అలాగే ఈ మార్చ్ జరిగే సమయంలో హింసకు పాల్పడేందుకు కుట్ర పన్నారని ఆరోపిస్తూ నలుగురు విద్యార్థులను అరెస్టు చేశారు. ఆ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ విద్యార్థులు అర్ధరాత్రి సమయంలో అదృశ్యమ య్యారని బిజెపి నేత సువేందు అధికారి ఆరోపించారు. విద్యార్థులు మిస్ అయ్యారంటూ కొందరు రాజకీయ నేతలు తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నారని బెంగాల్ పోలీసులు ఎక్స్ వేదికగా స్పందించారు. ఎవరూ అదృశ్యం కాలేదన్నది నిజమని తెలిపారు. దీనికిసువేందు బదులిస్తూ ఆ విద్యార్థుల కుటుంబాలు హైకోర్టును ఆశ్రయించాయి. మమతా పోలీస్ కోర్టులో కలుద్దాం అంటూ పోస్టు పెట్టారు. ఈ ఆందోళన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కోల్‌కతా పోలీసు విభాగం 6 వేల మందిని మోహరించింది. అలాగే ఈ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు 26 జిల్లాల కలెక్టర్లకు బాధ్యతలు అప్పగించింది. హేస్టింగ్స్‌లోని ఫోర్ట్ విలియం గేట్లకు సివిక్ వాలంటీర్లు గ్రీజ్ పూసిన దృశ్యాలు మీడియాలో వెలుగులోకి వచ్చాయి. నిరసనకారుల్ని అడ్డుకు నేందుకు అధికారులు ఈ విధంగా చేశారు. ఈ మార్చ్ నేపథ్యంలో ప్రజాజీవితానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. నబన్నా ర్యాలీ బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రేరేపితమని వామపక్ష నాయకురాలు బృందాకారత్ తీవ్ర విమర్శలు చేశారు.

# బెంగాల్ రాజకీయాలను కుదిపేస్తున్న 'హత్యాచారం'

**కోల్‌కతా, ఆగస్టు 27:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన పశ్చిమబెంగాల్ రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ ఘటనలోనిందితుడికి కఠిన శిక్ష పడాలంటూ గత కొంతకాలంగా వైద్య విద్యార్థులు, పలు విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా మంగళవారం మరోసారి తీవ్ర నిరసనలు చోటు చేసుకున్నాయి. అయితే, ఈ ఆందోళనలకు నాయకత్వం వహిస్తోంది పశ్చిమబంగ ఛాత్ర సమాజ్ అనే ఓ కొత్త స్టూడెంట్ యూనియన్. దీంతో ఈ పేరు ఇప్పుడు మార్మోగుతోంది. పశ్చిమబంగ ఛాత్ర సమాజ్ అనేది రికార్డుల్లో నమోదు కాని విద్యార్థి సంఘం. గత కొన్ని వారాల కింద తెరపైకి వచ్చింది. రవీంద్ర భారతి యూనివర్సిటీ మాస్టర్స్ విద్యార్థి ప్రబీర్ దాస్, కల్యాణి యూనివర్సిటీకి చెందిన శుభాంకర్ హల్దార్, రవీంద్ర ముక్త యూనివర్సిటీ విద్యార్థి సయన్ లాహిరి కలిసి నబన్నా అభియాన్ పేరుతో ఆందోళనలకు నేతృత్వం వహిస్తున్నారు. ఎలాంటి రాజకీయ పార్టీతో తమకు సంబంధం లేదని, కేవలం న్యాయం కోసం మాత్రమే తాము ఈ ఆందోళనకు పిలుపునిచ్చామని నిర్వాహకులు అంటున్నారు. ఈ సందర్భంగా మూడు డిమాండ్లను వినిపించారు. బాధితురాలికి న్యాయం జరగాలని, నిందితుడికి మరణశిక్ష విధించాలని, సిఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్య విషయం ఏమిటంటే హత్యాచార ఘటనను నిరసిస్తూ ఆందోళన చేస్తున్న జూనియర్ వైద్యులు నబన్నా మార్చ్‌కు దూరంగా ఉండటం గమనార్హం. ఛాత్ర సమాజ'తో తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించిన జూనియర్ వైద్యులు బుధవారం కోల్‌కతాలో ర్యాలీకి పిలుపునిచ్చారు. మరోవైపు ఈ విద్యార్థి సంఘం ఆందోళనలకు బిజెపి వెలుపలి మద్దతు ఇవ్వగా వామపక్షాలు దూరంగా ఉన్నాయి. ఇతర విద్యార్థి సంఘాలు కూడా వీరికి ఎలాంటి మద్దతు ప్రకటించలేదు. ఛాత్ర సమాజ్ ఆందోళన నేపథ్యంలో బెంగాల్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ర్యాలీకి ముందుగానే భద్రతను కట్టుదిట్టం చేసింది. ఈ మార్చ్‌కు ఎలాంటి అనుమతి లేదని చెబుతున్న పోలీసులు 6 వేల మందితో పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ఛాత్ర సమాజ్ ఆందోళనకు దిగింది.

ఈ మధ్యాహ్నం హౌవ్‌డా వంతెన వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించేందుకు నిరసనకారులు యత్నించారు. పోలీసులపైకి రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. లాఠీఛార్జి చేసి, భాష్పవాయువు ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొడుతున్నారు. ఈ క్రమంలోనే ఉద్రిక్త వాతావరణం నెలకొంది.



## బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలిగా మాయావతి ఏకగ్రీవం

**లక్నో, ఆగస్టు 27:** బహుజన్‌సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడుగా మాయావతి ఏకగ్రీవంగా మళ్లీ ఎన్నికయ్యారు. బిఎస్‌పి కేంద్ర కార్యనిర్వాహక కమిటీ ప్రత్యేక సమావేశంలో ఈనిర్ణయం జరిగిందని పార్టీ నేతలు తెలిపారు. సీనియర్ జాతీయ కమిటీ సభ్యులు, రాష్ట్రపార్టీయూనిట్లు, పార్టీప్రతినిధులు మాయావతిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ దేశవ్యాప్తంగా తమతమ ఏకాభిప్రాయాన్ని తెలిపారని పార్టీ ప్రకటన విడుదల చేసింది. 68ఏళ్ల మాయావతి ఉత్తర ప్రదేశ్‌కు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగాపనిచేసారు. బిఎస్‌పి వ్యవస్థాపకుడు కాన్షీరామ్ మాయావతిని తన రాజకీయ వారసురాలిగా రెండుదశాబ్దాల క్రితమే ప్రకటించారు.

# 'అమ్మ'కు మోహన్ లాల్ రాజీనామా



**తిరువనంతపురం, ఆగస్టు 27:** మళయాళం చలనచిత్ర నటీనటుల సంఘానికి అధ్యక్షుడుగా కొనసాగుతున్న మోహన్‌లాల్ తన పదవికి రాజీనామాచేసారు. అమ్మగా పిలిచే ఈ అసోసియేషన్‌లో అధ్యక్షుడుగా కొనసాగుతున్న మోహన్‌లాల్ కొందరు మాలివుడ్ పెద్దప్రముఖలపై అత్యాచారం ఆరోపణలు రావడంతో ప్రముఖులు కొందరు ఇప్పటికే తప్పుకోగా అధ్యక్ష పదవిలో కొనసాగడానికి సుముఖత వ్యక్తం చేయని మోహనల్‌లాల్ రాజీనామా చేసారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో నిర్మాత రంజిత్ బాలకృష్ణన్, నటుడు సిద్ధికీ కూడా ఉన్నారు. మొత్తం కార్యనిర్వాహక కమిటీ సభ్యులు కూడా రాజీనామాలు చేసారు. అనంతరం అమ్మ ఒక ప్రకటన విడుదలచేసింది. నైతిక బాధ్యత వహిస్తూ అసోసియేషన్‌ను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. కమిటీలో కొందరిపైనా ఆరోపణలు రావడంతో నైతికబాధ్యతగా మొత్తం కమిటీ సభ్యులు రాజీనామాలు సమర్పించారు. జస్టిస్ హేమ కమిటీ నివేదిక బహిర్గతం కావడంతో మాలివుడ్ పరిశ్రమ ప్రతిష్ట మసకబారింది. పరిశ్రమలో మహిళా సాంకేతిక సిబ్బంది, నటులు ఎదుర్కొంటున్న అవమానాలతో సుదీర్ఘ నివేదికను అందించారు. 2019లో ఈ కమిటీ నివేదిక ఇచ్చినా ఇప్పటివరకూ వెలుగులోకి రాలేదు. న్యాయపరమైన సవాళ్లను అధిగమించి తాజాగా ప్రభుత్వం విడుదలచేసింది. నటుడు బాబూరాజ్‌తో సహా అనేకమంది మళయాళం నటులపై వచ్చిన ఆరోపణలతో వారంతా కూడా రాజీనామాలుచేసారు. అమ్మకు బాబూరాజ్ కార్యదర్శిగా ఉన్నారు. ప్రస్తుతం రంజిత్ బాలకృష్ణన్, సిద్ధిఖీ, బాబూరాజ్‌ల తోపాటు మరో నటి మిను మునీర్‌కూడా ఎం ముకేష్, జయసూర్య వంటి మరో ఇద్దరుప్రముఖ నటులపై ఆరోపణలు చేసింది. తనపై భౌతికంగాను, అసభ్యకరంగా ప్రవర్తించారని, 2013లో ఒక సినిమా సెట్‌లో తనపట్ల అసభ్యంగా వ్యవహరించినట్లు తెలిపింది. మనియన్‌పిల్లరాజు అనే మరో చలనచిత్ర సంఘం సభ్యుడిపైనా మినూమునీర్ ఇదే ఆరోపణలుచేసారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రత్యేక దర్యాప్తు కమిటీ సిట్‌ను ఏర్పాటుచేసి లైంగిక ఆరోపణలన్నింటిపైనా సమగ్రదర్యాప్తు చేయాలని ఆదేశించారు.

## భారత్ బయోటెక్ నుంచి కొత్త కలరా వ్యాక్సిన్



**హైదరాబాద్, ఆగస్టు 27:** ప్రైవేటురంగ ఔషధ తయారీ కంపెని భారత్ బయోటెక్ మంగళవారం కలరా కొత్త వ్యాక్సిన్‌ను విడుదలచేసింది. హిల్‌చాల్‌గా పేర్కొంటున్న ఈ మౌఖిక వ్యాక్సిన్‌ను విడుదలచేస్తున్నట్లు వెల్లడించింది. హిల్‌చాల్ లేదా బిబివి131ను కంపెనీ అమెరికాలోని మెర్క్, వెల్‌కమ్ ట్రస్టుల సౌజన్యంతో అభివృద్ధిచేసింది. కలరాను తుదముట్టించేందుకు ఈ ఔషధం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని వెల్లడించింది. ప్రపంచ వ్యాప్తంగా నోటిద్వారా వేసుకునే వ్యాక్సిన్‌కు ఎంతో డిమాండ్ ఉంది. 100 మిలియన్ డోసుల వ్యాక్సిన్ అవసరమని తెలుస్తోంది. అయితే ఆమేరకు ఈ డోసుల కొరత తీవ్రంగా ఉన్నట్లు తేలింది. కేవలం ఒకే ఒక్క తయారీ సంస్థ ఉండటంతో ఈఔషధానికి తీవ్ర కొరత ఏర్పడింది. భారత్‌బయోటెక్ హైదరాబాద్, భువనేశ్వర్‌లలో భారీ స్థాయి ఉత్పత్తి సౌకర్యాలను ఏర్పాటుచేసుకుంది. సాలీనా 200 మిలియన్ డోసుల హిల్‌చాల్ ఔషధం ఉత్పత్తిచేయనున్నట్లుప్రకటించింది. క్లినికల్ అధ్యయనం, బహుళ అంచెల్లో జరిగిన పరీక్షలు మూడోదశ పరీక్షలు వ్యాక్సిన్‌భద్రతను, వ్యాధినిరోధకశక్తిని పెంచుతున్నట్లు ధృవీకరించారు. ప్రస్తుతం ఉన్న నోటిద్వారా వినియోగించే మందులకు ఎంతమాత్రం తగ్గదని ప్రజారోగ్యానికి ఎలాంటి హాని ఉండదని వెల్లడించింది. ఈ వ్యాక్సిన్ సింగిల్ డోస్ వ్యాక్సిన్ అని 14 ఏళ్ల వయసువారి వరకూ ఈ వ్యాక్సిన్ వాడవచ్చని, మరీ ముఖ్యంగా ఏడాదిపైబడిన పసికందులకు ఈ వ్యాక్సిన్ వేయవచ్చని కంపెనీ వెల్లడించింది.

# 29 మందితో బిజెపి మూడో జాబితా



**శ్రీనగర్,ఆగస్టు 27:** జమ్ముకాశ్మీర్ ఎన్నికలకోసం భారతీయ జనతాపార్టీ మంగళవారం మరో 29 మంది అభ్యర్థులతో జాబితానుప్రకటించింది. దీనితో మొత్తం 45 స్థానాలకు బిజెపి జమ్ము కాశ్మీర్‌లో అభ్యర్థులను ప్రకటించినట్ల యింది. ముందురోజే పార్టీ 44 మందిని ప్రకటించినా తర్వాత రద్దుచేసి కేవలం 15 మంది అభ్యర్థులను మాత్రమే తొలివిడత పోలింగ్ జరిగే ఎన్నికల కోసమని ప్రకటించింది. ఆ తర్వాత మరో జాబితాను కేవలం ఒకే ఒక్క పేరుతో విడుదలచేసింది. పార్టీ రెండో విడత ఎన్నికలకోసం పది మంది అభ్యర్థులనుప్రకటించగా మూడోదశ ఎన్నికలకోసం 19 మంది అభ్యర్థులను ప్రకటించింది. రోహిత్ దూబే స్థానంలో ఈసారి బల్‌దేవ్‌రాజ్ శర్మను శ్రీమాతా వైష్ణోదేవి స్థానం నుంచి పోటీకి దించింది. దేవేందర్‌సింగ్ రాణాను నగ్రోటానుంచి సతీష్‌శర్మను భిల్లావర్‌నుంచి పోటీకి దించింది. మాజీ డిప్యూటి ముఖ్యమంత్రి నిర్మల్ సింగ్ ఈస్థానంనుంచి గత ఎన్నికల్లో పోటీచేసారు. అయితేనౌషేరాకు తన అభ్యర్థిని ఇప్పటికీ ప్రకటించలేదు. 2014లో ఇక్కడ బిజెపి అభ్యర్థి ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ రైనా ఆనాడు ఈస్థానం నుంచే గెలిచారు. గాంధీనగర్ స్థానంలో సీనియర్ నాయకుడు డిప్యూటి సిఎం కవీందర్ గుప్తా కూడా గత ఎన్నికల్లో గెలిచారు. కాంగ్రెస్; నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు కూడా సోమవారం సీట్ల వాటాలను కూడా ఖరారుచేసుకున్నాయి. జమ్ముకాశ్మీర్‌లో 51స్థానాలకు ఎన్సీ, 32 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీలు పోటీచేయాలని నిర్ణయించాయి. 90మంది సభ్యులున్న జమ్ము కాశ్మీర్ అసెంబ్లీకి మూడుదశల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. సెప్టెంబరు 18, అక్టోబరు ఒకటవ తేదీమధ్యలోమూడు విడతలుగా జరుగుతున్నాయి. అక్టోబరు నాల్గవ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుంది. 2014లో బిజెపి ఆనాడు పిడిపి మెహబూబా ముఫ్తీతో కలిసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. తర్వాత మద్దతును ఉపసంహరించుకుని రాష్ట్రపతి పాలన రావడం ఆపై 370వ అధికరణం రద్దు, రెండు ప్రాంతాలుగా జమ్ముకాశ్మీర్‌ను విభజించింది. అసెంబ్లీతో కూడిన జమ్ముకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంగాను, అసెంబ్లీలేని కేంద్రపాలిత ప్రాంతంగా లడక్‌ను ఏర్పాటు చేసింది.

# హర్యానాలో జట్టుకట్టిన జేజేపీ, ఆజాద్ సమాజ్ పార్టీలు!

## 70 సీట్లలో జేజేపీ, 20 స్థానాల్లో ఆజాద్ సమాజ్ పోటీ



**చండీగఢ్, ఆగస్టు 27:** అసెంబ్లీ ఎన్నికలవేళ హర్యానాలో కొత్త పొత్తులు తెరపైకి వస్తున్నాయి. జన్‌నాయక్ జనతాపార్టీ, చంద్రశేఖర్ ఆజాద్ స్థాపించిన ఆజాద్ సమాజ్‌పార్టీలు మంగళవారం కూటమిగా జట్టుకట్టాయి. 90 అసెంబ్లీ స్థానాలకు పోటీచేయనున్నట్లు ప్రకటించాయి. 90 స్థానాల్లో దుష్యంత్ చౌతాలా జెజెపి 70 స్థానాల్లో పోటీచేయనుండగా ఆజాద్ సమాజ్ పార్టీ మిగిలిన 20 స్థానాల్లో పోటీ చేస్తుంది. జెజెపి చీఫ్ దుష్యంత్ చౌఐతాలా ఈ కూటమి ఏర్పడినట్లు ఆజాద్‌సమాజ్ పార్టీతోకలిసి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయనున్నట్లు ఢిల్లీలో ప్రకటించారు. చౌతాలా, చంద్రశేఖర్‌లు ఇద్దరూ కూడా రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని, యువ ప్రభుత్వం ఏర్పాటుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. మాజీ హోంమంత్రి అనిల్‌విజ్ ముందురోజే హర్యానాల్లో జరిగే ఎన్నికల్లో మళ్లీ బిజెపిదే గెలుపు అని ప్రకటించిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీని సులువుగా ఓడించేస్తామని మంత్రి తెలిపారు. ఎన్నికలకు ముందు నలుగురు ఎమ్మెల్యేలు రాజీనామాచేసి బిజెపిలో చేరడం జెజెపికి ఒక షాక్ అనే చెప్పాలి. మొత్తం పదిమందిలో ఆరుగురు ఎమ్మెల్యేలు పార్టీని వీడారు. నలుగురు ఎమ్మెల్యేల్లో మాజీ మంత్రి అనేఊప్ ధనక్, దేవేందర్ బబ్లి, రామ్‌కరణ కాలా, ఈశ్వర్‌సింగ్‌లున్నారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్లు వారు ప్రకటించారు. కేవలం ఇపుడు జెజెపికి ముగ్గురు మాత్రమే ఉన్నారు. వారు నైనా చౌతాలా అంటే దుష్యంత్ చౌతాలా తల్లి భద్ర స్థానంలో కొనసాగుతున్నారు. దుష్యంత్ కూడా ఎమ్మెల్యేగా ఉఛ్‌నా కలన్‌నుంచి పోటీచేసి గెలిచారు.

# కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీ సెప్టెంబరు 3వరకూ పొడిగింపు



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** ఢిల్లీ లిక్కర్‌పాలసీకి సిబిఐ నమోదుచేసినకేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఎలాంటి ఊపశమనం లభించలేదు. కేజ్రీవాల్ జ్యుడిషియల్‌కస్టడీని సెప్టెంబరు 3వ తేదీవరకూ రౌస్ అవెన్యూకోర్టుప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా మంగళవారం పొడిగించారు. అంతకుముందు విధించిన కస్టడీ గడువు నేటితోముగియడంతో కేజ్రీవాల్‌ను విడియె కాన్ఫరెన్స్ ద్వారా కోర్టుముందు హాజరుపరిచారు. సిబిఐ దాఖలుచేసిన నాలుగో ఛార్జి షీటుపై నిర్ణయాన్ని కూడా రౌస్‌అవెన్యూ కోర్టు రిజర్వు చేసింది. ఈ ఛార్జిషీటులో కేజ్రీవాల్, మరో ఐదు గురిపేర్లను సిబిఐ చేర్చింది. సెప్టెం బరు 3న దీనిపై కోర్టు విచారణ జరపనున్నది. సిబిఐ ఈడీ దర్యాప్తుచేస్తున్న ఎక్సైజ్ పాలసీ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆప్ చీఫ్‌కేజ్రీవాల్ ఢిల్లీలోని తీహార్ జైలులో ఉన్నారు. కాగా ఎక్సైజ్‌పాలసీ కేసులో బెయిల్‌కోరుతూ కేజ్రీవాల్ దాఖలుచేసిన పిటిషన్‌పై విచారణను సెప్టెంబరు ఐదవతేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. అఫిడవిట్ సమర్పించేందుకు మరింత గడువు కావాలని సిబిఐ కోరడంతో సుప్రీం నిర్ణయం ప్రకటించింది. తనకు బెయిల్ మంజూరుచేయాలని కోరుతూ ఒక పిటిషన్, సిబిఐ తనను అరెస్టుచేయడాన్ని సవాల్ చేస్తూ మరో పిటిషన్‌ను కేజ్రీవాల్ దాఖలుచేసిన సంగతి తెలిసిందే.



# జపాన్‌కు తుఫాన్ ముప్పు.. విమానాలు, బుల్లెట్ రైళ్ల రద్దు

**టోక్యో, ఆగస్టు 27:** టైఫూన్ షాన్‌షాన్ జపాన్‌ను వణికిస్తోంది. దేశంలోని పలుప్రాంతాలు ఈదురు గాలులతో అతలాకుతలమవుతున్నాయి. భారీ వర్షాల కారణంగా దేశప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. షాన్‌షాన్ ప్రభావంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు విమాన సర్వీసులు, బుల్లెట్ రైళ్లను రద్దు చేసినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ప్రస్తుతం టైఫూన్ షాన్‌షాన్ దక్షిణ అమామి వైపుగా కదులు తున్నట్లు తెలుస్తోంది. గంటకు 216 కిలోమీటర్ల వేగంతో వెళుతున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. భారీ వర్షాల కారణంగా హమా మత్సు, తోయోహాషి మధ్య బుల్లెట్ రైళ్ల సర్వీసులను రద్దు చేయాల్సి వచ్చింది. కొన్నిగంటల తర్వాత సేవలను పునరుద్ధరించారు. మరికొన్ని ప్రాంతాల్లో కూడా హైస్పీడ్, లోకల్ రైళ్ల ప్రయాణం ఆలస్యమైనట్లు జపాన్ రైల్వే ప్రకటనలో పేర్కొంది. అనేక విమాన సర్వీసులు, బుల్లెట్ రైళ్ల రాకపోకలను రద్దు చేశారు. రెండు రోజుల వ్యవధిలోనే దేశీయంగా 116 విమాన సర్వీసులను, అంతర్జాతీయంగా ఆరువిమానాలను రద్దు చేసినట్లు జపాన్ ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. టైఫూన్ షాన్‌షాన్ కదలి కలను బట్టి మరికొన్ని రైళ్ల సర్వీసులను రద్దు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## పుతిన్‌కు మోడీ ఫోన్.. ఉక్రెయిన్ పర్యటనపై చర్చ



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** ఉక్రెయిన్‌లో ఇటీవల పర్యటించిన ప్రధాని నరేంద్రమోడీ.. చర్చలు, సంప్రదింపులతో వివాదాన్ని పరిష్కరించుకోవాలని సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేసిన ప్రధాని మోడీ.. ఉక్రెయిన్ పర్యటన వివరాలను పంచుకోవడంతోపాటు సంక్షోభానికి ముగింపు పలికే మార్గాలపై తన అభిప్రాయాలు పంచుకున్నారు. 'ఇరు దేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాం. రష్యా-ఉక్రెయిన్ మధ్య నెలకొన్న వివాదంపై అభిప్రాయాలను పంచుకున్నాం. శాంతియుత మార్గాల్లో సంక్షోభానికి ముగింపు పలకడం, అక్కడ శాంతి-స్థిరత్వం కోసం భారత్ పూర్తి మద్దతు అందిస్తుందని పునరుద్ఘాటించా' అని ప్రధాని మోడీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. మరోవైపు, ఉక్రెయిన్‌లో ఇటీవల పర్యటించిన ప్రధాని మోడీపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రశంసలు కురిపించారు. తన పర్యటన ద్వారా మోడీ శాంతి సందేశం పంపారని కొనియాడారు. అక్కడ కొనసాగుతున్న మానవతా సాయానికి మద్దతుగా నిలిచారని బైడెన్ వ్యాఖ్యానించారు.

# కాశ్మీర్ ఎన్నికలకు నిషేధిత సంస్థ మాజీ సభ్యుల నామినేషన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** జమ్మూకాశ్మీర్ శాసనసభకు మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలిదశ విడత పోలింగ్‌కు నామినేషన్ దాఖలు చేయడానికి మంగళవారమే చివరిరోజు కావడంతో పలువురు అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. ఈ క్రమంలో నిషేధిత సంస్థ 'జమాతే ఇస్లామీ-జమ్మూకాశ్మీర్ (జెఐజెకె)'కు చెందిన పలువురు మాజీ సభ్యులు నామినేషన్ వేసి, ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యారు. సంస్థ మాజీ చీఫ్ తలత్ మాజీద్, సర్జన్ బర్కతీ, సయార్ అహ్మద్ రేషీ తదితరులు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్‌లు సమర్పించారు.

జమాతే ఇస్లామీ.. జమ్మూ-కాశ్మీర్‌లో అతిపెద్ద రాజకీయ, మతపరమైన సంస్థ. దీనికి పాఠశాలలు, ఇతర సామాజిక మౌలిక సదుపాయాలతో కూడిన భారీ నెట్‌వర్క్ ఉండేది. అయితే, ఈ సంస్థ ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. 1990ల్లో కాశ్మీర్‌లో ఉగ్రవాద సంస్థ అయిన 'హిజ్బుల్ ముజాహిదీన్'కు సైద్ధాంతిక మార్గదర్శిగా దీనికి పేరుంది. ఈ క్రమంలోనే.. 2019 ఫిబ్రవరి 28న కేంద్రం దీన్ని చట్టవిరుద్ధమైన సంస్థగా ప్రకటించి నిషేధించింది. ఈ యేడాది ఫిబ్రవరిలో ఆ నిషేధాన్ని పొడిగించారు. దేశ భద్రత, సమగ్రత, సార్వభౌమాధికారానికి వ్యతిరేకంగా ఈ సంస్థ తన కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు గుర్తించామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆ సందర్భంగా తెలిపారు. 2019లో ఆర్టికల్ 370 రద్దవడంతో రాష్ట్ర హోదా కోల్పోయి కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత జమ్మూకాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరగడం ఇదే తొలిసారి. చివరిసారి 2014లో ఐదు దశల్లో ఎన్నికలు జరిగాయి. ఈసారి మూడు విడతల్లోనే ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయనున్నారు. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు గానూ.. తొలిదశలో 24 అసెంబ్లీ స్థానాలకు, రెండు, మూడు దశల్లో వరుసగా 26, 40 స్థానాలకు పోలింగ్ జరగనుంది. సెప్టెంబరు 18న తొలి విడత, సెప్టెంబరు 25న రెండో విడత, అక్టోబరు 1న మూడో విడత పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబరు 4న ఫలితాలు వెల్లడికానున్నాయి. ఇదిలా ఉంటే.. బిజెపి 29 మంది అభ్యర్థులతో కూడి మూడో జాబితాను తాజాగా విడుదల చేసింది.

# పక్కపక్కనే భారత్, చైనా యుద్ధ నౌకలు.. శ్రీలంక తీరంలో అనూహ్య పరిణామం



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** ఓ వైపు లద్దాఖ్ సరిహద్దులో సైనిక ప్రతిష్టంభన మరోవైపు హిందూ మహా సముద్రంలో పట్టుకోసం ప్రయత్నాలు ఇలా అనేక అంశాల్లో గత కొంతకాలంగా భారత్, చైనా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. శ్రీలంక తీరంలో ఇరుదేశాల యుద్ధనౌకలు పక్కపక్కనే లంగరేశాయి. క్షిపణి విధ్వంసక భారత యుద్ధ నౌక ఐఎన్ఎస్ ముంబయి సోమవారం అధికారిక పర్యటన నిమిత్తం కొలంబో తీరానికి చేరుకుంది. అదే సమయంలో చైనాకు చెందిన మూడు యుద్ధ నౌకలు 'హీ ఫీ', 'వుజిషాన్', 'క్విలియాన్‌షాన్' కూడా ఇదే పోర్టుకు అధికారిక పర్యటనకు వచ్చాయని శ్రీలంక నేవీ ఓ ప్రకటనలో వెల్లడించింది. మూడు రోజుల పర్యటన నిమిత్తం ఐఎన్ఎస్ ముంబయి శ్రీలంక తీరానికి వెళ్లింది. 163 మీటర్ల పొడవైన ఈ డెస్ట్రాయర్‌లో 410 మంది సిబ్బంది ఉన్నారు. ఈ నౌకకు 2001లో భారత నేవీలోకి తీసుకున్నారు. ఈ నౌక శ్రీలంక పోర్ట్‌కు వెళ్లడం ఇదే తొలిసారి. శ్రీలంక నౌకాదళంతో కలిసి ఇది పలు కార్యక్రమాల్లో పాల్గొననుంది. ఇక ఐఎన్ఎస్ ముంబయి కొలంబో తీరంలోఉన్న సమయంలోనే చైనా యుద్ధనౌకలు కూడా అక్కడకు చేరుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. హీఫీ యుద్ధనౌకలో 267 మంది, వుజిషాన్‌లో 872 మంది, క్విలియాన్‌షాన్‌లో 334 మంది చైనీస్ సిబ్బంది ఉన్నారు. ఇవి హిందూ మహాసముద్రంలోకి ప్రవేశించినప్పటికీ వీటి కదలికలను భారత నేవీ ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తూనే ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.




## నేటి నుండి పారాలింపిక్స్ ప్రారంభం

### 22 క్రీడల్లో 4,400 మంది అథ్లెట్లు.. భారత్ నుండి 84 మంది

**ఢిల్లీ:** పారిస్ వేదికగా పారాలింపిక్స్-2024 క్రీడలు ఈ నెల 28వ తేదీ నుండి ప్రారంభం కాబోతున్నాయి. ఈ క్రీడల ఓపెనింగ్ ఈవెంట్‌కు భారత్ తరపున పతాకధారులుగా భాగ్యశ్రీ జాధవ్, సుమిత్ అంతిల్ వ్యవహరించనున్నారు. ఈ పారాలింపిక్స్ క్రీడా పోటీలు సెప్టెంబరు 8 వరకూ జరగనున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 4,400 మంది అథ్లెట్లు మొత్తం 22 క్రీడల్లో పాల్గొననున్నారు. అదే సమయంలో ఈ ఒలింపిక్స్ కోసం భారత్ నుండి 84 మంది అథ్లెట్లు పోటీ పడుతున్నారు. ఇందుకు అనుగుణంగా పారా ఒలింపిక్స్ బరిలోకి దిగడం కోసం భారత్ అథ్లెట్లు సిద్ధమయ్యారు. పారిస్ ఒలింపిక్స్‌లో పతకాల పంట పంట పండిస్తారని భారత్ అథ్లెట్లపై పెట్టుకున్న ఆశలు అడియాలయ్యాయి. ఒక్క స్వర్ణమైనా సాధించ లేకపోయారు. ఇప్పుడా లోటు తీర్చేందుకు పసిడి పతక మోత మోగించేందుకు పారావీరులు సైఅంటున్నారు. దీంతో బుధవారం ప్రారంభమవుతున్న పారాలింపిక్స్‌లో పతకాలపై భారత్ అథ్లెట్లు కన్నేశారు. వీరిలో కొంత మంది ఏదో పతకం కాదు కచ్చితంగా స్వర్ణం సాధించే పట్టుదలతో ఉన్నారు. ఇక గత టోక్యో పారాలింపిక్స్‌లో 54 మంది భారత్ నుండి బరిలోకి దిగగా, అందులో 5 స్వర్ణాలు, 8 రజతాలు, 6 కాంస్యాలు వచ్చాయి. మొత్తం 19 పతకాలతో 24వ స్థానంలో నిలిచింది. ఈ సారి మరిన్ని పతకాలు లక్ష్య సాధన దిశగా భారత్ అథ్లెట్లు బరిలోకి దిగనున్నారు. పారాలింపిక్స్‌లో భారత్ అథ్లెట్లు అథ్లెటిక్స్ విభాగంలో అత్యధిక మంది పాల్గొననున్నారు. అలాగే ఆర్చరీ, బ్యాడ్మింటన్, కనావో, సైక్లింగ్, బ్లైండ్ జూడో, రోయింగ్, షూటింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్ విభాగాల్లో పోటీలోకి దిగుతున్నారు.

# వరల్డ్ టెస్ట్‌లో పాక్‌కు షాక్

## ఫైనల్స్ నుండి ఔట్!

### బంగ్లా చేతిలో ఓటమితో ప్రణాళిక రివర్స్

### హ్యాట్రిక్ కొట్టనున్న టీమిండియా



**ఢిల్లీ:** వచ్చే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో దాయాది దేశం పాకిస్థాన్‌కు ఆదిలోనే షాక్ తగిలినట్లయింది. ఛాంపియన్‌షిప్‌పై భారీ ప్రణాళిక వేసుకున్న పాక్ క్రికెట్ జట్టు బంగ్లాదేశ్ చేతిలో చావుదెబ్బతినడంతో అది రివర్స్ అయింది. ఇక భారత్ హ్యాట్రిక్ కొట్టేందుకు అవకాశాలు మరింత మెరుగుపడ్డాయి. త్వరలో జరిగే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టోర్నీకి కూడా ఫైనల్స్‌కు చేరిన అతి పెద్ద పోటీదారుగా భారత్ తలపడనుంది. మరోవైపు పాకిస్థాన్ జట్టు మొదటి సీజను నుండి నిరంతరం విఫలమవుతూ ఉంది. ఈ ఛాంపియన్‌షిప్ టోర్నీలో పాకిస్థాన్ ఫైనల్‌కు చేరాలంటే దాదాపు అసాధ్యాన్ని సుసాధ్యం చేయాల్సి ఉంటుంది. ఈ ఛాంపియనషిప్ సైకిల్‌ను పాక్ గొప్పగా ప్రారంభించింది. స్వదేశంలో శ్రీలంకను తన మొదటి సిరీస్‌లో 2-0తో ఓడించింది. అయితే ఆ తర్వాత కష్టతరమైన టెస్ట్ ఆస్ట్రేలియాలో జరిగింది. ఫలితం ఊహించిన విధంగానే ఉంది. 0-3 తతేడాతో క్లీన్ స్వీప్‌తో సిరీస్‌ను కోల్పోయింది. అయినప్పటికీ ఫైనల్‌కు చేరుకోవడానికి పాకిస్థాన్‌కు ఇంకా 3 హోమ్ టెస్ట్ సిరీస్‌లు మిగిలి ఉన్నాయి. అందులు మొదటి సిరీస్ బాంగ్లాదేశ్‌తో జరిగింది. రావల్పిండి వేదికగా జరిగిన తొలి టెస్టులో బాంగ్లా 10 వికెట్ల తేడాతో పాక్‌పై విజయం సాధించింది. దీంతో పాక్ పాయింట్ల పట్టికలో 8వ స్థానానికి పడిపోయింది. ఈ ఒక్క ఓటమితో పాకిస్థాన్ ఫైనల్ చేరే అవకాశాలు దాదాపు దూరమయ్యాయి. లార్డ్స్‌లో జరిగే ఫైనల్‌కు చేరుకోవడానికి పాకిస్తాన్ ఇప్పుడు తమ మిగిలిన 8 టెస్టులు లేదా కనీసం 7 టెస్టులు గెలవాల్సి ఉంటుంది. ఇది పాక్‌కు దాదాపు అసాధ్యమే అవుతుంది. పాక్ తదుపరి టెస్ట్ బంగ్లాదేశ్‌తో ఆడాల్సి ఉంది. ఆ తర్వాత ఇంగ్లండ్ జట్టు 3 మ్యాచ్‌ల సిరీస్ కోసం పాకిస్థాన్‌లో పర్యటించనుంది. పాక్ ఇంగ్లండ్ టూర్ గమనిస్తే ఇందులో కూడా మూడు మ్యాచ్‌లు గెలిచే అవకాశం కనిపించడం లేదు. తదుపరి 2వ టెస్టు కోసం దక్షిణాఫ్రికా పర్యటించాల్సి ఉంది. ఇక్కడ కూడా విజయం దాదాపు అసాధ్యం. వెస్టిండీస్‌తో 2 మ్యాచ్‌లు ఆడాల్సిన చివరి సిరీస్ స్వదేశంలో జరుగుతుంది. ఇక టీమిండియా ప్రస్తుతం మూడు సిరీస్‌లు ఆడి నంబర్ 1లో ఉంది. ఇప్పుడు బంగ్లాదేశ్‌తో 2 టెస్టులు, న్యూజిలాండ్‌తో 3 టెస్టులు ఆడాల్సి ఉంది. ఇందులో టీమిండియా కనీసం 4 మ్యాచ్‌లోనైనా సులువుగా గెలుపొందడం ద్వారా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటుంది. టీమిండియా చివరి సిరీస్ ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. ఇది చాలా ముఖ్యమ ఐన సవాల్. ఇక్కడ 5 టెస్ట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇవి నిర్ణయాత్మకమైనవిగా మారుతాయి. కనీసం ఇక్కడ జరిగిన టెస్టులో నైనా గెలిచి రెండు గ్రాలు సాధించడంలో టీమిండియా సఫలమైతే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడటం ఖాయం. గత ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా సిరీస్ గెలిచినప్పటికీ ఈ సారి కూడా దానిని తేలికగా తీసుకునే పరిస్థితి మాత్రం లేదు.

## నెదర్లాండ్స్‌పై కెనడా సూపర్ విక్టరీ

**ఢిల్లీ:** వరుస విజయాలతో దూసుకుపోతున్న నెదర్లాండ్స్‌కు బిగ్ షాక్ తగిలింది. ముక్కోణపు టోర్నీలో ఆతిథ్య నెదర్లాండ్స్ జట్టు కెనడా చేతిలో మట్టికరిచింది. 8 పరుగుల తేడాతో కెనడా సూపర్ విక్టరీకొట్టింది. ఈ టోర్నీలో నెద ర్లాండ్స్‌కు ఇది తొలి పరాజయం కాగా, కెన డాకు మొదటి విజయం. టోర్నీలో భాగంగా నెదర్లాండ్స్‌లో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కెనడా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 124 పరుగులకే పరిమితమై ఓటమిపాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన కెనడా శ్రేయయస్ మొవ్వ 33 పరుగులు, సాద్ బిన్ జాఫర్ 33 పరుగులతో రాణించడంతో జట్టు ఓ మోస్తరు స్కోర్ చేసింది. కెనడా ఇన్నింగ్స్‌లో ఆరోన్ జాన్సన్, పఠాన్, రవీంద్రపాల్ డకౌట్లు కాగా, నికోలస్ కిర్టన్ 13 పరుగులు, హర్ష్ ధాకర్ 10 పరుగులు, పర్వీన్ కుమార్ 4 పరుగులు, అచల్ కుమార్ 9 పరుగులు, డిల్లన్ హేలిగర్ 12 పరుగులు చేసి ఔటయ్యారు. డచ్ బౌలర్లలో కైల్ క్లెయిన్, వాన్ మీకెరెన్ తలో మూడు వికెట్లు పడగొట్టగా, డొరామ్ 2 వికెట్లు, విక్రమ్‌జిత్ సింగ్ ఒక వికెట్ దక్కించుకున్నారు. ఇక 133 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కెనడా బౌలర్లు విజయవంతంగా కాపాడుకున్నారు. కెనడా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పాటు, అత్యంత పొదుపుగా బౌలింగ్ చేయడంతో నెదర్లాండ్స్ 20 ఓవర్లలో 124 పరుగులకే పరిమితం కావాల్సి వచ్చింది. పర్వీన్ కుమార్, కలీమ్ సనా తలో రెండు వికెట్లు పడగొట్టగా, హేలిగర్, సద్ బిన్ జాఫర్ చెరో వికెట్ ను దక్కించుకున్నారు.




## జన్మాష్టమి సేల్స్ టర్నోవర్ రూ.25 వేల కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా దేశవ్యాప్తంగా రూ.25వేల కోట్ల వ్యాపారం జరిగిందని వ్యాపారుల సంఘాల సమాఖ్య కైయిట్ వెల్లడించింది. పూలు పండ్లు మిఠాయిలు, పూజాసామగ్రి అలంకరణ వస్తువులు పాలు పెరుగు వెన్న డ్రైఫ్రైట్స్ పెద్ద ఎత్తున అమ్ముడయినట్లు కెయిట్ జాతీయ కార్యదర్శి ఎంపి ప్రవీణ్ ఖండేల్వాల్ తెలిపారు. డిజిటల్ శకటాలు, సెల్ఫీ పాయింట్లు ఈసారి ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచినట్లుఖండేల్వాల్ తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రధాననగరాలు, పల్లెల్లో ఈనెల 26న పెద్ద ఎత్తున జన్మాష్టమి వేడుకలు జరిగాయి. మరోవైపు రాఖీ పండుగకూడా వచినచంది. ఇందుకోసం సుమారు 12 వేల కోట్ల వ్యాపారం జరిగిందనికైయిట్ అంచనావేసింది. 2022లో ఈపండుగకు ఏడువేల కోట్లు, 2021లో ఆరువేల కోట్లు, 2020లో ఐదువేల కోట్ల విలువచేసే విక్రయాలు జరిగినట్లు తేలింది. పండుగల సందర్భంగా పెద్ద ఎత్తున కొనుగోళ్లు జరుగుతున్నాయని ప్రజలు వేడుకలు ఘనంగా నిర్వహించుకునేందుకు మొగ్గుచూపుతున్నట్లుఖండేల్వాల్ అన్నారు.

## ఏడువేల కోట్లతో బజాజ్ హౌసింగ్‌ఫైనాన్స్ ఐపిఒ!




**ముంబయి, ఆగస్టు 27:** ఐపిఒల్లోకి మరో భారీ సంస్థ వస్తోంది. బజాజ్ హౌసింగ్‌ఫైనాన్స్ ఏడు వేల కోట్ల ఐపిఒకు సిద్ధం అవుతోంది సెప్టెంబరులోనే దలాల్‌స్ట్రీట్‌కు వచ్చేవిధంగా కసరత్తులు ముమ్మరంచేసింది. బజాజ్ ఫైనాన్స్‌కు అనుబంధంగా ఉన్న హౌసింగ్‌ఫైనాన్స్ ఐపిఒ స్టాక్ మార్కెట్లను ఒక కుదుపు కుదుపుతుందని అంచనా. ఆర్థికరంగంలో ఈ ఐపిఒ ఒక కొత్త బజ్‌ను సృష్టించింది. ఇన్వెస్టర్లు ఇక ఇష్యూధర, బిడ్డింగ్ తేదీలకోసమే ఆశగా చూస్తున్నారు. వ్యూహాత్మక మూలధన సమీకరణలోభాగంగా బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒకు రావాలనినిర్ణయించింది. ఆర్బీఐ నిబంధనలను పూరిస్తూనే క్యాపిటల్ మారెనకట్లకు వసానతమని చెపుతోంది. నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు విధిగా స్టాక్ ఎక్చేంజిల్లో వచ్చేనెల చివరినాటికి విధిగా లిస్టింగ్ కావాలని ఆర్బీఐ ఆదేశించింది. ఈ గడువు లోపే బజాజ్ హైసింగ్‌ఫైనాన్స్ తన ముసాయిదా ఐపిఒ దరఖాస్తులను సెబీకి అందచేసింది. గత జూన్‌లోనే ఏడు వేలకోట్ల ఐపిఒకు రావాలని దరఖాస్తులుచేసింది. షేర్ల తాజా విడుదల, ఆఫర్‌ఫర్ సేల్ విధానంలో కూడా నిధులు సమీకరిస్తుంది. ఇక బజాజ్‌ఫైనాన్స్ ఐపిఒ నాలుగువేలకోట్లకు జారీ అవుతోంది. అదనపు షేర్లను మూడువేల కోట్ల విలువైన వాటిని ఆఫర్‌ఫర్‌సేల్‌రూటులో జారీచేస్తోంది. ముందు బజాజ్‌హౌసింగ్ ఫైనాన్స్ మూలధన బేస్‌ను పెంచేందుకే ఈ ఐపిఒలతో నిధుల సమీకరణ చేపట్టింది. ఇందులో ఉద్యోగులకోసం కూడా కొన్ని షేర్లుకేటాయించాలనినిర్ణయించినట్లు సమాచారం. పదిరూపాయల ముఖవిలువ కలిగిన షేర్లను అర్హులైన ప్రమోటర్లకు కూడా కేటాయింపు ఉంటుంది. వ్యక్తులు, అవిభాజ్య హిందూ కుటుంబాలనుంచి ఉన్న ప్రమోటర్ల పబ్లిక్ ఈక్విటీ యాజమాన్యానికి వీటినికేటాయిస్తారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14